# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 4, 2005

12 వ శా. స. III స. వాల్యూం -- III నంబరు -- 2

శక సంవత్సరము - 1926, ఫాల్గుణం - 13

## FRIDAY, THE 4th MARCH, 2005

**12 L.A. III S. VOL-- III No. -2**

**13 - Phalgun , 1926 - S.E.**

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | డా. జి. కుతూహలమ్మ |
| | | శ్రీ డి. శ్రీధర్ బాబు |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ షాబాజ్‌ఖాన్ |
| | | శ్రీ ఎస్. వెంకటేష్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ యు. జగదీశ్వర్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| | | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

## ( పన్నెండవ శాసనసభ)

## ( మూడవ సమావేశపు : పదునాల్గవ రోజు )

## శుక్రవారము, మార్చి 4, 2005

## సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది

## ( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**4-3-2005**

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు
3. స్వల్పవ్యవధి ప్రశ్నలు
4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు
5. జీరో అవర్

6. 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. XVIII | (18) | - | గృహ నిర్మాణం |
| అభ్యర్థన నెం. XXII | (22) | - | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXV | (25) | - | మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXIV | (24) | - | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXI | (21) | - | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. XXIII | (23) | - | వెనుకబడిన తరగతుల సంక్షేమం |

(ప్రతిపాదించబడినవి)

7. అనధికార తీర్మానములు

1. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికి సురక్షిత మంచినీటి సరఫరా గురించి
2. అసంఘటిత రంగంలో కార్మికుల పని పరిస్థితులను క్రమబద్ధీకరిస్తూ, వారి సంక్షేమానికి సమగ్రమైన శాసనాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.
3. దక్షిణ భారతదేశ ప్రజల సౌకర్యార్థం హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేటందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకునేటట్లు చూచుట గురించి.
4. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు నకిలీ విత్తనాల/పురుగు మందులు/ఎరువుల అమ్మకాలను అరికట్టడం గురించి.
5. రాష్ట్రంలో పని హక్కును కట్టుదిట్టంగా అమలు చెయ్యడం గురించి

8. లఘుచర్చ

వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధరల గురించి (కొనసాగింపు)

9. వివరణ

గ్రామసేవికల వేతన పెంపుదలపై రెవిన్యూ మంత్రిగారి వివరణ

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: The Adjournment Motion given notice of by Sri N. Janardhan Reddy garu and others regarding death of 9 tribals in Tekulapally Mandal of Khamam District due to illicit toddy is disallowed.

The Adjournment Motion givien notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the closure and privatization of Government Warehouses resulting in loss of employment to thousands of hamalis and indifferent attitude of the Government towards their problems is disallowed.

The Adjournment Motion givien notice of by Sri Chada Venkata Reddy gari and others regarding loss of employment to thousands of hamalis due to privatization of Government Warehouses and the need to bring a legislation for their welfare is disallowed.

The Adjournemtn Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding filling of all irrigation tanks with Sri Ram Sagar Project water to meet the drinking water needs in Metpalli and Buggaram Constituencies is disallowed.

The Members are requested to use other options to raise the issues. Now, Q.No.2148.

శ్రీ నోముల నర్సింహయ్య : (నకిరేకల్) ( క్వింటాలు బస్తాకు ఎగుతి, దిగుమతి రేట్లు పెంచాలి అనే నినాదం ఉన్న ప్ల కార్డును ప్రదర్శించారు ) అధ్యక్షా, ఇది చాలా ఉంది . దయచేసి ..... రేట్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి . అసంఘటిత కార్మికులకు సంబంధించి చట్టం కావాలి .

శ్రీ కె అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం) : స్పీకర్ సర్, కల్తీ కల్లుతాగి 9 మంది చనిపోయారు . నిన్న హౌస్ జరుగుతున్నపుడే బయట ప్రెస్ మీట్‌లో మంత్రిగారు చెప్పారు .

మిస్టర్ స్పీకర్ : All the issues are important. దయచేసి వేరే ఫాంలో రండి . అంతకుముందు ఏజె ండా పూర్తి చేద్దాము .

( సర్వశ్రీ నోముల నర్సింహయ్య, చాడా వెంకట రెడ్డి గార్లచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు ఎడ్జర్నమెంట్‌లో ఇచ్చారు . ఇంపార్టెంట్ సమస్యే . వేరే రూల్ క్రింద టేకప్ చేద్దాము.. Definitely it will come up for discussion. We will go to Question-Hour.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . వ్యవసాయం తరువాత దీనికే ఎక్కువ బడ్జెట్‌లో పెట్టాము . I am not disputing the importance of it. Under proper rule you have to raise. I cannot permit the issue through adjournment motion.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వచ్చే 304 మీకే వస్తుంది . దాట్లో టేకప్ చేద్దాము . All the issues are important. ఇస్యూలు ఉన్నాయి . సమస్య ముఖ్యమైనది కాబట్టి 304 లో టేకప్ చేద్దాము .

( సర్వశ్రీ నోముల నర్సింహయ్య, చాడా వెంకట రెడ్డి గార్లచే తిరిగి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నేను ఇప్పుడే చెబుతున్నాను . క్వశ్చనవర్ రెండుగంటలే ఉంటుంది . I have to close the Question-Hour at 10.30. If any questions are left out they will be deemed to have been answered. 11 . 30, 12 గంటల వరకు ప్రశ్నోత్తరాలు ఉంటే మిగతావాటికి ఎట్లా ? కైండ్లీ అండర్‌స్టాండ్ .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు లేవనెత్తిన అంశాల జోలికి నేను వెళ్లడంలేదు . 304 లో తరువాత డిస్కషన్ ఉంది . కాలింగ్ ఎటెన్షన్ ఉంది . These are the options available. I will close the Question-Hour at 10.30 and take up other issues which are listed on the agenda.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు ఇప్పుడు మాట్లాడినా కూడా రికార్డులోకి వెళ్లదు . ఈ అంశం ఎలౌ చేయలేదు Now, we go to Question-Hour.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు తగిన నోటీసు ఇవ్వండి . నేను టేకప్ చేస్తాను . నేను అడుగుతున్నాను కదా మిమ్ములను .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు నోటీసు నాకు పంపిన తరువాత పరిశీలిస్తాను .

శ్రీ కె రోశయ్యః అధ్యక్షా, వారు లేవనెత్తిన సమస్య నాకు సరిగా అర్థం కావడంలేదు . వారితో మాట్లాడి సమస్య పైన ఏ రకంగా పరిష్కారం చేయాలో చేయడానికి నాకేమీ అభ్యంతరం లేదు . సమస్య తెలుసుకుని పరిష్కారం గురించి ఆలోచిద్దాము .

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః సబ్జక్టు గురించి తెలుసుకుని మాట్లాడుతానని అన్నారు . 10 . 30 కి క్లోజ్ చేయండి . He will speak to all of you. మీ అందరికీ అవకాశం ఇస్తాను . మీరంతా మాట్లాడండి . The condition is that at 10.30 A.M I will be closing the Question-Hour. If any questions are left over they will be deemed to have been answered.

శ్రీ పై. రామకృష్ణుడు (తుని) ః అధ్యక్షా, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టరుగారు అర్థం కాకపోతే పక్క మంత్రిగారిని అడిగి చెబితే చెప్పమనండి గానీ ఈ రకంగా చెప్పడం కాదు . ఈ రోజు పేపర్లో వచ్చింది . నిన్న జరిగింది . క్వశ్చనవర్ తరువాత స్టేట్మెంట్ ఇవ్వాలి ఆయనకు అర్థ౦ కాకపోతే సంబంధిత మంత్రిగారితో చెప్పించాలని కోరుతున్నాను .

ఉ.8.40

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, రామకృష్ణుడు గారు కొంచం అతి తెలివితేటలతో మాట్లాడడం తగ్గించుకుంటే సభ సక్రమంగా జరుగుతుంది. నేను ఏమన్నాను ? వారు ఏమి మాట్లాడుతున్నారో నాకు తెలియదు, కనుక్కుని వారితో మాట్లాడతానని అన్నాను. నేనేమైనా అగౌరవంగా మాట్లాడిన మాటా అది ? అధ్యక్షా, వారేమి మాట్లాడుతున్నారో నాకు తెలియదు, మీరు ఆదేశిస్తే మేము ఆ ప్రకారంగా నడవడానికి సిద్ధంగా వున్నానని అన్నాను. అంతే కాని రామకృష్ణుడు గారి పట్ల గౌరవం తక్కువ, నరసింహయ్య గారి పట్ల గౌరవం ఎక్కువ, ఇంకొకరి పట్ల 50 % వుందని కాదు. అందరి పట్లా నాకు గౌరవం వుంది. మీరు ఏమి లేవనెత్తుతున్నారో నాకు తెలియదు, స్పీకరుగారు ఆదేశిస్తే తప్పకుండా జవాబు చెబుతానని అన్నాను.

MR. SPEAKER: At 10.30 the Question-Hour will be closed.

శ్రీ పై.రామకృష్ణుడు ః అధ్యక్షా, మిగతా మంత్రులందరూ వేరు, లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ వేరు. లెజిస్లేటరీ అఫెయిర్స్ మినిస్టర్ ప్రైమరీ రెస్పాన్సిబిలిటీ ఈ హౌజ్లో ఏమి జరుగుతోందో తెలుసుకోవాలి. తమరు ఎడ్జర్నమెంట్ మోషన్ డిజ్అలౌ చేసారు. మేము అడిగాము. అది తెలుసుకోకుండా నాకు సంబంధం లేదు అనే విధంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. ఆయన అర్థం చేసుకోలేకపోతే ప్రక్కనున్న వారిని అడిగి తెలుసుకోవలసిన అవసరం వుంటుంది.

మిస్టర్ స్పీకర్ ః నరసింహయ్య గారు మైకు లేకుండా మాట్లాడడం వల్ల, what he was saying was not audible at that side. అందుకే ఆ యాంగిల్‌తో చెప్పారు. మీరు అడిగారు, anyway, he said that he will come back. We will have it. Now, Question-Hour.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, నాకు రామకృష్ణుడు గారంటే చాలా గౌరవం వుంది తప్ప వారంటే నాకు నిర్లక్ష్యం లేదు. మీకు వాస్తవం చెబుతున్నాను. నేను విని, వినలేదని చెప్పే దుస్థితిలో లేను. అందరూ ఒకేసారి మాట్లాడుతుంటే, మైకు లేకుండా కూడా మాట్లాడుతున్నారు, స్పీకరు గారు డిజ్‌అలౌ చేసామని అన్నారు. ఒకసారి డిజ్‌అలౌ చేసిన తరువాత దాని మీద చర్చ వుండదు. వారు కాని, వీరు కాని లేచి మాట్లాడుతూ వుంటే అర్ధం కాని పరిస్థితి వుంటుంది. నేను కసుక్కుంటానని అన్నాను. అంతేకాని వారిని దగ్గరకి రమ్మని అనలేదు.

MR. SPEAKER: We go to Question-Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## ట్రాన్స్‌ఫార్మర్లకు మరమ్మతులు

ప్రశ్న నెం.111(1909)

సర్వశ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ), ఎన్.అమరనాధ రెడ్డి(పుంగనూరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాను అమలు పరచిన తరువాత ట్రాన్స్‌ఫార్మర్లు విఫలం కావడం పెరిగిపోయిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఆ ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతు చేయడానికి తీసుకున్న చర్యలేమిటి ?

**ఆర్ధిక, శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున )( శ్రీ కె.రోశయ్య )ః**

అ) అవునండీ

ఆ) విఫలమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ప్రత్యేక నిర్వహణ కేంద్రాలలో శాఖీయ సిబ్బంది లేదా కాంట్రాక్ట్ పద్ధతిపై ప్రైవేటు ఏజన్సీలు మరమ్మతు చేయడం జరుగుతున్నది. గ్రామీణ ప్రాంతాల విషయంలో సిటిజన్ చార్టరులో నిర్దిష్టపరచిన కాల పరిమితి అంటే 48 గంటల లోపల, విఫలమైన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానే వేరే వాటిని ఉంచేందుకు పనిచేసే స్థితిలో వున్న తగినన్ని డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఆపరేషన్ సబ్ డివిజనల్ హెడ్ క్వార్టర్స్‌లో సిద్ధంగా వుంచడమవుతున్నది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అధ్యక్షా, జిల్లాలవారీగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరా చేసే డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు ఎన్ని రిపేర్లలో వున్నాయి, వాటిని ఎన్ని గంటలలో రిప్లేస్ చేస్తున్నారు ? అదే విధంగా జిల్లాల వారీగా విద్యుత్ డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు రోలింగ్ స్టాక్ ఎంత వుంది, అది ప్రస్తుత పరిస్థితికి సరిపోతున్నాయా ? అదే విధంగా 2005 ఫిబ్రవరిలో జిల్లాల వారీగా 11 కె.వి.లో ఎన్ని ఫీడర్లు బ్రేక్ డౌన్ అయ్యాయి, వాటి పరిస్థితి ఏమిటి ? జిల్లాలలో ఎంత లోడ్ రిలీజ్

చేస్తున్నారు ? మీరు వ్యవసాయానికి 9 నుంచి 12 గంటల వరకూ కరెంటు ఇస్తామని అన్నారు. ఈ రోజు వాస్తవంగా వ్యవసాయానికి కనీసం 5 గంటలు కూడా కరెంట్ రాని పరిస్థితులలో వున్నాయి.

నల్గొండ, చిత్తూరు, నిజామాబాదు, వరంగల్, అనంతపురం, విజయనగరం, నెల్లూరు వంటి జిల్లాలలో కూడా రైతులు ఆందోళనతో వున్నారు. ఎ.ఇ., డి.ఇ., ఎస్.ఇ., కార్యాలయాలు, సబ్ స్టేషన్లు ముట్టడిస్తున్నారు. గత సంవత్సరం శ్రీశైలం రిజర్వాయల్‌లో 156 టి.ఎం.సి.ల నీరు వస్తే మేము 9 నుంచి 12 గంటల పాటు కరెంట్ వ్యవసాయ రంగానికి ఇచ్చి, రైతులను ఆదుకున్నాము. వాస్తవంగా ఈ సంవత్సరం 515 టి.ఎం.సి.ల నీరు శ్రీశైలం రిజర్వాయర్‌కు వచ్చినా కూడా గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ పరిస్థితి చాలా దారుణంగా వుంది. మేమందరం ఊళ్లకు వెళ్లాలి. ఈ రోజు 12 నుంచి 18 గంటల పాటు గ్రామీణ ప్రాంతాలలో విద్యుత్ లేని విషయం వాస్తవం. మరి రోశయ్య గారు మారు వేషంలో వస్తారో, ఏ విధంగా వస్తారో నాకు తెలియదు కాని, అభివృద్ధి చెందిన కృష్ణా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో వుండే రైతాంగానికి కాని, డొమెస్టిక్ సర్వీసులో కాని కరెంటు లేని పరిస్థితి వుంది. చాలా దారుణమైన పరిస్థితి వుంది. రాష్ట్ర రాజధాని కాబట్టి హైదరాబాదులో 24 గంటల సేపు కరెంట్ ఇస్తున్నారేమో కాని జిల్లాలలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఎవరైనా సభ్యులు ప్రశ్నకు ఉప ప్రశ్నలు వేసేటపుడు, I am appealing to the House as a whole. క్వశ్చన్‌కు రిలేటెడ్‌గా వుండే ఉప ప్రశ్నలు అడగండి. మీరు దయచేసి డీవియేట్ కాకుండా వుంటే more Members also get an opportunity.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, మీ ద్వారా నేను అపీల్ చేస్తున్నాను. నేను విమర్శించాలనో, కోపంతోనో మాట్లాడడం లేదు. ఈ రోజు గ్రామీణ ప్రాంతాలలో వున్న రైతాంగం చాలా దారుణమైన పరిస్థితులలో వున్నారు. సబ్‌స్టేషన్లను ముట్టడి చేస్తున్నారు. రైతాంగం వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయి కాబట్టి వాటిని ఏ విధంగా కాపాడి వారిని ఆదుకుంటారు?

శ్రీ ఎన్.అమర్‌నాథ్ రెడ్డి : అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్ వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్ రాష్ట్రంలో ఎంత శాతం వుంది ? ఒక ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్ అయితే, రు.15000 వరకూ ఖర్చవుతుంది. అన్ అఫిషియల్‌గా రైతుల నుంచి రు.1000 నుంచి రు.2000 వరకూ వసూలు చేస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగ్ సెంటర్లు ఎక్కడెక్కడైతే వున్నాయో, అక్కడ పర్చేజ్ చేసే మెటీరియల్ కాని, ఆయిల్ కాని ప్రైవేటు వారు పర్చేజ్ చేస్తున్నారు. దానిని ప్రభుత్వం పర్చేజ్ చేసే అవకాశం వుందా ? కొన్ని చోట్ల కంటిన్యుయేస్‌గా 2, 3 సార్లు ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అవుతున్నాయి. అక్కడ అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ విధమైన చర్యలను ప్రభుత్వం తీసుకుంటుందా ? రిపేర్స్ చేయబడిన ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు చేర్చడానికి కొంత ఖర్చవుతుంది. ఆ ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చును ప్రభుత్వమే భరించే అవకాశం వుందా ?

రోజుకు ఎన్ని గంటల సేపు కరెంట్ ఇస్తున్నారు ? ఆ ఇచ్చేది కూడా కంటిన్యుయేస్‌గా లేదు. బ్రేక్ చేసి ఇస్తున్నారు. రాత్రి 12 గంటల నుంచి తెల్లవారు జామున 3 గంటల వరకూ ఇస్తున్నారు. రైతులు ఆ సమయంలో వ్యవసాయం చేసే అవకాశం వుందా ? కంటిన్యుయేస్‌గా ట్రిప్ కావడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు తగలబడి పోతున్నాయి. కొన్ని పంటలకు మీరిచ్చే కరెంట్ సరిపోవడం లేదు. అటువంటి పంటలకు విద్యుత్ సరఫరా ఎక్స్‌టెండ్ చేసే అవకాశం వుందా ? రాత్రిపూట కరెంట్ రైతులకు ఇస్తున్నారు, పగటి పూట కరెంట్‌ను బయట రాష్ట్రాలకు అమ్ముతున్నారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వ విధానం ఇదేనా అని అడుగుతున్నాను.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ): అధ్యక్షా, రిపేర్‌కు వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లను రిపేర్ చేసి 48 గంటల లోపల మేము సప్లయ్ చేస్తామని మంత్రిగారు తన సమాధానంలో చెప్పారు కాని అది వాస్తవం కాదు. 4, 5 రోజుల వరకూ కూడా దానిని రిప్లేస్ చేసే పరిస్థితి లేదు. రైతులు ప్రతి రోజూ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ సెంటర్స్‌లో పడుకుని, అక్కడే కాపలా వుండి, వారం రోజుల వరకూ అదే పరిస్థితిని కొనసాగించి, రిపేర్ చేయించుకుని పోవలసిన పరిస్థితి వుంది. ఒక ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్‌కు వచ్చిందంటే, ఇమ్మీడియట్‌గా వారికి మరొక ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇచ్చి పంపించి, రిపేర్ అయిన తరువాత వారి ట్రాన్స్‌ఫార్మర్ వారికి పంపించాలి. కాని ఆ విధంగా చేయడం లేదు. చాలా అన్యాయం జరుగుతోంది. 25, 30 కిలోమీటర్ల దూరం ట్రాక్టర్ల మీద, బళ్ల మీద రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు తెచ్చుకోవలసిన పరిస్థితి వస్తోంది. అందువల్ల ప్రతి మండల హెడ్‌క్వార్టర్‌లోనూ ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ చేస్తే ఉపయోగం వుంటుంది తప్ప ఎక్కడో రిపేరింగ్ సెంటర్ పెట్టి అక్కడకు తీసుకుపోవలసిన పరిస్థితి వస్తోంది కాబట్టి చాలా ఇబ్బందికరంగా వుంటోంది కాబట్టి ఆ విషయంపై తగు చర్య తీసుకుంటారా ?

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : అధ్యక్షా, కెపాసిటీకి మించిన లోడ్ వాడుతుండడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. అట్లా తరచు కాలిపోతుండడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. వాటి ట్రాన్స్‌పోర్టేషన్ కూడా రైతులే భరించాల్సి వస్తోంది. అందువల్ల ట్రాన్స్‌ఫార్మర్ల ట్రాన్స్‌పోర్టేషన్‌ను ట్రాన్స్‌కో పెట్టుకుంటుందా ? అదే విధంగా మంత్రి గారు చెప్పినట్లుగా 48 గంటలలో ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ అయి రావడం లేదు. దీనిని స్ట్రీమ్‌లైన్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా. కె.నగేష్ (ఆలేరు): అధ్యక్షా, ట్రాన్స్‌ఫార్మర్లు 48 గంటలలో రిపేర్ కావడం లేదు. మా దగ్గర వారం రోజులైనా కూడా అవి రిపేర్ అయి రావడం లేదు. అందువల్ల అన్ని నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్‌లో రిపేరింగ్ సెంటర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా కృష్ణా, గుంటూరు, నెల్లూరు వంటి అభివృద్ధి చెందిన జిల్లాలలోనే ఆ రకమైన పరిస్థితి వుంటే, ఎక్కువ కనెక్షన్లు వున్న, వెనుకబడ్డ తెలంగాణా జిల్లాలలో పరిస్థితి చాలా ఇబ్బందికరంగా వుంది. అందువల్ల ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ల కోసం ప్రత్యేకమైన నిధులను కేటాయించి, త్వరగా రిపేర్లు చేయించి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.
ఉ.8.50

అదేవిధంగా ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్స్ పేలిపోవటంవల్ల చదువుకునే పిల్లలకు నష్టంజరుగుతోంది. రాత్రిపూట 6 గంటలనుండి 9 గంటలవరకు కరెంట్ ఉండటంలేదు. ఎగ్జామినేషన్స్ ఉన్నాయి. దీనిని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

డా. జి. కుతూహలమ్మ (వేపంజరి): ఈ ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఫెన్సింగ్‌లేనటువంటి నేలమీద ఏర్పాటుచేస్తున్నారు. అందువలన చాలామంది ప్రమాదానికి గురవుతున్నారు. ఇంతకుముందు కలెక్టరేట్‌వద్ద ఒక మేకపిల్ల చనిపోయింది. అదే కనుక పసిపిల్ల అయినట్లయితే ఎంత నష్టం జరిగిఉండేది? వాటికి ఫెన్సింగ్ వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఉపప్రశ్నలు ఒకేసారి 5, 6 మంది వేసినట్లయితే వాటన్నింటికీ సమగ్రంగా సమాధానం చెప్పటం కష్టమౌతుంది. ఓవరాల్‌గా చూస్తే ఉమామహేశ్వరరావుగారు చెప్పిన మాటలు చూస్తే పవర్ షార్టేజ్ ఉన్నదని, గతంలో మేము 12, 13 గంటలు పవర్ ఇస్తామని చెప్పామని, ఇప్పుడు తక్కువ సమయం ఇస్తున్నామని అంటున్నారు. 12, 13 గంటలు ఇస్తామని ఎక్కడ, ఎవరు చెప్పారో నాకు తెలియదు. ఏమైనా రైతాంగానికి విద్యుత్ అందచేసే విషయంలో ఇదివరలో ఉండే రీతిలో అందించటానికి మా శక్తికొలది ప్రయత్నిస్తున్నాము.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం): లేదు, ఆవిధంగా కూడా ఇవ్వటంలేదు.

శ్రీ కె. రోశయ్య: 'లేదు'  అనక మీరు 'అవును' అంటారని నేను అనుకోలేదు.  2004 ఫిబ్రవరిలో 146.83 మిలియన్ యూనిట్ల డిమాండ్‌ను మీట్ కావటం జరిగింది.  కంపారటివ్‌గా ఈ సంవత్సరానికి వస్తే 157.33 మిలియన్ యూనిట్ల పవర్ రిక్వైర్‌మెంట్ వచ్చింది.  అంటే పవర్ రిక్వైర్‌మెంట్ ఎంత పెరిగిందో అర్థంచేసుకోండి.  మొత్తం మీద ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి గతంకంటే ఎక్కువగా చెడిపోతున్నాయి.  మనం వీలైనంతవరకు డిపార్ట్‌మెంటల్ రిపెయిరింగ్ వర్క్‌షాప్స్‌పెట్టి ట్రాన్స్‌ఫార్మర్స్ రిపెయిర్స్ చేపిస్తున్నాము.  సబ్‌డివిజన్ లెవెల్‌వరకు పెడుతున్నాము.  ఇదివరకు అలా లేకున్నా కూడా ఈనాడు చేయిస్తున్నాము.  అంతేకాకుండా  కొన్ని పనులను ప్రైవేట్‌వారికి అప్పచెప్పి కూడా చేయిస్తున్నాము.  మరొక్క విషయం ఏమంటే ఫెయిల్యూర్స్ 2004లోకంటే 2005లో 21% మేరకు పెరిగిన మాట వాస్తవం.  ఉన్నటువంటి విధానం ఏమంటే 24 గంటలలో ట్రాన్స్‌ఫార్మర్స్ రీప్లేస్‌చే యాలి.  చెడిపోయినదానిని తీసుకువచ్చి, దానిని రిపెయిర్‌చేయించి పంపేలోగా, ఎక్కడైనా రేర్‌గా ఉన్నాయేమో చెప్పలేనుగాని ఓవరాల్‌గా ఉన్న సిస్టమ్ ఏమంటే ఒక ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోతే అర్బన్ ఏరియాస్‌లో 24 గంటలలో, రూరల్ ఏరియాస్‌లో 48 గంటలలో రీప్లేస్‌చేయటానికి విధానాలు ఉన్నాయి.  అమరనాథరెడ్డిగారు మాట్లాడుతూ ఆఫెన్‌గా చెడిపోతున్నచోట ఏమిటని అడిగారు.  తరచుగా ఫెయిల్ అవుతున్నాయంటే, more than once ఫెయిల్ అవుతున్నాయంటే ఆవిధంగా ఎందుకు జరుగుతుందో కారణాలను విశ్లేషించటానికి జి.ఎమ్. లెవెల్ ఆఫీసర్‌వరకు వెళ్లి చూసి లూజ్‌లైన్స్ ఏమైనా ఉన్నాయా, పోల్స్ ఏమైనా వంకరపోయి ఉన్నాయా, స్విచెస్‌లో లూజ్ కాంటాక్ట్స్ ఏమైనా ఉన్నాయా మొదలైన కారణాలు విశ్లేషిస్తారు. More than once ఒకచోట జరుగుతుంటే ఏవో బలీయమైన కారణాలు ఉన్నాయనే ఉద్దేశ్యంతో ఇన్‌స్పెక్షన్ ఎరేంజ్‌మెంట్స్ చేసుకోవటం జరిగింది.

చెడిపోయిన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను సాధ్యమైనంత త్వరగా ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నాము.  ఒకవేళ ఎక్కడైనా స్పెసిఫిక్ కేసు ఉంటే దయచేసి members can write to us. దానిని చూడమని ప్రత్యేకంగా చెబుతాను.  మరొక విషయం ఏమంటే పవర్ సరఫరాకు సంబంధించిన డిమాండ్ పెరుగుతుంటే జనరేషన్ అలాగే ఉంటే కొంత ఇబ్బందికర పరిస్థితి వస్తుంది.  లాస్ట్ ఇయర్‌కంటే ఈ ఇయర్‌లో మాగ్జిమమ్ డిమాండ్ వచ్చింది.  దీనికి కారణం ఉచిత విద్యుత్తే ఒక్కటే అని నేను అనను.  నార్మల్‌గా డిమాండ్ పెరుగుతుంది.  క్రొత్త కనెక్షన్లు ఇస్తున్నాము.  డిమాండ్ పెరుగుతున్నప్పుడు కొన్ని ఇబ్బందులు వస్తాయి.  వాటిని సాధ్యమైనంతవరకు రెక్టిఫై చేయమని చెబుతున్నాను.  కుతూహలమ్మగారు ఒక్క మాట చెప్పారు.  ట్రాన్స్‌ఫార్మర్స్‌వద్దకు పశువులు, పిల్లలు వెళితే ప్రమాదమని చెప్పారు.  అటువంటి సంఘటనలు జరిగాయని చెబుతున్నారు.

మిస్టర్ స్పీకర్: ట్రాన్స్‌ఫార్మర్స్ రీప్లేస్‌మెంట్‌గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య:  48 గంటలలో మరియు 24 గంటలలో ఇవ్వాలని ఉన్నది.  అప్పటిలోపు ఎక్కడైనా ఇవ్వటంలేదంటే స్పెసిఫిక్‌గా నా దృష్టికి తీసుకువస్తే కనుక్కుంటాను.  అలాకాకుండా చూడమని చెబుతాను.  రోలింగ్ స్టాక్ విషయానికి వస్తే 3,676 ట్రాన్స్‌ఫార్మర్స్ రెడీగా ఉన్నాయి.  ఎప్పుడైనా, ఎక్కడైనా ఫెయిల్యూర్ అయినప్పుడు తీసుకెళ్లిపెట్టవచ్చు.  2003-04లో ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ 36,674 ఉంటే 2004-05 జనవరి నాటికి 38,354 ఫెయిల్యూర్స్ ఉన్నాయి.  ఎన్ని పెరిగాయో చూడండి.  ఫిబ్రవరి, మార్చ్‌నాటికి ఈ నెంబర్ ఇంకా పెరుగుతుంది.  ఇదంతా ఓవర్‌లోడ్‌వల్ల జరుగుతోంది.  సాధ్యమైనంతవరకు వీటిని రెక్టిఫైచేయటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె. సుబ్బారాయుడు:  అధ్యక్షా, మీద్వారా గౌరవ మంత్రివర్యులు రోశయ్యగారిని అడిగేది ఏమంటే ఇప్పుడు రాష్ట్రంలో ఎన్ని రిపెయిరింగ్ సెంటర్స్ ఉన్నాయి?  మీరు అధికారంలోకి వచ్చిన తరువాత క్రొత్తగా ఏవైనా రిపెయిరింగ్ సెంటర్స్ నెలకొల్పారా? ఏవైనా కొన్ని తగ్గించటం జరిగింది.  గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ గ్రిడ్‌పై ఓవర్‌లోడ్ మూలంగా ట్రాన్స్‌ఫార్మర్స్ కాలటానికి అవకాశం ఉన్నదని తెలియచేశారు.  ఈనాటికి కూడా మనం పవర్‌ను వేరే రాష్ట్రాలకు అమ్ముతున్నాము.  గతంలో 149 మిలియన్

యూనిట్స్ పవర్ డే ఉండగా ఈరోజు అది సుమారు 159 మిలియన్ యూనిట్స్‌కు పెరిగిందని చెప్పారు. మీరు అమ్మేటువంటి పవర్ కూడా ఇందులో ఉన్నది. ఇప్పుడు లోడ్ ఎక్కువగా ఉండటంవలన గ్రిడ్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశం ఉన్నది కాబట్టి, ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్ అయ్యే అవకాశం ఉన్నది కాబట్టి ఇప్పటికైనా అమ్మటంమాని పూర్తిగా మన రాష్ట్ర రైతాంగానికి ఇస్తారా? 9 గంటలు ఇస్తాము, 12 గంటలు ఇస్తామని ఎన్నికలలో చెప్పారు. తరువాత ఈనాడు 7 గంటలు ఇస్తామని చాలా క్లియర్‌గా చెబుతున్నారు. అది కూడా రెండు స్పెల్స్‌లో ఇస్తున్నారు. 7 గంటలను రెండు స్పెల్స్‌లో ఇవ్వటంకంటే సింగిల్ స్పెల్‌లో ఇవ్వటానికి అవకాశం ఉన్నది. నాలుగు గంటలు పగలు, మూడు గంటలు రాత్రి ఇస్తున్నారు. టోటల్ 24 గంటల్లో మీరు ఇచ్చే 14 గంటలు మాత్రమే. కనుక రెండు స్పెల్స్‌లో కాకుండా సింగిల్ స్పెల్‌లోనే ఇచ్చేట్లు చూడాలి. డే టైమ్ ఇచ్చేప్పుడు ఒక గంటల కరెంట్‌పోతే దానిని కాంపెన్‌సేట్ చేయాలి. అదేవిధంగా నైట్ టైమ్ ఒక గంట కరెంట్‌పోతే అదనంగా ఒక గంట డే టైమ్‌లో ఇవ్వాలి.

MR. SPEAKER: You made your point clear. మినిష్టర్‌గారూ, సమాధానం చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన సుబ్బారాయుడుగారు చెప్పిన మాట వారు అనుభవంతో చెప్పిన మాటగా తీసుకుంటాను. మరలా ఫ్రెష్‌గా చూస్తాను. వారు ఈ శాఖలో చాలా అనుభవం గడించినవారు. కాబట్టి వారి పీరియడ్‌లో 7 గంటలుగాని, 8 గంటలుగాని at a spell ఎట్లా ఇవ్వగలిగారు అనేది చూస్తాను. మరొక విషయం వారికి బాగానే గుర్తు ఉండే ఉంటుంది. ఎన్నికలముందు ఆగస్ట్ 15 నాడు ఇకపై 24 గంటలు అని వారోత్సవాలు చేశారు. అటువంటిది ఏదైనా ఉండి ఉంటే దానిని ఎక్కడైనా డీవియేట్ అయి ఉండి ఉంటే మా డిపార్ట్‌మెంట్‌ను పూలప్‌చేసి వారికి తప్పకుండా చెబుతాను. ఇదివరలో అంత సమర్ధవంతంగా చేసినవారు ఇప్పుడు ఎందుకు చేయటంలేదని అడుగుతాను. I will ask them.
ఉ.9.00

మేము, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా12,13 గంటల పాటు చేస్తామని చెప్పామని వారు అన్నారు. ఆ విధంగా మేము చెప్పలేదు. మొదటి నుండి వ్యవసాయానికి మెరుగైన విద్యుత్‌ని సరఫరా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యమైనం త వరకు ప్రయత్నం చేస్తున్నది. సమ్మర్‌లో పవర్ సప్లై క్రిటికల్‌గా ఉంటుంది. ఈ పరిస్థితి వారికి తెలియంది కాదు. 8గం టల పాటు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నాము. దాన్ని, గతంలో 7 గంటలకి రెడ్యూస్ చేశారు. ఆ 7 గంటలు తగ్గకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నాము. At one spell ఇవ్వడానికి వీలు ఉందేమో చర్చించి చూస్తాము. ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అమ్ముతున్నామని చెప్పారు. అది సరైన సమాచారం కాదు. We are not selling power to other States as on today. అధ్యక్షా, రిపేర్ సెంటర్లు గతంలో కంటే ఎక్కువగా పెట్టారా అని అడిగారు. ఈ సంవత్సరం 85 పెట్టాము. మొత్తం 275 రిపేర్ సెంటర్లు ఉన్నాయి.

## కలుషిత మినరల్ వాటర్ సరఫరా

ప్రశ్న నెం.112(2298)

సర్వశ్రీ టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల), గాలి ముద్దు కృష్ణమనాయుడు (పుత్తూరు), కె..వెంకటరెడ్డి (నల్గొండ), పి. వెంకటరామయ్య (బందరు), ఆర్.సూర్యప్రకాశరావు (రాజమండ్రి),కె. రామభూపాల్‌రెడ్డి (పాణ్యం), చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)–గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) కొన్ని కంపెనీలు బోరు నీటిని, కలుషితమైన నీటిని ఉపయోగించి వాటర్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ తయారుచేస్తూ, వాటిని మినరల్ వాటర్‌గా సరఫరా చేస్తున్న విషయం వాస్తవమేనా ?
ఆ) అయితే, అటువంటివిగా గుర్తించిన కంపెనీలు ఎన్ని ?

ఇ) వాటిపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి (ముఖ్యమంత్రి గారి తరపున) ( శ్రీ కె.రోశయ్య):**

అ) అవునండి.

ఆ) 8 కంపెనీలు నాసిరకం త్రాగునీటిని తయారుచేసి, సరఫరా చేస్తున్నట్లుగా కనుగొనడమయింది.

ఇ) 'పి.ఎఫ్.ఎ.' చట్టంలో నిర్దిష్ట పరచిన ప్రమాణాల మేరకు లేనట్టి ప్యాక్ చేసిన మంచినీరు/మినరల్ వాటర్‌లను విక్రయించిన 38 కంపెనీలపై ప్రాసిక్యూషన్లను ప్రారంభించడమయింది. మిగిలిన కంపెనీలపై ప్రాసిక్యూషన్‌ను చేపట్టే ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, వినియోగదారుడు స్వచ్ఛమైన నీటిని సేవించాలని మినరల్ వాటర్‌కై మొగ్గు చూపుతున్నాడు. వ్యాపారస్థులు ఈ నీటితో వ్యాపారం చేస్తున్నారు. మినరల్ వాటర్ వినియోగం, 21 రోజుల్లో చేయబడాలి. మినరల్ బాటిల్స్‌పై మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ ముద్రించకపోవడం వల్ల, వినియోగదారులకు డేట్ ఆఫ్ ఎక్స్‌పైరీ తెలియకుండా పోతోంది. ఈ మినరల్ వాటర్ తయారీ సంస్థలపై, ప్రభుత్వ ఆరోగ్యం, శానిటేషన్ శాఖ వారి ఇన్స్‌పెక్షన్ సక్రమంగా లేదు. దీన్ని ఆసరాగా తీసుకొని, ఆయా కంపెనీలు, నీటిని వేడి చేసి కాచి చల్లార్చి బాటిల్స్‌లో నింపి, మినరల్ వాటర్ పేరుతో ప్రజలకు విక్రయిస్తున్నారు. మినరల్ వాటర్‌లో ఉండాల్సిన లవణాలు, తదితరాలు ఆరోగ్యానికి మేలు చేకూరుస్తాయి. కానీ, అవి ఉండడం లేదు. వందలాది మినరల్ వాటర్ ప్లాంట్స్‌ని, నగర శివార్లలోనూ, జిల్లా కేంద్రాల్లోనూ, ఇతర పట్టణాల్లో, ఏర్పాటు చేస్తున్నారు. వాటిపై సరైన నియంత్రణ లేదు. ఐ.ఎస్.ఐ. మార్కు తప్పనిసరిగా ఉండాలి. కానీ ఉండడం లేదు. 38 కంపెనీలు బోగస్ అని చెప్పారు. I will say more than 50% of mineral water manufacturing units are bogus. మీ పద్ధతికి అనుగుణంగా రావడం లేదు. వాటిని నియంత్రించడానికి, పబ్లిక్ హెల్త్ శానిటేషన్ శాఖని అలర్ట్ చేయండి. ఎక్స్‌పైరీ డేట్ స్పష్టంగా ముద్రించే విధంగా చూడండి. వాటర్ శాంపిల్స్‌ని తప్పని సరిగా టెస్ట్ చేయించండి. పెళ్లిళ్లలో పెద్ద పెద్ద క్యాన్స్‌తో ఈ నీటిని సప్లై చేస్తున్నారు. రాబోయే మూడు మాసాల్లో ఈ నీటి వినియోగం ఇంకా, ఎక్కువగా ఉంటుంది, కాబట్టి తగిన చర్యలు వెంటనే గైకొనాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటరామయ్య :-అధ్యక్షా, పుట్టగొడుగుల్లా ఈ మినరల్ బాటిల్ యూనిట్లని ఏర్పాటు చేస్తున్నారు. వీరు కలుషితమైన నీటిని వినియోగించి మినరల్ వాటర్‌గా సరఫరా చేస్తున్నారు. వీటిని అరికట్టాలి. లేకపోతే, ప్రభుత్వమే మినరల్ వాటర్‌ని తయారుచేసే బాధ్యతను తీసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులైన జీవన్ రెడ్డి గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. ప్రస్తుతం చేస్తున్న ఇన్స్‌పెక్షన్ అంత బాగాలేదు. డ్రగ్ ఇన్స్‌పెక్టర్, వీరిని ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్ ఉంటారు. లైసెన్సులు వీరికి ఇచ్చారు. ఇన్స్‌పెక్షన్స్ రెయిడ్స్ ఉన్నాయి. ఏదేమైనప్పటికి, అంతంతమాత్రంగానే ఇన్స్‌పెక్షన్స్ జరుగుతున్నాయి. 2001వ సంవత్సరంలో 183 సాంపిల్స్ తీసుకొన్నారు, 2002లో 59 సాంపిల్స్ తీసుకొన్నారు, 2003లో 152 సాంపిల్స్ కలక్ట్ చేశారు, 2004లో 152 సాంపిల్స్ కలక్ట్ చేశారు. 90 కంపెనీలపై రెయిడ్స్ చేసి, ప్రాసిక్యూషన్ నిమిత్తం పంపారు. ఒక సంవత్సరంలో 127, రెండో సంవత్సరంలో 238, మూడవ సంవత్సరంలో 116, ఈ సంవత్సరంలో 38 ప్రాసిక్యూషన్స్ పెట్టారు. కోర్టులో ఎవరికైనా శిక్ష పడిందా అంటే లేదు. అవి కోర్టులో పెండెన్సిలో ఉన్నాయి. శిక్షలు పడిన దాఖలాలు లేవు. ఇన్స్‌పెక్షన్స్ విషయంలో, గౌరవనీయులైన సభ్యులు వ్యక్తం చేసిన విషయాలను చెప్పి చేయిస్తాను. ఫేక్ కంపెనీలు వచ్చి కలుషితమైన నీటిని మినరల్ వాటర్‌గా విక్రయించడం వల్ల, ప్రజల ఆరోగ్యం అస్తవ్యస్థంగా మారే పరిస్థితి ఉంది. విజిలెంట్‌గా ఉండాలని చెప్పడం జరుగుతుంది. అలాగే మ్యానుఫ్యాక్చరింగ్ తేదీని కూడా స్పష్టంగా ముద్రించే విధంగా చర్యలు తీసుకోండని చెపుతాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :-అధ్యక్షా, చాలా మినరల్ బాటిల్ కంపెనీలు వచ్చాయి. లీటర్ పాలు 10 రూపాయలకు అమ్ముతుంటే, ఒక లీటరు వాటర్ బాటిల్ రూ. 14 వరకు అమ్ముతున్నారు. రైల్వేలో రూ. 10 కే అమ్మాలని అమ్మిస్తున్నారు. బయట బార్స్‌లో, ఫైవ్ స్టార్ హోటల్స్‌లో రూ. 20 నుండి 50 రూపాయల లోపు అమ్ముతున్నారు. దీనిపై నియంత్రణ లేదు. ట్యాక్స్ కూడా వసూలు చేయడం లేదు. కలుషిత నీటిని మినరల్ వాటర్‌గా అమ్ముతున్నారు. దీని వల్ల అతిసార,అమీబియాసిస్, పచ్చ కామెర్లు తదితర వ్యాధులు వస్తున్నాయి. డబ్బు ఖర్చు చేసి వ్యాధులను కొనుక్కొనే పరిస్థితి ఉంది. వీటిపై మ్యాగ్జిమం సేల్ ప్రైస్ ఉండేట్లు చూస్తారా? వీరి నుండి ట్యాక్స్ వసూలు చేయడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకొంటోంది. ఈ వినియోగిస్తున్న నీరు శుభ్రంగా ఉందా, లేదా అని ఇన్స్‌పెక్ట్ చేయాల్సిన, ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు చాలా తక్కువ మంది ఉన్నారు. వారు కలెక్ట్ చేసిన సాంపిల్స్ తీసుకొని పరిశీలించాలి. కలుషితమైన నీటిని వినియోగిస్తున్నట్లు ఋజువైతే, జైలు శిక్ష పడే విధంగా, యాక్ట్‌ని తయారు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ):- అధ్యక్షా, మా హనుమకొండ ప్రాంతంలో, ఈ మినరల్ వాటర్ యూనిట్‌ని ఏర్పాటు చేసి, 6 1/2 ఇంచెస్ బోర్స్ వేసి నీరు తీసుకొంటున్నందున చుట్టు ప్రక్కల ఉన్న కాలనీల్లో బోర్లు ఎండిపోతున్నాయి . పట్టణాల మధ్య ఉన్న ఈ మినరల్ వాటర్ కంపెనీలను తీసివేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :-అధ్యక్షా, మనకు ఉన్న, under Section 16 of Prevention of Food Adulteration Act 1954 పనిష్మెంట్ గురించి స్పష్టంగా ఉంది. Punishable with imprisonment for a term which shall not be less than six months, but which may extend to three years and fine which shall not be less than Rs.1000/-. చట్టాలు, నిబంధనలు ఉన్నాయి. ఈ చట్టం ఎఫెక్టీవ్‌గా అమలు కావడం లేదన్న మాట వాస్తవం. ముద్దు కృష్ణమనాయుడు గారు చెప్పిన మాటను దృష్టిలో పెట్టుకొని, ఒక పర్యాయం రీ ఎగ్జామిన్ చేస్తాము. Strict control పెట్టమని చెప్పారు. ఐ.ఎస్.ఓ. మార్క్ లేకుండా అమ్ముతున్నారని చెప్పారు.

ఉ.9.10

చట్టంలో ఉన్నటువంటి ఇబ్బందులు . చట్టంలో లోపాలు ఉండటం మూలంగా చట్టం ఎఫెక్టీవ్‌గా అమలు జరగడం లేదన్న మాట వాస్తవం . ముద్దు కృష్ణమ నాయుడు గారు చెప్పిన మాటను కూడా దృష్టిలో పెట్టుకుని మళ్లీ ఒకసారి రీ ఎగ్జామ్ చేస్తాము. ఇంకా స్ట్రిక్ట్ కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. ఐఎస్ఐ మార్కు లేకుండా అమ్ముతున్నారనే మాట నిజం . వాటిని కంట్రోలు చేయవలసిన అవసరం ఉందని ప్రభుత్వం కూడా భావిస్తున్నది. ఇప్పుడు రేట్ గురించి మనకు ఎటువంటి కంట్రోలు లేదు. అయితే , రైల్వేలో చేస్తున్నది, రైల్స్‌లో ఏమి అమ్ముకోవాలన్నా కూడా వాటికి రైల్‌వే వారు లైసెన్సులు ఇవ్వాలి ఆ విధంగా పర్మిషన్ ఇస్తే తప్ప ఏ కమోడిటిని కూడా అమ్మడానికి వీలు లేదు. ఆ విధంగా లైసెన్సులు ఇచ్చేప్పుడు కూడా వారు కండిషన్స్ పెడుతున్నారు. మినిరల్ వాటర్ బాటిల్ రూ. 10 కి మించి అమ్మకూడదని , మీరు ఎక్కువ అమ్మితే మేము అంగీకరించమని వారు కండిషన్ పెట్టడం మూలంగా , ఆ కండిషన్‌కు లోబడి వాళ్లు అమ్ముతున్నారు. కాబట్టి మినరల్ వాటర్ బాటిల్ రూ. 10 కే అక్కడ వస్తుంది. బయట మనం అలా రేటు కంట్రోలు చేయడానికి చట్టంలో ఎక్కడా ఆస్కారం లేదు. మరొకసారి ఎగ్జామిన్ చేస్తాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైనటువంటి ప్రాధాన్యత కలిగి విషయం . పాల ధరకంటే నీళ్ల ధర ఎక్కువగా ఉంది. దీని గురించి మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఎందుంటే అది పూర్తిగా కలుషిత నీటితో ఈ మినిరల్ వాటర్ ప్లాంట్ ఉన్నటువంటి ప్రాంతాలు హైదరాబాదు నగరం లో మూసీ రివర్ పొంటి ఉన్నాయి. దీనిని

ఆలోచించి కఠిన నిర్ణయాలు తీసుకోకపోతే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ కంపెనీలను చాలా గట్టిగా మందలించి అవసరం అయితే మూసి వేసి పూర్తిగా ప్రభుత్వం కంట్రోలులోకి తెచ్చుకోవలసిన బాధ్యత ఉంది.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు : సార్, ఇప్పుడు ధరల నియంత్రణ లేదని మంత్రి గారు అంటున్నారు. ఎస్సెన్షియల్ కమోడిటీస్ మీద దీనిని చేర్చ వచ్చు. ఫుడ్ యాక్ట్‌లో లో దీనిని కూడా చేర్చాలని కోరుతున్నాను. డ్రింకింగ్ వాటర్ ఎస్సెన్షియల్ కమోడిటీ ఫర్ హ్యూమన్ బీయింగ్. కాబట్టి దానిని ఎస్సెన్షియల్ కమోడిటి యాక్ట్ కింద చేర్చి దాని రేటు ఫిక్స్ చేసే అధికారం గవర్నమెంటుకు ఉంది. ఆ ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వానికి ఉందా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, అలాంటి ప్రతిపాదన లేదు. ఎందుకంటే ఎస్సెన్షియల్ కమోడిటీస్ లిస్ట్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రిపేర్ చేయాలి. ఒక రాష్ట్రానికి ప్రత్యేకంగా ఎసెన్షియల్ కమాడిటీయాక్ట్ క్రింద నోటిఫై చేయడానికి అవకాశం వుందని నేను అనుకోను. బట్ స్టిల్ నాయుడుగారు చెప్పిన మాటను దృష్టిలో పెట్టుకుని సమగ్రంగా పరిశీలన చేస్తాను. రంగారెడ్డి గారు చెప్పిన మాటను ఇకూడా చాలా జాగ్రత్తగా పరిశీలన చేస్తాం . ఇప్పటి వరకూ ఒక కేసు విషయంలో 2002 సంవత్సరం జూన్ మాసంలో సెకండ్ ఎడిషినల్ జ్యుడిషియల్ ఫస్ట్ మెజిస్ట్రేట్ కొవ్వూరు వారు మెసర్స్ రమ్య మినరల్ వాటర్ , కోయిల్ గూడెం అనే దానికి 6 నెలల శిక్ష, ఒక వేయి రూపాయలు మాత్రం జుర్మానా వేసిన కేసు ఒకటి మాత్రమే ఉంది. ఇది ఒక్కటే చాలదని ఇంకా కొంచెం డిటొరెంట్‌గా పనిష్మెంట్ ఉంటేనే కానీ ఈ నేరాలు తగ్గడానికి ఆస్కారం లేదు. మొత్తం సమస్యను లోతుగా పరిశీలన చేయమని డిపార్ట్‌మెంట్‌ను కోరుతున్నాను.

## నెట్టెంపాడు ప్రాజెక్టు

ప్రశ్న నెం.113(2170)

శ్రీ సి. లక్ష్మారెడ్డి (జడ్చర్ల) -గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ) ప్రస్తుతం మహబూబునగరు జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు ఏ దశలో ఉంది.

ఆ) సదరు ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది. మొత్తం ఆయకట్టుకు నీటిని ఎప్పుడు సరఫరా చేస్తారు.

**భారీ సాగునీటి శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :**

అ) 19-2-2004 తేదీ గల సాగునీరు ఆయకట్టు ప్రాంత అభివృద్ధి ఎం.ఎస్.నెం.25 జిఓలో ఎత్తిపోతల 1వ దశకు సంబంధించి రూ.50.00 కోట్లకు పాక్షిక పరిపాలక మంజూరును ఇవ్వడమయింది. సవివరమైన ప్రాజెక్టు నివేదిక ననుసరించి, ప్రాజెక్టు యొక్క వ్యయం రూ.1500.00 కోట్లు అవుతుంది. అందిన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. సివిల్ పనుల కోసం, ఇ.పి.సి /టర్న్‌కీ సిస్టం క్రింద 2వ కేటగిరీలో టెండర్లను ఆహ్వానించడమయింది. 19.02.2005 తేదీన టెండర్లను తెరవడం అవుతుంది. తదుపరి పంపింగు స్టేషన్ల 1వ దశ, 2వ దశ కోసం ఇ.పి.సి./ టర్న్ కీ సిస్టం క్రింద బహిరంగ టెండర్లను ఆహ్వానించడమయింది. 18-3-2005 తేదీన టెండర్లను తెరవడం జరుగుతుంది.

ఆ) ప్రాజెక్టు నిర్మాణాన్ని 3 సంవత్సరాలలోపు పూర్తి చేయడమవుతుంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయిన తరువాత నీటిని సరఫరా చేయడమవుతుంది.

శ్రీ సి. లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి పెండింగులో ఉన్నటువంటి అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ముందుకు రావడం చాలా సంతోషం . దానిలో భాగంగా మా జిల్లాలోని అన్ని పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రభుత్వం నడుం గట్టడం హర్షించతగిన విషయం . కానీ అనుకున్నంత ప్రాధాన్యం మహబూబ్ నగర్ జిల్లా ప్రాజెక్టుకు ఇవ్వడం లేదని మా జిల్లా ప్రజలకు కొంత అనుమానం వ్యక్తం అవుతోంది. హైయ్యర్ లెవెల్‌లో కొందరు ప్రతిపాదనలు తెచ్చుకోవడం మూలంగా మా మహబూబ్ నగర్ జిల్లాలోని నెట్టెంపాడు ప్రాజెక్టు ఆలస్యం అవుతున్నదని తెలుస్తున్నది. మహబూబ్ నగర్ కు అధిక ప్రాధాన్యం ఇచ్చి ఈ ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని కోరుతూ, అదే విధంగా మా నియోజక వర్గంలో కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌ను ముఖ్యమంత్రి గారు అనౌన్స్ చేయడం జరిగింది. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ నెట్టెంపాడు ప్రాజెక్టు ఈనాడు ఉన్న అన్ని ప్రాజెక్టులకంటే ఎకనమిక్ ప్రాజెక్టు . అందువల్ల దీనిని ఆపుము అంటున్నారు. కానీ మిగతా ప్రాంతాల ప్రాజెక్టులు క్లియర్ చేసి వీటిని ఆపుతున్నారు. మంత్రి గారు తగిన చర్య తీసుకుని వీటిని 'అతి త్వరగా పూర్తి చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దన రెడ్డి (నాగర్‌కర్నూలు): స్పీకర్ సార్, మీ ద్వారా మంత్రి గారికి మనవి చేంసుకుంటున్నాను. నేను కొన్ని ప్రశ్నలు అడుగుతాను. వాటికి స్పెసిఫిక్‌గా ఆన్సర్ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. As per the detailed project report, the cost of the project is found to be Rs.1548.42 crores. ఈ డీటెయిల్డ్ రిపోర్టు సభముందు ఉంచుతారా అని నేను వారిని అడుగుతున్నాను. నెట్టెంపాడు మట్టి పనులకు ఎన్ని ప్యాకేజీలుగా విభజించారు?. రెండు నెలల కింద టెండర్స్ పిలిచినప్పటి అంచనాల విలువ రూ. 710 కోట్లు కాదా? ఆ తర్వాత అంచనా రూ. 889.42 కోట్లు చేశారు. తాజాగా దానిని మళ్లీ ఒక రోజు ఉదయం రూ. 839.21 కోట్లు చేస్తే, సాయంత్రం రూ. 828. 93 కోట్లకు మార్చారు. ఎందుకు గడియగడియకూ అంచనాలను మార్చవలసిన అవసరం వచ్చింది. దాని కూడా వివరించమని నేను మంత్రి గారిని కోరుతున్నాను. వీటన్నింటిపై ఎడిషినల్ సెక్రటరీ శివకుమార్ గారు విచారణ జరిపించిన విషయం వాస్తవమా? వారు దాదాపు రెండు వేల పేజీలు కలిగిన నివేదికను ఇచ్చారని అందులో రూ. 170 కోట్లు అధికంగా అంచనా వేసినట్లు నివేదిక సమర్పించినట్లు తెలుస్తున్నది. అదే విధంగా దానిలో అంచనాలు కూడా ఊహించి తీసుకుంటున్నట్లుగా అక్కడ స్ట్రక్చర్సు కాల్వలు ఉన్నాయని ఊహించి వేసినట్లు ఉన్నాయని అధికారులు నివేదించినట్లు తెలుస్తున్నది. వాటిని తెలియజేయవలసిందిగా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ఎందుకింత తాత్సారం చేస్తున్నారు? 14వ తేదీ నాటికి తెరుస్తామని అంటున్నారు. మాకు తెలుస్తున్న విషయం అది. ఆ నివేదికను నీరు గార్చే ప్రయత్నం జరుగుతూ ఉంది. ఒకవైపు వింటున్నాము. మంత్రి గారు, సిఎం గారు, ఎమ్మెల్యేలు, ఎంపీలు వత్తిడి తెచ్చి ఈ నివేదికను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తున్నది. ఆ నివేదికను సభ ముందు ఉంచవలసిందిగా కోరుతున్నాను. నేను ఒకటే అడుగుతున్నాను, ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్నారు. మూడేళ్లలో దీనిని పూర్తి చేస్తామని పదే పదే మా జిల్లాకు వచ్చినపుడు చెప్పారు. ఇప్పుడు మంత్రి గారు అది 2009 నాటికి పూర్తి చేస్తామని అంటున్నారు. అంటే దాదాపు 5 సంవత్సరాలలో పూర్తి చేస్తామంటున్నారు. అంచనాలలో ఇన్ని తారుమార్లు అవుతూ వుంటే, గడియ కొక అంచనా వేస్తూ వుంటే ఏరకంటా పూర్తి అవుతుంది? సరైన డీటెయిల్డు రిపోర్టు ఉన్నప్పటికీ మంత్రి గారు ఈ విషయంలో పూర్తిగా సవివరంగా సరైన సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల) : అధ్యక్షా, మహబూబు నగరు జిల్లాలో గద్వాల్, ఆలంపూర్ నియోజక వర్గాలలో రెండు నదులు పారుతున్నాయి. జూరాల ఆర్డీఎస్ ప్రాజెక్టులు మా ప్రాంతంలో ఉన్నా, మాకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. ఇటువంటి సమయంలో నెట్టెంపాడు ప్రాజెక్టును ముఖ్యమంత్రి గారు నవంబరు 26వ తేదీన భూమి పూజ చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు నెట్టెంపాడు ప్రాజెక్టు పనులకు ప్రారంభించడంతోనే అనేక అవాంతరాలు కలుగుతున్నాయి. ఆంధ్ర రాష్ట్రంలోనే అన్ని ప్రాజెక్టుల కంటే ముందు ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుందని అనుకున్నాము. యాక్చ్యువల్‌గా ఈ ప్రాజెక్టు ఇప్పుడున్న మిగతా లిఫ్ట్ ఇరిగేషను ప్రాజెక్టులతో పోల్చుకుంటే చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్న ప్రాజెక్టు.

ఉ.9.20

కేవలం ఎకరానికి 70 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. అదే వేరే ప్రాజెక్టులతో పోల్చుకుంటే ఒక్కొక ప్రాజెక్టులో లక్ష రూపాయల నుంచి 1.50 లక్షల వరకు ఖర్చు అవుతుంది. చాలా ఎకనామికల్ ప్రాజెక్టు, ఈ ప్రాజెక్టుకు టెండరు దశలోనే అధికారులు అంతరాయం కల్గించేటటువంటి విషయం చాలా ఆశ్చర్యకరంగా వున్నది. టెండర్సు పిలవడం జరిగింది మంత్రిగారు మార్చి 14వ తారీఖున ఓపెన్ చేయబోతున్నామని చెబుతున్నారు. ఇప్పటికే దీనిని 5 సార్లు పోస్టుపోను చేయడం జరిగింది. మొదలు ఫిబ్రవరి 19వ తేదీ, 21వ తేదీ, 25వ తేదీ మార్చి 2 వతేది తరువాత మార్చి 14వ తేదీ. మహబూబ్‌నగర్ వెనుకబడిన జిల్లా ముఖ్యంగా గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలలో జూరాల ప్రాజెక్టు ఉన్నా , ఆ ప్రాజెక్టు కెపాసిటి 17.19 టిఎంసి వాటర్ స్టోరేజి చేస్తున్నారు. కేవలం 10 టిఎంసి వాటర్ స్టోర్ చేసుకోడానికి అవకాశం వున్నది. అటువంటి పరిస్థితులలో ఇప్పుడు కేవలం 6 టిఎంసి వాటర్ స్టోర్ చేస్తున్నారు. జూరాల రిజర్వాయర్ నుంచి నెట్టెంపాడు ప్రాజెక్టు నుంచి బ్యాక్‌వాటర్ ప్రాజెక్టు రూపొందించడం జరిగింది. ఈ ప్రాజెక్టు పనులు వెంటనే చేపట్టి ఈ టెండర్సు వెంటనే ఓపెన్ చేయించాలి. పేపర్లో రకరకలుగా వార్తలు వస్తున్నాయి. ప్రభుత్వం దాని మీద స్పందించి ఈ ప్రాజెక్టు పనులకి ఎలాంటి అంతరాయం కలగకుండా టెండర్సు ఓపెన్ చేసి, పనులు ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్): అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలోడ్రాట్ ప్రోన్ ఏరియాలో నెట్టెంపాడు ప్రాజెక్టు వున్నది. ఈ ప్రాజెక్టుకి డిసెంబరు 26వ తేదీన ముఖ్యమంత్రిగారు శంఖుస్థాపన చేశారు. ఇప్పుడు దాదాపు 2,3 నెలలు దగ్గర,దగ్గర కావస్తున్నది. ఇందులో ఎలాంటి ప్రోగ్రెస్ జరగలేదు. టెండర్సు కాల్‌ఫర్ చేశారు. ఇపిసి సిష్టమ్‌లో టెండర్సు ఇచ్చారు. ఇపిసి సిష్టమ్‌లో టెండర్సు కాల్‌ఫర్ చేసినపుడు ఎస్టిమేట్సుతో పెద్దగా సంబంధం ఉండదు అనే విషయం మనందరికి తెలుసు. మొత్తం వారే చేసుకోవాలి ఎస్టిమేట్సు తక్కువ ఎక్కువ అనే సమస్య ఇక్కడ ఉత్పన్నం కాదు. కాని ఇపిసి ఇవాళ టెండరు ఇచ్చిన తరువాత కూడా టెండర్సు ఆఫీస్‌లోఅందిన తరువాత కూడా చాలా కాలం నుంచి ఓపెన్ చేయకుండా వాటిని పెండింగ్‌లో పెట్టడానికి కారణాలు ఏమిటి? మంత్రిగారిని సూటిగి అడుగుతునాను.ఎప్పుడు టెండర్సు ఓపెన్ చేయబోతున్నారు? ఎప్పుడు ఈ పని ప్రారంభించడం చేయబోతున్నారు. ఈ రెండు మాటలకు సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా,గౌరవ శాసన సభ్యులు లక్ష్మారెడ్డి ఈ ప్రాజెక్టుకి ప్రయారిటి ఇస్తే మంచిది ఆశించిన మేరకు ప్రయారిటిమార్పు కనపడడం లేదు అనే మాట అన్నారు. It is not like that. We are giving the utmost priority. అదేవిధంగా మొదలు చెప్పినట్టుగా గౌరవ శాసన సభ్యులు జనార్దనరెడ్డిగారు ఇది ఎన్ని ప్యాకేజిల క్రింద ఇచ్చారు అనే మాట అడిగారు. ఇందులో 12 ప్యాకేజిలు పిలవడం జరిగింది. ఈ 12 ప్యాకేజిలలో దుడంగోటె, రేలంపాడు రిజర్వాయర్స్ 2 లిఫ్టులు అవి అన్ని కలిపి సుమారు 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా ఈ టెండర్సు పిలవడం జరిగింది. గతంలో ఇది కేవలం 27 వేల ఎకరాలకు పరిమితం అయివుంటే అది అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కేవలం 50 కోట్ల రూపాయలు గత ఫిబ్రవరి 19వ తేదీ ఇవ్వడం జరిగింది. దానిని ఇప్పుడు రివైజ్‌చేసి 2 లక్షల ఎకరాలకు నీరు అందించే కార్యక్రమంలో 12 ప్యాకేజిలగా విభజించి రెండు లిఫ్టులుగా విభజించి ఈ కార్యక్రమాలు చేపట్టబోతున్నాము. అదే విధంగా కొన్ని ఫిగర్సు చెప్పారు. 710, 859,839, 829, ఇవి అన్ని నాకు ఏమి అర్థం కావాడం లేదు. ఎందుకంటే ఇవి అన్ని ఊహాజనితమైన ఫిగర్సుగా కనిపిస్తున్నాయి.

(అంతరాయం)

అన్నిటికి సమాధానం చెబుతున్నా ను. ఇవి అన్నీ ఊహాజనితమైన ప్రశ్నలు అడిగారు. ఈ కార్యక్రమానికి ఆలశ్యం చేసే విధంగా కనిపిస్తున్నది మరొకటి కాదు. ఇది ఇపిసి సిష్టమ్ క్రింద మేము టెండర్సు పిల్చినాము 14వ తేదీన ఓపెన్ చేయబోతున్నాము. ఈ లోగా వచ్చిన ఆరోపణల మీద ప్రభుత్వం స్వయంగా ఎంక్వైరిని ఏర్పాటు చేసింది. ఆ ఎంక్వైరీ ప్రిలిమనరీ రిపోర్టు వచ్చింది. దీంట్లో

ఉన్న సాంకేతిక అంశాలను పరిశీలించడానికి ఎక్స్‌పర్ట్స్‌తో దానిని పరిశీలిస్తున్నాము. షెడ్యూలు 14వ తేదీన తెరవాల్సిన అవసరం వుంతి. అదే విధంగా 18వ తేదీ మార్చి నాడు బిడ్స్‌కు సంబంధించి ఓపెన్ చేస్తున్నాము. అదే విధంగా డి.కె. అరుణగారు వివరాలు అన్ని అడుగుతూ ఆలశ్యం అవుతోంది అని అన్నారు. నేను ఇంతకుముందే చెప్పాను 12 ప్యాకేజీలు రెండు లక్షల ఎకరాలు ఉన్నది. తప్పనిసరిగా జూరాల నుంచి లిప్టు చేసే ఈ పథకాలు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కెపాసిటి కూడా పెంచడం జరిగింది. 2 లక్షల ఎకరాలకు నీరు అందించే విధంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది. అదే విధంగా నర్సిరెడ్డిగారు డిలే ఎంక్వైరీ గురించి అడిగారు నేను దానికి సమాధానం చెప్పాను.

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, 98 నుంచి 109 వరకు 12 ప్యాకేజిలకు ఏ అంచనాలు ఏమి చదవుతున్నారు ఊహాజనితంగా ఉంది అంటున్నారు. ఏదో ప్రిలిమనరీ రిపోర్టు ఇచ్చింది అంటున్నారు. ఇంకా ప్రిలిమనరీ రిపోర్టు అని ఇంకో రిపోర్టు అని చెప్పి దానిని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుంది. దాదాపు 170 కోట్ల రూపాయలు గోల్‌మాల్ జరుగుతోంది. ఇవాళ అదనంగా కొట్టివేసేందుకు ఇది క్లియర్‌గా జరుగుతున్నది. ఎందుకు సభ ముందు ఉంచడానికి వెనుకాడుతున్నారు? దేనిని కూడా మేము ఉంచము అనే విధంగా ఉన్నారు. ఈ సభనే కాన్ఫిడెన్సులో తీసుకోమని చెప్పడానికి, సూటిగా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. ఎన్నడు టెండర్సు నీళ్ల రిసీవ్ చేసుకున్నారు, ఎన్నడు ఓపెన్ చేయవలసివుంది . ఎందుకు ఈ విధంగా సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు మంత్రిగారు?★★**

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారు నాకు మంచి మిత్రులే వారి ట్రైనింగ్ ఏమిటో కాని అవకాశం దొరికితే ఈ సభలోను బయట కాని ఆరోపణలు చేసి రాజకీయం చేద్దామని ముఖ్యఉద్దేశ్యం తప్ప మరొకటి కాదు. హ్యాజ్ ఎక్స్‌స్ అని చెప్పడం కరెక్టు కాదు. ఇపిసిలు మొదలు చెప్పాను. మేము చిత్తశుద్ధితో ప్రాజెక్టులు పూర్తి చేయడానికి చేసే కార్యక్రమం . మీరు ఏ రకంగా అయితే ఈ హౌస్‌లో పెట్టి చిత్త శుద్ధి ఉందని నిరూపించాలని చెబుతున్నారో, దానితో ప్రమేయం లేకుండానే మేము ఖచ్చితంగా అంచనాలకు అనుగుణంగానే వ్యవహరిస్తున్నాము. బెంచి మార్కులకి అనుగుణంగా 5 శాతం కంటే ఎక్కువ ఏ రోజు కూడా ఏ టెండరు కూడా రాదు. గతంలో 10 శాతం వరకు మీరు ఎలా చేశారు? మీకు ఒక ఉదాహరణగా చెబుతున్నాను. ఈ ప్రభుత్వం బెంచి మార్కుపైన 5 శాతం కంటే ఎక్కువ ఎలా చేయదు అనే మాట నేను స్పష్టంగా చెబుతున్నాను.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్: ప్రశ్న నెం . 2075 పోస్టుపోన్డు ఎట్‌ద రిక్వెస్టు ఆఫ్ ద మెంబర్

డా.ఎన్.జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు ఇపిసి చెప్పారు. మా దగ్గర ఒక వైపు ఏమో ప్రాజెక్టు డిటేల్డు రిపోర్టు ప్రకారంగానే రు.1548.42 కోట్లు వుందని చెప్పారు. ఇపిసి వుంది కాబట్టి దానికి అంచనాలు లేవు కొంతమంది మాట్లాడుతున్నారు. ఇవాళ మంత్రిగారిని సూటిగా అడుగుతున్నాను. డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు మీ దగ్గర ఉన్నదా? ఉంటే సభ ముందు ఉంచండి, దాని ప్రకారం ఇవాళ వుందని ఇక్కడ చెప్పారు. ఒకవైపు ఉన్నప్పుడు ఈ మట్టిపనులు కోసం ఈ అంచనాలు కూడా ఉండాలి. 12 ప్యాకేజిలకు సంబంధించినవి కూడా ఏ విధంగా లేవని చెబుతున్నారు. టోటల్‌గా ఒక్కటే రిక్వెస్టు చేస్తున్నాను. ఈయొక్క 1548.42 కోట్ల రూపాయలకు సంబంధించి ప్రాజెక్టు రిపోర్టు సభ ముందు ఉంచమంటున్నాము.
ఉ. 9.30

** Expunged as ordered by the Chair.

బెంచ్‌మార్క్ అన్నారు. ప్రిలిమినరి రిపోర్ట్ అన్నారు. అందులో ఏమి వచ్చిందో మంత్రిగారిని చెప్పమంటున్నాను. బెంచ్‌మార్క్ అంటే ఏమిటో చెప్పమనండి.

డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి) : నెట్టెంపాడు ప్రాజెక్టు మహబూబ్‌నగర్ జిల్లా లో తప్పకుండా కావాలి. గతంలో కేవలం ఎన్నికల ముందు రు.50 కోట్లు కేటాయిస్తామనీ, 27,000 ఎకరాలు సాగులోకి తీసుకువస్తామని దీనికిగాను 2.7 టి.యం.సి. కేటాయిస్తామని చెప్పారు. నీరు మోటార్స్‌కానీ, బ్యాలెన్సింగ్ రిజర్వాయరుగానీ ఏమీ లేకుండా రు.50 కోట్లతో ఏ విధంగా నీరు ఇస్తామని ఉత్తర్వు ఇచ్చారు? నేను తమ ద్వారా వారిని అడిగేదేమంటే, రు.50 కోట్లు కాదు, రు.100 కోట్లు ఇస్తాము. 2,500 ఎకరాలకు నీరు ఇస్తాము. కేవలం ఎన్నికల ముందు ప్రజలను మోసం చేయడానికి ఇచ్చిన ఉత్తర్వు అది. ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డిగారు ఈ నెట్టెంపాడు ప్రాజెక్ట్ క్రింద 100 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని శంఖుస్థాపన చేసి టెండర్స్‌పిలవడం జరిగింది. భీమా ప్రాజెక్ట్ టెండర్స్ పూర్తి అయింది, కల్వకుర్తికి సంబంధించి టెండర్స్ పూర్తి అయింది, నెట్టెంపాడు గురించి ప్రతి రోజు పేపర్లో ఏమో వ్రాయిస్తూ ఈ ప్రాజెక్ట్ రావద్దుఅని అడ్డుకుంటున్నారు. ★★**

( అంతరాయం )

MR. SPEAKER: I will not allow any body now. (Addressing the Hon'ble Members belonging to T.D.P.) Please take your seats. It would not be allowed on either side.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: నేను చిన్నారెడ్డిగారి పేరు తీసుకోలేదు...

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గతంలో స్టేజ్ 1 లిఫ్ట్ కోసం 27,000 ఎకరాలు సాగునీరు అందించడానికి ఫిబ్రవరిలో రు.50 కోట్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రాజెక్ట్ టోటల్ అంచనా రు.1,548.42 కోట్ల మేరకు వేయబడింది. గౌరవ సభ్యులు అడిగినట్లు 12 ప్యాకేజీలు ఉన్నాయి. ఏది ఎంత ఉందనేది పనుల మేరకు డివైడ్‌అయి ఉంటుందని ఇదమిద్ధంగా చెప్పవచ్చు. ఇ.పి.సి., చెప్పాము కాబట్టి this will be notified just before opening the tenders.

( అంతరాయం )

MR. SPEAKER: This is question hour and you cannot make a debate on this. మీరు అడిగిన పనులు క్లియర్‌గా మినిస్టర్ చెప్పారు.

( అంతరాయం )

Please take your seats. You cannot force the chair. The Minister has replied with the information available with him. He has made it very clear. This is not the end of it because you can raise it again in the demands. You have lot of other opportunities. You cannot take more than half-an-hour on one questionl. It cannot happen on every day. కౌంటర్ ఎలిగేషన్ కొరకు నేనివ్వను. నిన్న జనరల్ పర్పసస్ కమిటి మీటింగ్ పెట్టాను. You have caste aspertions and again he has caste aspertions. Is this House meant for allegations and counter allegations? I am not permitting Janardhan Reddy. Once the chair says that the issue is closed then it is closed. ఆ తరువాత 304లోషార్ట్ డిస్కషన్స్ అన్నింటికి సమయం కోల్పోతున్నారు. I made it very clear that every day the question hour will be closed by 10.30 a.m., ఈ వైపు నుండి, ఆ వైపు నుండి ఎలిగేషన్స్ వచ్చాయి. Both are expunged. You cannot make allegations and counter allegations without giving proper notice. మీరు అడిగిన ప్రశ్నలకు మినిస్టర్‌గారు జవాబు చెప్పారు. అవైలబుల్ ఇన్‌ఫర్‌మేషన్......

** Expunged as ordered by the Chair.

( అంతరాయం )

మినిస్టర్‌గారు ఉన్న సమాచారం ఇచ్చారు. Please don't get into an argument with the chair. I have made the issue very clear. మీరే చెప్పారు. కాబట్టి మీరు అక్కడి నుండి ఎలిగేషన్స్ చేశారు. కౌంటర్ ఎలిగేషన్స్ అయ్యాయి. ఇంక దాని మీద అవసరం లేదు. మీరే ఈ ఇష్యూ చేసి మళ్లీ నా పేరు తీసుకున్నారు అంటే I cannot give you mike. Even though you are not a signatory to it, I have given the mike twice. రెండు సార్లు అవకాశం ఇచ్చాను. మీరే క్రియేట్ చేశారు. ఈ గందరగోళానికి మీరే కారకులు. నోటీస్ ఇవ్వకుండా ఎలిగేషన్ చేశారు. వారు దానికి కౌంటర్ ఎలిగేషన్ చేశారు. ఇది ఏమిటి? The allegation without giving notice will not go into the records.

( అంతరాయం )

యం.యల్.ఏ.అని అన్నారు.వారు మీ సైడ్ మెన్షన్ చేశారు. ఇటూ కౌంటర్, అటూ కౌంటర్ ఎలిగేషన్. You cannot make allegations without giving notice. These are the rules and regulations and I need not enlighten them to you. You are losing other questions. క్వశ్చన్ అవర్. ఐదారు నిమిషాల ప్రశ్నకు అరగంట అంటే ఎలా? Even though you are not signatory to it, I have given you ample time. What is this? ఈ రోజు ఎన్ఎస్‌పి., పూర్తి చేయాలి. There should be some sensitivity. It is not proper to hold the House to ransom for every thing.

( తెలుగుదేశం పార్టీ నుండి ప్రొటెస్ట్ చేస్తాముఅని అనసాగారు)

రెండు సార్లు అవకాశం ఇచ్చాను. ఏమీ లేకుంటే, ప్రొటెస్ట్ అంటారు. ఇది ప్రాపర్ కాదు. There has to be a limit for even protest also. What is your protest? Please register your protest.

డా.ఎన్. జనార్ధనరెడ్డి: అనవసరంగా మా మీద అభియోగాలు మోపడం సరికాదు. అవినీతి అంటున్నారు. న్యాయం కాదు. ప్రొటెస్ట్‌కి సంబంధించి మా నాయకులు చెబుతారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): ఈ నెట్టెంపాడు ప్రాజెక్టులో రు.710 కోట్లకు టెండర్స్ తయారు చేయడం, దాని మీద 859 కోట్లకు పెంచడం, ఆ విధంగా ఆలోచిస్తే, ఒక్కసారి రు.150 కోట్లు ఎస్టిమేట్ పెంచారు. ఇది వాస్తవం ఈ 12 ప్యాకేజీలలో మట్టి పనులు మళ్లీ లీడ్స్ మార్చారు. 1 క్యూబిక్ మీటర్‌కి రు.100 పెడితే, రు.25 కోట్లు అవుతుంది. ఆ క్యూబిక్ మీటర్స్‌కి రు.175 కోట్లు మార్చారు.

ఉ.9.40

అంటే ఇందులో రు.150 కోట్లు అదనంగా అవుతుంది. మీరు చూస్తే చాలా వరకు ఈ 12 రీచ్‌లలోనే ఈ విధంగా పెద్దయెత్తున అవినీతి జరిగి ఈ రోజున ప్రజలు నష్టపోయే పరిస్థితి వచ్చింది. దీనిపై ఐ ఎ ఎస్ ఆఫీసర్ శివకుమార్ కమిటీని వేశారు. ఆ కమిటీ ఎంక్వయిరీ చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. నేను మంత్రి గారిని కోరేదేమంటే ఆ ఫైల్స్ అన్నీ స్పీకర్ గారి ముందు పెడితే వాస్తవాలు చూడొచ్చు. మా సభ్యులు జనార్థన రెడ్డి గారు కూడా చాలా స్పష్టంగా కోరారు. కమిటీ రిపోర్టు పెట్టమంటున్నారు. వాళ్లేమో బెంచ్ మార్కింగ్ గురించి మాట్లాడుతున్నారు. దీనిలో చాలా అనుమానాలున్నాయి. క్లియర్‌గా ఎస్టిమేట్స్ పెరిగాయి. మీరు రు.150 కోట్ల వరకు డెలిబరేట్‌గా ఇచ్చారు. ఇవన్నీ పేపర్లలో కూడా వచ్చాయి. ఉదయం ఒక ఎస్టిమేట్లు వేస్తే సాయంత్రానికి అవి మారి పోయాయి. ఈ విధంగా మార్నింగ్ నుండి సాయంత్రం వరకు ఇంజనీర్లను ఇళ్ల వద్దకు పిలిపించుకొని ఎస్టిమేట్స్‌ను మార్చివేసిన పరిస్థితి వుంది. మొత్తం ఈ టెండర్స్ వ్యవహారమంతా ఒక మాకరీగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. ఇది వాస్తవమా కాదా? శివకుమార్ రిపోర్టును బయట పెట్టండి. ఆ రిపోర్టును బయటపెడితే వాస్తవాలు బయటికి వస్తాయన్న భయంతో మీరు అవాయిడ్ చేస్తున్నారు. టోటల్‌గా ఈ నెట్టెంపాడు ప్రాజెక్టులో రు. 150 కోట్ల వరకు నష్టం

అయ్యింది.ఈ విధంగా మీరు లూటీ చేసే పరిస్థితి వస్తున్నది. ఈ రోజు ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్ల విషయంలో కొన్ని వందల కోట్ల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.ఈ నీటి పారుదల ప్రాజెక్టులో మీరు వివక్షత చూపించేపరిస్థితికి వచ్చారు. మీరు జలయజ్ఞంచేస్తామంటున్నారు. కాని అది జల యజ్ఞం కాదు. ధన యజ్ఞం. ఈ నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్ స్పీకర్ గారి ముందు పెట్టమంటే మీరు భయపడుతున్నారు. ఇందులో వాస్తవాలు బయటికి వస్తాయని మీరు ఎవాయిడ్ చేస్తున్నారు. ఇందులో వాస్తవాలు వున్నాయి కాబట్టే మీ ప్రవర్తనకు నిరసనగా తెలుగుదేశం పార్టీ వాకౌట్ చేస్తున్నది.

(అనంతరంసభలో వున్న తెలుగుదేశం సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్శింహయ్య: అధ్యక్షా, ఈ ప్రశ్ననేమో టి.ఆర్.ఎస్ వారు తీసుకొచ్చారు. వారేమో 150 కోట్ల రూపాయలు ఎక్సెస్ అని చెప్పడం, పేపర్లలో వస్తున్న అనేక అంశాలను పరిశీలన చేసిన తరువాత మా పార్టీ తరపున చెప్పదలచుకున్న సూచన ఏమిటంటే, ఇప్పటికైనా ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఇ.పి.సిలు ఇచ్చారు. ఎస్టిమేట్స్ అంత ఎక్కువగా, అబ్‌నార్మల్‌గా పెరిగిపోయాయా? పెరిగితే వాటికి కారణాలు ఏమిటి? ఎప్పుడైనా ఒక అబద్ధాన్ని పది సార్లు చెబితే నమ్మడానికి అవకాశం ఉంటుంది. అది అబద్ధం కాకపోతే ఒకఎక్స్‌పర్ట్ కమిటీ వేసి తప్పు ఉందా లేదా అనేది తేల్చుకుంటే సరిపోతుంది. ఆలు లేదు చూలు లేదు అన్నట్లు ఈ ప్రాజెక్టుకు ఇంకా టెండర్లే పిలవలేదు. అప్పుడే ఈ విధంగా అభియోగం మోపడం వల్ల ప్రాజెక్టులకు నష్టం జరుగుతుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి ప్రశ్న, ఒక ఉప ప్రశ్న, మళ్లీ ప్రశ్న ఆలాగ ఒక డిబేట్ లాగా సాగుతున్నది. అయితే ఈ ప్రశ్నకు సంబంధించి చూస్తే ప్రాజెక్టులను కట్టడంలో ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తుంది. దానికి సంబంధించి ఇ.పి.సి, ఎస్టిమేట్సులో కొంచెం ఎక్కువ, తక్కువ ఉంటే దాని పై చర్చించడానికి అనేక ఫోరమ్స్ ఉన్నాయి. కాని, ఇ.పి.సి.లో, ఎస్టిమేట్స్‌లో అవకతవకలు జరిగాయని, గందరగోళం జరిగిందని పదే పదే చెబుతున్నారు. దీనికి సంబంధించి మేము ముఖ్యమంత్రి గారితో కూడా గతంలోనే ప్రత్యేకంగా చెప్పాము. ఇలాంటి వాటికి అవకాశం ఇవ్వకుండా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని ఎదుటి వారికి ఇలాంటి అవకాశం ఇవ్వకుండా మీ చిత్తశుద్ధిని ప్రదర్శించాలని చెబుతూ వచ్చాము. ఈ ప్రాజెక్టులో ఎస్టిమేట్స్‌కు సంబంధించి ఓపెన్ నెస్‌గా వుండడానికి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి ఆ ఎక్స్‌పర్ట్ కమిటీ ద్వారా నిజానిజాలు వెలికి తీయించి వాస్తవాలు బయటకి చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్): అధ్యక్షా, సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన టెండర్స్ విషయంలో పారదర్శకత లేదు. ఉదాహరణకు నెట్టెంపాడుకు సంబంధించిన ఎస్టిమేట్స్‌పై IAS Officer Siva Kumar ఇచ్చిన నివేదికను సభ ముందు పెట్టడానికి అంగీకరించనందుకు మా పార్టీ తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాను (అంటూ కూర్చున్నారు).

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నర్శింహయ్య గారు చెప్పినట్లు నెట్టెంపాడు ప్రాజెక్టుకు సంబంధించి టెండర్స్ ఇంకా ఖరారు కాలేదు. వాటి ప్రాసెస్ ఇంకా జరుగుతుంది. ఎవరూ కోరకపోయినా ప్రభుత్వం దీనిలో ఇంకా లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉందని భావించిఒక ఐఏఎస్ ఆఫీసర్ ద్వారా విచారణ చేయిస్తున్నది. ఆ విచారణ ప్రభుత్వం పరిశీలనలో ఉండగా దానిని శాసన సభ వేదిక మీద పెట్టాలని కోరడం ఏమి భావ్యం? ఎందుకంటే, వారున్నప్పుడు ఇంత పర్సెంట్ అని లెక్కలు వేసుకొని తిన్నారు. అదే పర్సెంటేజీలు వేసుకొని వీళ్లూ తింటున్నారని భావిస్తున్నారు కాబట్టే ఈ విధంగా మాట్లాడుతున్నారు. ఇది ప్రశ్నోత్తరాల సమయం, దానిని పవిత్రంగా కాపాడుకోవాలనే మాట లేకుండా దిగజారిన ఆరోపణలు చేస్తూ ప్రభుత్వం కలిసి రావడం లేదని, ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదని మరలా వేదాంతం మాట్లాడుతున్నారు. ప్రజా సమస్యల చర్చకు పద్ధతి ఇదా? క్వశ్చన్ అవర్‌లో ఇలా మాట్లాడతారా? తొమ్మిదిన్నర సంవత్సరాలు పాలించి క్వశ్చన్ అవర్‌లో ప్రభుత్వాన్ని ఏ విధంగా ఇరుకున పెట్టాలనే శక్తి లేక అడ్డగోలుగా ఆరోపణలు చేయడం మంచిది కాదు. కిషన్ రెడ్డి గారు నిరసన వ్యక్తం చేసినందుకు ధన్యవాదాలు. వారు

వాకౌట్ చేయకుండా ఇక్కడే వున్నారు కాబట్టి వారికి ఒక మాట చెబుతున్నాను. మేమే విచారణ చేయిస్తున్నప్పటికీ ఆ విచారణ నివేదికను ఇంకా పరిశీలించక ముందే ఇక్కడ పెట్టమని చెప్పడం ఎంతవరకు సమంజసం? మీరు కూడా కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వంలో ఉన్నారు, కేంద్రంలో కూడా కొంత కాలం ప్రభుత్వంలో ఉన్నారు. విచారణ నివేదిక పరిశీలన దశలో వుండగా వాళ్ల ప్రభుత్వాలు కూడా ఆ విధంగా బయట పెట్టి ఉంటే చెప్పండి మేము కూడా ఆ విధంగా పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. టెండర్స్ పర్సెంటేజీల విషయంలో అనేక విధాలుగా లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉందని భావించి పరిశీలన చేస్తున్నాం, మంచిదే కదా! ప్రభుత్వం చేస్తున్న మంచి ప్రయత్నం కదా! కాబట్టి ఈ విషయంలో వారు హర్షించాలని కోరుతున్నాను.

డా.జి. విజయరామా రావు: స్పీకర్ సార్. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మహబూబ్ నగర్ జిల్లాను దత్తతకు తీసుకున్నారు. వారు దత్తత తీసుకున్న మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న అనేక పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పుడు ఎస్టిమేషన్ వేస్తే రు.900 కోట్ల చిల్లర అవుతున్నది. కాని వారు గత ఎన్నికల ముందు ఫిబ్రవరిలో కేవలం యాభై కోట్ల రూపాయలు అలాట్ చేశారు. అది కూడా కాగితం పైన మాత్రమే. ఎన్నికల ముందు వారు ప్రజలను మభ్యపెట్టి మసిపూసి మాయ చెయ్యాలని యాభై కోట్ల రూపాయలు అలాట్ చేస్తున్నామని కేవలం ఓట్లు దండుకోడానికి చెప్పారు. ఈ ప్రాజెక్టుకు ఈ ప్రభుత్వం నేడు ఎస్టిమేషన్లు తయారుచేసి దాని టెండర్స్ ఖరారు చేయబోతున్న తరుణంలో ప్రభుత్వం ఈ విషయంలో ఏదో కోట్ల రూపాయల మేరకు ప్రజాధనాన్ని వృథా చేస్తుందని నిరసిస్తూ వాకౌట్ చేస్తున్నారు. ఈ విధంగా అనేక సందర్భాలలో ప్రజా సమస్యలపైన చర్చ జరగకుండా చేసి అనేక సందర్భాలలో సభా సమయాన్ని వృ థా చేసిన వారు, ఎన్నికల సమయంలో ప్రజల ఓట్లు దండుకోవడానికి కేవలం రు. 50 కోట్ల రూపాయలు కాగితాల మీద మాత్రమే అలాట్ చేసిన వారు సభను తప్పుదోవ పట్టించి సభ నుండి వెళ్లిపోవడం పూర్తిగా అప్రజాస్వామికం. ఇది ప్రతిపక్షం యొక్క బాధ్యతా రాహిత్యం. ఇది క్షమించ రాని నేరం.

SRI KOMIREDDI RAMULU (Metpally): Speaker sir, I very strongly condemn the action of the Leader of Opposition. I also strongly oppose the action of our comrade Nomula Narasimhaiah, comrade Chada Venkat Reddy and Sri G.Kishan Reddy. At the same time, I support the action of the Chief Minister and Sri P. Lakshmiah, Minister for Major Irrigation. I also request you to kindly give an opportunity to Mrs.Aruna.

Speaker sir, I told the Supreme Court that the projects have to be completed expeditiously and the Hon'ble Chief Minister has very seriously taken up the matter and the projects are in the pipeline now.

ఉ.9.50

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరమైన విషయం . ఈ చట్టసభను ఆసరాగా తీసుకుని సమాజా నికి తప్పుడు సంకేతాలు పంపితే ప్రజలు క్షమించరని మనవి చేస్తున్నాను. నేను రాజకీయాలు చేయదలుచుకోలేదు. ఎన్నికల ముందు 19.2.2004 నాడు 27వేల ఎకరాలకు సాగునీరు అందించాలని కేవలం రూ. 50 కోట్లను కేటాయిస్తూ జీ.ఓ. నెం .25ను జారీ చేశారు . దీన్ని ఒక కాగితం వరకే పరిమితం చేశారు. దాని జోలికి వెళ్లడం లేదు. 27 వేల ఎకరాలకు కాదు, అది సరిపోదు, రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించవలసిన అవసరం వుంది, ఇది కరువు ప్రాంతానికి సంబంధించిన జిల్లా, ఈ జిల్లా చాలా కాలం నుంచి దుర్భిక్షంలో వుంటోందనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని 27వేల ఎకరాలు కాదు, రెండు లక్షల ఎకరాలకు నీరందించే కార్యక్రమం చేపట్టండని చెప్పడం జరిగింది. దానికి సంబంధించి డీటెయిల్డ్ అంచనాలు చేస్తు న్నపుడు , మొదటిసారి టెండర్ల ప్రక్రియ మొదలు పెట్టకముందే, ఈ ప్రభుత్వం గత ప్రభుత్వ అంచనాలకు ఐదు శాతం కంటె అధికంగా ఎట్టిపరిస్థితుల్లో ఆమోదించదని నిర్ణయం తీసుకున్న తర్వాత, టెండర్ ప్రాసెస్ మొదలైంది. ఇది కూడా గతంలో మాది రిగా కాకుండా ఇపిసి సిస్టం క్రింద చేపడుతున్నాం . కాంట్రాక్ట్ సంస్థలే ఎస్టిమేషన్స్ చేసి, డిజైన్స్ తయారుచేసి, వాళ్లే ఏ మేరకు చేస్తు

న్నామనే సందర్భంలో , ఆ టెండర్లు ఓపెన్ చేసే ముందు మాత్రమే మన బెంచ్ మార్క్ వాళ్లకు ఇంటర్‌నెట్‌లో లభ్యమవుతుంది. వచ్చిన రిపోర్ట్స్ ఆధారంగా జాయింట్ సెక్రటరీ ప్రాజెక్టులోని అధికారులందరితో మాట్లాడి తెలుసుకున్న తర్వాతనే రిపోర్టును తయారుచేయడం జరిగింది. అంటే ఎస్టిమేట్స్, సాంకేతిక అంశాలపై సాంకేతిక నిపుణులతో సవివరంగా విచారణ చేయించి రిపోర్టు తయారుచేయడం జరిగింది. అంతేగాని ఇందులో ఏదో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు, కోట్ల రూపాయలు తింటున్నారని దుష్ప్రచారం చేయడం మంచిది కాదు. ఈ అంశంపై ప్రధాన ప్రతిపక్షం చట్టసభలో ఈరోజు చేసిన వ్యవహారాన్ని మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు తీవ్రంగా పరిగణిస్తారని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER : Question No. 2075 (114) is postponed. Q.No.2447..... Here onwards single supplementaries.

శ్రీ జి. దేముడు (చింతపల్లి) : ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . చాలా వివరాలు అడగవలసి వుంది, సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే అడగాలంటే ఎలా సార్? ఇక్కడ వుండమంటే వుంటాం లేకపోతే వెళ్లిపోతాం . ఏమిటి సార్ ఇది? వాళ్లేమో ఇప్పటికే గంటకు పైగా సభాసమయాన్ని వృధా చేసి బయటకెళ్లారు . మా ప్రశ్నలకేమో సమయం లేదు, సింగిల్ సప్లిమెంటరీలు అడగమంటారు, ఇదేమి పద్ధతి అధ్యక్షా? సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే ఎలా చేస్తామంటే దీన్ని పోస్ట్‌పోన్ చేయండి.

MR. SPEAKER : O.K., I will postpone. Question No. (115)2447 is postponed at the request of the Member.

శ్రీ చాడ వెంకటరెడ్డి : మళ్లీ ఎప్పటికి పోస్ట్‌పోన్ చేస్తున్నారు? ఈ క్వశ్చన్ మళ్లీ ఎప్పుడు వస్తుంది?

మిస్టర్ స్పీకర్ : పోస్ట్‌పోన్డ్ క్వశ్చన్స్ వచ్చినపుడు వస్తుంది, We will take it up later. Now, Question No. 2649.

శ్రీ ఆర్ చెంగారెడ్డి (నగరి): సార్, ఇది కూడా ముఖ్యమైన ప్రశ్నే. దీనిపై వివరంగా మాట్లాడవలసిన అవసరం వుంది, మీరేమో సింగిల్ సప్లిమెంటరీస్ అంటున్నారు కాబట్టి దీన్ని పోస్ట్‌పోన్ చేస్తే తర్వాత విపులంగా చర్చించవచ్చు .

MR. SPEAKER : Question No. (116)2649 is postponed at the request of the Member. Now, Question No. 1915.

## హైదరాబాదు నగరంలో బాంబు పేలుళ్లు

**ప్రశ్న నెం . 117( 1915)**

**శ్రీ జి. కిషన్ రెడ్డి** – గౌరవనీయులైన హోం శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు నగరంలోను, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో వరుసగా బాంబు ప్రేలుళ్లు సంభవిస్తున్న విషయం వ్రాసవమేనా?

ఆ) ఆ సంఘటనలకు బాధ్యులైన వ్యక్తులను ప్రభుత్వం గుర్తించినదా?

ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి? అట్టి సంఘటనలను నివారించేందుకు తీసుకున్న చర్యలేమిటి?

**హోం శాఖా మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి):**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) హైదరాబాదు నగరంలోను, చుట్టుప్రక్కల ప్రాంతాలలోను బాంబు ప్రేలుళ్లకు సంబంధించి క్రింది కేసులను నివేదించడం జరిగింది.

హైదరాబాదు నగరంలో మూడు కేసులు, సైబరాబాదులో మూడు బస్సు దహన కేసులు, మెదక్‌లో ఒక కేసు నమోదు అయ్యాయి. ఈ సందర్భంగా బాంబు ప్రేలుళ్ల సంఘటనకు బాధ్యులైన 7గురు వ్యక్తులు అంటే 1) గుడ్డెలున రెడ్డి అలియాస్ ఇన్నయ్య, 2) ఎం . మాధవరావు అలియాస్ రవి 3) శ్రీను అలియాస్ వెంకన్న 4) శివకుమార్ 5) శ్యాంప్రసాద్ 6) విఠల్‌రెడ్డి గారి భార్య అయిన శ్రీమతి నంది నిర్మల 7) ఇ. మల్లారెడ్డి, ప్రభుత్వ టీచరులను అరెస్ట్ చేయడం జరిగింది. ఈ వ్యక్తులందరినీ 13.11.2004 తేదీన అరెస్ట్ చేయడం జరిగింది. నేరం చేయడానికి ఉపయోగించిన ప్రేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని పై కేసులన్నింటిలో వ్యక్తులను జుడీషియల్ కస్టడీకి పంపడం జరిగింది. వారు ఈరోజు వరకు జుడీషియల్ కస్టడీలోనే వున్నారు. ఎఫ్ ఎస్ఎల్ నివేదిక అందిన తర్వాత ఛార్జి షీటును దాఖలు చేయడం జరుగుతుంది.

అట్టి సంఘటనలను నివారించేందుకు క్రింది చర్యలు తీసుకోవడం జరిగింది.

1. రక్షక్, బ్లూకోల్ట్ వాహనాల ద్వారా పెట్రోలింగ్‌ను, అలాగే బీట్ పెట్రోలింగును తీవ్రతరం చేయడం .
2. ఈ ప్రాంతంలో నిఘాను పటిష్టపరచడం .
3. సంఘ వ్యతిరేక శక్తులను పట్టుకోవడానికి నాకాబందీని పాటించడం .
4. అవాంఛనీయ సంఘటనలను నిరోధించడానికి ప్రధాన స్థావరాలు, విఐపిల నివాస ప్రదేశాలు, నగరంలో వున్న ప్రభుత్వ సంస్థలను క్రమబద్ధంగా తనఖీ చేయడం .
5. కొన్ని ముఖ్య స్థలాలలో వీడియో కెమెరాలను ఏర్పాటు చేయడం .

హైదరాబాదు నగరంలోనూ, చుట్టుప్రక్కల బాంబు ప్రేలుళ్లను నివారించడానికి, వాహనాల తనిఖీ, లాడ్జీల వద్ద తనిఖీలను నిర్వహించడం, విధులను నిర్వహిస్తున్న ప్రదేశాలలో భద్రత సిబ్బందిచే విద్రోహ వ్యతిరేక తనిఖీ వంటి వాటి ద్వారా ఏదేని అవాంఛనీయ ప్రేలుళ్ల సంఘటనలను నిరోధించడానికి అన్ని ముందు జాగ్రత్త చర్యలను తీసుకోవడమవుతున్నది.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదు నగరంలో ఇటీవల కాలంలో జరిగిన బాంబు పేలుళ్లకు సంబంధించి మంత్రి గారు పూర్తిగా ఒక గ్రూపుకు సంబంధించిన వివరాలు మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇవి గాకుండా హైదరాబాదు నగరంలో అనేకమైన సంఘటనలు జరిగాయి. పోలీసు కమిషనర్ కార్యాలయం మీద దాడి చేయడం జరిగింది. డిజిపి ఆఫీసు ముందు కర్రలు, కత్తులు తీసుకుని దాడి చేయడం జరిగింది. అదే విధంగా లష్కర్-ఇ-తోయిబా గ్రూపుకు చెందిన తీవ్రవాద సంస్థలు హైదరాబాదు నగరంలో విధ్వంసాలు సృష్టించడం జరిగింది. టిటిఎస్‌కు చెందిన గ్రూపు గణేష్ ఉత్సవాల సందర్భంగా గణేష్ దేవాలయాన్ని పేల్చేయాలని కుట్ర పన్నారని హైదరాబాదునగర పోలీసులే ఆన్ రికార్డు చెప్పారు, నేను చెప్పడం లేదు. నగరంలో తీవ్రవాద కార్యకలాపాలను తగ్గించడంలో ఇంటెలిజెన్స్ సంస్థ వైఫల్యం చెందింది. 1991 లో రమణాచారి ఇచ్చిన నివేదిక, 2004 లో పద్మనాభం ఇచ్చిన నివేదికను ఈరోజు అమలుచేయవలసిన అవసరం వుంది. ఈ హైదరాబాదు నగరాన్ని కాల్చేస్తాం, దగ్ధం చేస్తామని కొన్ని తీవ్రవాద సంస్థలు టి. వి. లలో చేసిన హెచ్చరికలను ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం చూసిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. భువనగిరి, గోదావరిఖని, చిట్యాల, హైదరాబాదు నగరం వంటి అనేక ప్రాంతాలలో ఈ రకమైన తీవ్రవాద కార్యకలాపాలు జరిగిన మాట వాస్తవం కాదా? వీటిని అరికట్టడానికి ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటోంది? హైదరాబాదు నగరానికి సంబంధించి రమణాచారి, పద్మనాభం ల నివేదికలను అమలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా? ఇంటెలిజెన్స్ సంస్థ కౌంటర్ ఇంటెలిజెన్స్ పెట్టడంలో పూర్తిగా విఫలమైంది కాబట్టి దాన్ని పటిష్టపరచడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో తెలియజేయాలని కోరుతున్నాను.

ఉ.10.00

جناب سید احمد پاشاہ قادری ۔ شہر میں جو بھی بم کے واقعات ہوئے اُس میں لشکر طیبہ کے لوگ شامل نہیں تھے ۔
جناب اسپیکر صاحب ۔ جی، جی وہ منسٹر صاحب بتلائیں گے ۔

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, బాంబు పేలుళ్లు ఎప్పుడు, ఏమి జరిగాయని అడగలేదు. Whether it is a fact that series of bomb explosions are occuring in and around City - ఈ సంవత్సరం జరిగిన విషయాలు మాత్రమే సభ్యులకు తె లియ చేశాము.1993 నుండి 29 బాంబు ఎక్స్ప్లోజర్స్ జరిగాయి.

MR. SPEAKER: Here, the question is whether bomb explosions are occuring.

శ్రీ కె. జానారెడ్డిః ఈ మధ్య జరిగిన అంశాల వరకు పరిమితమై చెబుతున్నాము. ఇంకా చాలా జరిగాయని సభ్యులు చెబుతున్నారు. మొత్తం 1993 నుండి 29 బాంబు ఎక్స్ప్లోజర్స్ జరిగాయి. అన్నింటిలో ఇంచుమించు అరెస్టు చేశాము. కేసులు పెట్టడం జరిగింది. చాలా పకడ్బందీగా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నాము. ఇంటెలిజెన్సు నిఘా చాలా గట్టిగా ఉంది. కాబట్టి ఈ విషయాలను ఛేదించగలిగాము. బందీలను పట్టుకోగలిగామని సభ్యులకు తెలియచేస్తున్నాము. ఎవ్రీ అవర్ సిటీలో వీటిని పట్టుకోవడానికి ఈ మధ్య కాలంలో చాలా గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని విధాలుగా ఇంటెలిజెన్సు విషయాల్లో 24 గంటలు నిఘా ఉందని తెలియచేస్తున్నాను.

MR. SPEAKER: Question No.118( 2282) is postponed at the request of the Member.

## బి.ఓ.టి. ప్రాతిపదికపై జాతీయ రహదారుల నిర్మాణం

ప్రశ్న నెం .119(2500)

సర్వశ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం), పి. కేశవ్ (ఉరవకొండ), జి.శ్రీనివాసరావు (చోడవరం), దేవినేని ఉమా మహేశ్వరరావు, డి.రమేష్ (మదనపల్లి)– గౌరవనీయులైన రోడ్లు,భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. ఏవేని జాతీయ రహదారులను బిఒటి ప్రాతిపదికపై నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందా?
ఆ. అయితే ఈ ప్రయోజనం కోసం గుర్తించిన రోడ్లు ఏవి?
ఇ. ఆ రోడ్లను ఏ విధానం ద్వారా చేస్తారు?

**రోడ్లు, భవనాల శాఖామాత్యులు/శ్రీ జక్కంపూడి రామ మోహన్‌రావు/**

అ. అవునండీ

ఆ. 9వ నెంబరు జాతీయ రహదారిలోని పూనె – హైదరాబాదు సెక్షన్‌లోని 493/0 కి. మీ. నుండి 524/0 కి.మీ. వరకు గల స్ట్రెచ్ ను కేంద్ర ప్రభుత్వ బిఒటి క్రింద చేపట్టడమవుతున్నది.

ఇ. కొత్త ఢిల్లీలోని రోడ్డు రవాణా, రహదార్లు, ఓడరేవుల మంత్రిత్వ శాఖలో బిడ్డును తెరవడమయింది. పై నాలుగు లైన్ల స్ట్రెచ్ విషయంలో బిఒటి ప్రాతిపదికపై 11 సంవత్సరాల 7 నెలల రాయితీ కాలం కోసం హైదరాబాదులోని మెస్సర్స్ ప్రొగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ సమర్పించిన ఆర్థిక బిడ్‌ను ఆమోదించడం జరిగింది. ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం ముగిసిన వెంటనే ఈ పనిని హైదరాబాదులోని మెస్సర్స్ ప్రొగ్రెసివ్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్‌కు అప్పగించడమవుతుంది.

శ్రీ పి.కేశవ్ః అధ్యక్షా, ప్రభుత్వం బిఒటి క్రింద చేపట్టిన ప్రాజెక్టులలో రోడ్డు విస్తరణ జరిగింది. కాని కాంట్రాక్టరు నిబంధనలను గాలికి వదలి వేసి, హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేయకుండా వసూలు చేయవలసిన దానికన్నా ఎక్కువ మొత్తం వసూలు చేస్తున్నారనే విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? దానికి సంబంధించి ఏమి చర్య తీసుకున్నారు? కారుకు రు.25 ట్రక్కుకు రు.90 వసూలు చేస్తున్నారు. హైకోర్టు ఆ రేటు ఎక్కువగా ఉందని కారుకు రు.15, ట్రక్కుకు రు.20లు వసూలు చేయాలని చెప్పింది. దాని మీద ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది. టి.ఆర్.బాలుగారు గత సెప్టెంబర్‌లో ఈ రాష్ట్రానికి వచ్చినప్పుడు చాలా హామీలు ఇచ్చారు. రియాలిటీలో ఏమి జరిగింది? మంత్రిగారు చెప్పాలి. నహాయ్ ప్రకారం రాష్ట్రానికి రావలసిన నిధులను విడుదల చేయడం ఆపివేసి ఏ స్టేట్‌లో ఎలక్షన్సు జరుగుతున్నాయో ఆ రాష్ట్రాలకు మళ్లించడం జరిగింది. వాస్తవాలు అలాగే కనపడుతున్నాయి. గత తొమ్మిది నెలలుగా ఒక్క ప్రాజెక్టు చేపట్టిన దాఖలాలు లేవు. ఇతర రాష్ట్రాల ప్రయోజనాల కోసం మన రాష్ట్రంలో ప్రయోజనాలను తాకట్టు పెట్టడం మంచిది కాదు. బాలుగారు గ్రాంటు రూపంలో వచ్చే నిధులను తమిళనాడుకు తరలించారు. అది ప్రధానంగా వినిపిస్తున్న ఆరోపణ. గతంలో ఈ శాసనసభలో వస్తే మంత్రిగారికి ముఖ్యమంత్రిగారికి లేఖ వ్రాశాము. ఈ రోజు నేషనల్ హైవే –7 గురించి మంత్రిగారిని అడుగుతున్నాము. పదే పదే ఎందుకు అడుగుతున్నాము. మాకు స్పష్టమైన సమాచారం వస్తుంది. అది టోల్‌గేట్ ప్రయివేటు వ్యక్తులకు బిఒటి సిస్టమ్‌లో ఇస్తున్నారు. ఆదిలాబాదు నుండి అనంతపూర్ వరకు, ఆదిలాబాదు, అనంతపూర్, నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు, మహబూబ్ నగర్, కర్నూలు, అనంతపూర్ ఇవన్నీ వెనుకబడిన ప్రాంతాలు. బిఒటి సిస్టమ్ వల్ల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి చాలా ఇబ్బంది కరంగా సాగుతుంది. అక్కడ వ్యక్తులు డబ్బులు పెట్టుకోలేరు. హైదరాబాదు శివార్లలో రోడ్డు విస్తరణ కార్యక్రమం ఆగిపోయి 9 నెలలు అయింది. అటువైపు వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. నాలుగు లైన్సు చేశారు. కాని దాటడానికి రెండు గంటలు పడుతుంది. సమారియా కంపెనీకి ఇచ్చారు. నహాయ్ వెబ్‌సైట్‌లో చూస్తే ఎన్‌హెచ్7 మీద వాళ్ల యాక్షన్ ప్లాన్‌లో వరల్డ్ బ్యాంకు ఫండ్సు అని చెబుతున్నారు. మా యాక్షన్ ప్లాన్‌లో ఎన్‌హెచ్7 ప్రోగ్రామ్‌లో లేదని అంటున్నారు. దాని గురించి స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్ః హైదరాబాద్, మేడ్చల్ హైవే తొమ్మిది నెలల నుండి ఆగిపోయింది. ఎప్పుడు చేస్తారు?

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుః అది డిస్కషన్‌లో ఉంది. రేపోమాపో పరిష్కారం అయ్యే స్టేజ్‌లో ఉంది. చాంది హైదరాబాదు, ఎన్‌హెచ్–7 మీద్జ జుఖి కేసర మీద కాని టోల్‌గేట్సు ముందుగా అనౌన్సు చేసింది. రేట్సు ఎక్కువగా వసూలు చేస్తున్నారని అన్నారు. గౌరవ సభ్యులు భానుగారు సభ దృష్టికి తెచ్చిన వెంటనే నేషనల్ హైవే సి.ఇ. ఛీఫ్ ఇంజనీర్‌తో ఎంక్వైరీ వేయడం జరిగింది. విజిలెన్సు వారికి వ్రాయడం జరిగింది. రిపోర్టు తెప్పించుకొని, దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి తెలియ చేస్తాము. అవసరమైన చర్య తీసుకుంటాము. జాతీయ రహదారులను బిఒటి ప్రాతిపదికలపై నియమించాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని అన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆర్ అండ్ బి శాఖకు ఇన్ఫర్మేషన్ కోసం

చెప్పగలిగాము. కాని కంట్రోల్ అనేది ఉండదు. రాష్ట్రాల్లో ఉండే టోల్‌గేట్సు రెగ్యులర్ ఆర్అండ్‌బి కి సంబంధించిన వాటన్నిపై గౌరవ ముఖ్యమంత్రిగారు రాజశేఖర్ రెడ్డిగారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత, దీనిపై ఒక నిర్ణయం తీసుకున్నారు. ప్రతి తక్కువ ప్రాంతానికి చాలా టోల్ వసూలు చేసే పద్ధతిని విరమించాలని అన్నారు. సుమారు రు.70కోట్లు రావలసినది రు.14 కోట్లు మాత్రమే వస్తుంది. రాబోయే సంవత్సరం మార్చిలో పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన టోల్‌గేట్సు క్లోజ్ చేయడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి రుద్రారం ఎన్‌హెచ్-9, చాంది – హైదరాబాదు వసూలు చేస్తున్న దాని మీద వచ్చిన ఎలిగేషన్సుకు సంబంధిరి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తున్నాము.

మిస్టర్ స్పీకర్ః ఎన్‌హెచ్-7 ఆగిపోయి ఉంది. దానిని త్వరలో టేకప్ చేయడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుః మొట్టమొదట మీరు అడిగారు. అది డిస్కషన్‌లో ఉంది. వీలైనంత త్వరలో చేస్తాము.

శ్రీ పి. కేశవ్ః డిస్కషన్‌లో ఉంది. క్లారిటీ ఇస్తామని అన్నారు. ఎన్‌హెచ్-7 ను సహాయ్ గ్రాంటు నిధులతో చేస్తున్నారా? బిఓటి నిధులతో చేస్తున్నారా? సమాధానం చెప్పాలని కోరుతున్నాము.

ఉ.10.10

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుఃఅధ్యక్షా, ఇది బిఓటి., మీద టేకప్ చేయడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది. అందుకు కొంత సమయాన్ని ఇచ్చినట్లయితే పూర్తి వివరాలన్నీ కూడా మీకు రిటన్‌గా, వివరంగా పంపించడానికి అవకాశం వుంది.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, ఈ సభలో మూడు సార్లు ఆందోళన వ్యక్తం చేశాము. రాయలసీమ, తెలంగాణా ప్రాంతములలో నుండి వెళ్లేటటువంటి యన్.హెచ్.7ను ఎట్టి పరిస్థితులలోను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించవద్దు. ప్రభుత్వ నిధులతోనే విస్తరణ చేపట్టండి. టోల్‌గేట్స్‌కిస్తే అది లైసెన్స్‌డ్ దారిదోపిడీ. దయచేసి అటువంటి పరిస్థితులను ఈ ప్రాంతాలకు కలుగచేయవద్దని మా వినతి. ఈ నిధులను తమిళనాడుకు తరలించుకుపోతున్నారని టి.ఆర్. బాలు గారు అంటున్నారు. దానిని మీరు అడ్డుకుంటున్నారా, లేదా అని అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు : అధ్యక్షా, టి.ఆర్. బాలు గారు రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారి సమక్షములో 1780 కోట్ల రూపాయలు ప్రామిస్ చేయడం జరిగింది. ఇది పూర్తి స్థాయి కమిటీ, అక్కడ కూర్చున్న తరువాత ఫైనల్ చేసి, నిర్ణయాలు తీసుకుంటామనే విషయం వారు చెప్పారు. అలాగే ఇప్పుడు వారు చెప్పిన రూట్ విషయంలో కూడా నిధులు వున్న పరిస్థితులను బట్టి నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. కాని ఇక్కడ వున్న నిధులను తమిళనాడుకు ..........

( అంతరాయం )

MR.SPEAKER: He said that he would take it up. వాళ్ల రిక్వెస్ట్ ఏమిటంటే యన్.హెచ్.7ను బిఓటి., క్రింద గాక ప్రభుత్వ నిధుల నుండి ప్రతిపాదనలకు సంబంధించి ఏమైనా ఆలోచన వుందా? అని అడుగుతున్నారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు : కేంద్ర ప్రభుత్వం బిఓటి.,లో టేకప్ చేయాలనే ఉద్దేశ్యంలో వున్నారు. అందుకని వున్న నిధులను బట్టి ప్రభుత్వం నేరుగా కొన్ని చేస్తుంది. కొన్ని బిఓటి.,లో టేకప్ చేస్తుంది.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం నుండి ప్రతిపాదన ఏదైనా వుందా, ఆలోచించండి అని వారు అడుగుతున్నారు.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు : ప్రభుత్వంతో డిస్కస్ చేశాము. కొంతమంది పార్లమెంట్ సభ్యులను తీసుకొని వెళ్లి నేను వారితో ప్రత్యక్షంగా ఢిల్లీలో మాట్లాడడం జరిగింది.

( అంతరాయం )

MR.SPEAKER: They are following it up. He said that they are pursuing.

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, ఈ సభలో మూడుసార్లు ప్రస్తావన వచ్చిందని చెప్పాను. వారు ఎంతో ఆవేశంగా ఆ రోజున చెప్పారు. ఎట్టి పరిస్థితులలో ఈ ప్రభుత్వం దీనిని బిఓటి., క్రింద కట్టనివ్వం. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో వున్న ఈ ప్రభుత్వం దీనిని గ్రాంట్ క్రింద తీసుకువస్తాము, తరలించే ప్రతిపాదన లేదని చెప్పారు. డిశెంబరు 12వ తేదిన రాజశేఖర్ రెడ్డి గారికి నేను లెటర్ వ్రాశాను. దానిలో స్పష్టంగా మా బాధను, వ్యథను కూడా వ్యక్తపరచాము. ఎట్టి పరిస్థితులలో కూడా అన్యాయం చేయకుండా ఈ లైసెన్స్డ్ దారిదోపిడీ రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలకు జరుగకుండా చూడండి అని చెప్పి అడుగుతున్నాను. వారు రాయలసీమ వారే అధ్యక్షా. వారికి కావాలంటే ఏవైనా కొన్ని ప్రాంతాలు పెట్టుకోమనండి అధ్యక్షా. పది శాతం గ్రాటిట్యూడ్ క్రింద గాని ........

( అంతరాయం )

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఏదో మాట్లాడబోయి, ఏదో మాట్లాడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ విషయమై కేంద్ర ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాయడం జరిగింది. బిఓటి.,లో కాకుండా ప్రభుత్వం ద్వారా చేయించాలనే ప్రయత్నం కొనసాగుతుంది. అయితే బిఓటి.,లో చేసే ప్రయత్నంలో వారు వున్న మాట వాస్తవమే. మేము పార్లమెంట్ సభ్యులందరినీ తీసుకువెళ్లి ప్రత్యక్షంగా కేంద్ర మంత్రి గారితో మాట్లాడి పర్స్యూ చేస్తాము.

శ్రీ పి. కేశవ్ : గతంలో ఏమి చెప్పారు, ఇప్పుడు ఏమి చెబుతున్నారు?

## ఉర్దూ మీడియం రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు

ప్రశ్న నెం.(120) 1936

సర్వశ్రీ అహ్మదుల్లా మహ్మద్‌సయ్యద్(కడప), షేక్ సుభాని (గుంటూరు1) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో కొత్త నైవాసిక పాఠశాలలను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా?

(ఆ) అయితే, ఎన్ని ఉర్దూ మీడియం నైవాసిక పాఠశాలలను ప్రారంభిస్తారు?
(ఇ) అవి ఎప్పటిలోగా పనిచేయడం ప్రారంభిస్తాయి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి ( శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి ):**

(అ) అవునండీ, కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయ పథకం క్రింద వెనుకబడిన తరగతుల బాలికల కోసం 94 నైవాసిక పాఠశాలలను, కడప జిల్లా వెంపల్లి వద్ద ఒక నైవాసిక పాఠశాలను ప్రారంభించే ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి.
(ఆ) కడప జిల్లా, వెంపల్లి వద్ద బాలికల కోసం ఒక ఉర్దూ మీడియం నైవాసిక పాఠశాలను ప్రారంభించాల్సి వుంది.
(ఇ) పైన పేర్కొన్న అన్ని నైవాసిక పాఠశాలలు 2005, జూన్ నుండి పనిచేయడం ప్రారంభిస్తాయి.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్‌సయ్యద్ : అసెంబ్లీలోని మైనారిటీ వెల్ఫేర్ కమిటీ 2002-03వ సంవత్సరమునకు సంబంధించిన తమ రిపోర్టులో ఉర్దూను రెండవ అధికార భాషగా వున్న ప్రతి జిల్లాలో కనీసం ఒక ఉర్దూ రెసిడెన్షియల్ స్కూల్, పాఠశాలను ప్రారంభించాలని సిఫార్సు చేసింది. ఇది ఎప్పటివరకు అమలు చేయబడుతుందో తెలియజేయవలసిందిగా గౌరవ మంత్రిగారిని మీద్వారా కోరుచున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, సభ్యులు చాలా చిన్న ప్రశ్న వేశారు. సభలోని చాలా మంది సభ్యులకు వివరాలు కావాలి. అనుబంధముగా రాదు కాబట్టి మీరు రెండు నిమిషాలు టైం ఇస్తే వారికి అవసరమైనటువంటి సమాచారమును చెబుతాను.

MR. SPEAKER : You came well prepared.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : చెప్పమంటారా, వద్దంటారా, చెప్పండి.

MR. SPEAKER : Mood of the Houseని బట్టి మినిష్టరు గారు రెస్పాండ్ అవుతున్నారు. బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, రాష్ట్రంలో 1972లో ప్రారంభించిన గురుకుల పాఠశాలలు 121 వున్నాయి. ఇందులో పదకొండు రెసిడెన్షియల్ పాఠశాలలు, నాలుగు జూనియర్ కాలేజీలు ప్రత్యేకించి ఉర్దూ మాట్లాడే మైనారిటీ వారి కోసం ఉద్దేశింపబడింది. వచ్చే సంవత్సరము కడప జిల్లాలో ప్రారంభిస్తున్న రెసిడెన్షియల్ పాఠశాల వీటికి అదనం. ప్రస్తుతం పని చేస్తున్న పదకొండు పాఠశాలల్లో 1948 మంది విద్యార్థులు ఉర్దూ మీడియంలో చదువుతున్నారు. ఈ పాఠశాలల్లో ఏడు పాఠశాలలు మాత్రమే ఉర్దూ మీడియంకు సంబంధించినవి. నాలుగు పాఠశాలలు ఇంగ్లీషు మీడియంకు సంబంధించినవి. ఇంగ్లీషు మీడియం వుండే వాటిలో ఉర్దూ మొదటి భాషగా వుంది. ఇంగ్లీషు రెండవ భాషగా వుంది. ఈ ఉర్దూ మీడియంకు పెద్దగా డిమాండ్ వుండడం లేదు. విజయవాడ, మహబూబ్‌నగర్, వాయల్పాడు పాఠశాలల్లో ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలు వున్నప్పటికీ కూడా ఉర్దూ

మీడియంకు తగినంత ఆదరణ లేదు. ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో 750 మంది విద్యార్థులు వుంటే, ఏడు ఉర్దూ మీడియం పాఠశాలల్లో 1190 మంది విద్యార్థులు మాత్రమే వున్నారు. ఫలితాల శాతం కూడా 2002-03వ సంవత్సరములో ఉర్దూ మీడియంలో 69.07 శాతంగా వుంటే, 2003-04వ సంవత్సరములో 82 శాతం సాధించారు. కొంతవరకు మెరుగైన రీతిగా ఫలితాలను రాబట్టడం జరిగింది. ఇంకా వాటిని ఆధునీకరించడం కోసం కంప్యూటర్ విద్య, మల్టీ మీడియా శిక్షణా కార్యక్రమాలను కూడా చేపట్టే ఉద్దేశ్యం వుంది. రాష్ట్రంలో ఉర్దూ భాషను అభివృద్ధి చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని గౌరవ సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. అయితే ఇక్కడ అందరికీ ఒక చిన్న అప్పీలు ఇవ్వాలని అనుకుంటున్నాను. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం మీ అందరి దృష్టికి తమ ద్వారా తీసుకురావాలని అనుకుంటున్నాను. ఉర్దూ మీడియం స్కూల్స్‌లో ఒకటవ తరగతిలో 77,313 మంది విద్యార్థులు వుంటే ఈ సంఖ్య పదవ తరగతికి వచ్చేసరికి 10,164 మందికి తగ్గిపోతుంది. అంటే సుమారు అరవై ఏడు వేల మంది విద్యార్థులు డ్రాప్ అవుతున్నారు. ఇది ఆందోళన కలిగించే విషయం. స్కూల్స్ పెంచుకుంటూ పోవడం అనేది కాకుండా స్కూల్స్‌లో అందరికీ తగిన సదుపాయాలు చేసే దానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. దీనిని చక్కదిద్దేదానికి, డ్రాప్ అవుట్స్‌ను చక్కదిద్దేదానికి మీ అందరి సహకారాన్ని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### నెల్లూరు, గుంటూరు, నిజామాబాదు ప్రాంతాలలో యునాని వైద్య కళాశాలలు, ఆసుపత్రుల ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.120-ఎ (2731-వి)

Sri Ahmadulla Mohammad Syed, Shaik Subhani, Akbaruddin Owaisi (Chandrayanagutta), Mumtaz Ahmed Khan (Yakatpura), Mr.Muqtada Khan (Karwan), Syed Ahmed Pasha Quadri (Charminar) and Mohd.Moazam Khan (Asifnagar) - Willl the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the Committee on Welfare of Minorities recommended in the year 2002-2003 to establish three new Government Unani Medical Colleges and Hospitals in each one of Nellore, Guntur and Nizamabad regions;
b) if so, the time by which the recommendations of the Committee will be implemented; and
c) if not, the reasons thereof.

**MINISTER FOR FINANCE (ON BEHALF OF CHIEF MINISTER)(SRI K.ROSAIAH):**

Sir, I am not in a position to answer in Urdu. With permission of the Chair, as an exception, I would like to answer this question in English.

a) Yes Sir.
b) The matter is under examination.
c) Does not arise.

శ్రీ అహ్మదుల్లా మహ్మద్ సయ్యద్ : అధ్యక్షా, 1938 నుండి ఇప్పటి వరకూ ప్రభుత్వ యునాని కళాశాల ఒక్కటే పని చేస్తుంది, అది కూడా చార్మినార్‌లోని ప్రభుత్వ నిజామియా యునాని కళాశాల. స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి నేటి వరకూ ఒక్క యునాని కళాశాలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. కాని గత సంవత్సరములో ఐదు ఆయుర్వేద కళాశాలలు, నాలుగు హోమియోపతి కళాశాలలు ఏర్పాటు చేశారు. దానిని దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ నెల్లూరు,

గుంటూరు, నిజామాబాద్‌లలో మూడు కొత్త ప్రభుత్వ కళాశాలలను ప్రారంభించమని కోరడం జరిగింది. దానిని అమలు చేయడం ఎంతో అవసరమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

جناب سید احمد پاشاہ قادری ۔ سن 1938ء میں پرانے شہر میں ایک یونانی دواخانہ بنایا گیا تھا ۔ 70 سال کا عرصہ ہوا آج تک ایک بھی یونانی دواخانہ اور کالج مزید قائم کرنے کیلئے حکومت نے کبھی کوشش نہیں کی ۔ منسٹر صاحب اپنے جواب میں کہہ رہے ہیں کہ تین یونانی میڈیکل کالجس وہاسپٹل قائم کرنے کا منصوبہ رکھتی ہے جو زیر غور ہے ۔ میناریٹی ویلفر کمیٹی نے 2002-2003ء میں سفارش کی تھی کہ تین ریجنوں میں تین یونانی میڈیکل کالجس و ہاسپٹل جیسے نیلور ' کڑپہ اور نظام آباد میں قائم کرے ۔ اب یہ کالجس ہاسپٹل کھولنے کیلئے حکومت کیا اقدامات کی ہے اور یہ ہاسپٹل اور کالجس کب کھولے جائیں گے جبکہ ایوردیک اور ہومیوپیتھی کالجس اور ہاسپٹلس میں اضافہ ہوا ہے ۔ صرف یونانی طب کے ساتھ ہی نا انصافی ہو رہی ہے ۔ یہ کالجس لور ہاسپٹلس کب کھولے جائیں گے وقت کا تعین کریں ۔

---

ఉ.10.20

డా. కె. నగేష్: అధ్యక్షా, యునాని మెడికల్ కాలేజెస్, హాస్టల్స్ ఉండవలసిన అవసరం ఉంది. యునాని రీసెర్చ్ సెంటర్ హైదరాబాద్‌లో పెట్టారు, అక్కడ కిడ్నీ స్టోన్స్, వైట్ ప్యాచెస్ మీద మంచి రీసర్చ్ జరుగుతుంది. అయితే ఆ రీసెర్చ్‌ని మొత్తం గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లే అవకాశం ఉండడం లేదు. ఎందుకంటే, చదువుకున్నటువంటి యునాని డాక్టర్స్ లేరు. ఉదాహరణకి మా రాజంపేటలో 15 సంవత్సరాల నుండి యునాని డిస్పెన్సరీలో డాక్టర్స్ లేకుండా ఉన్నారు. వారిని డెప్యుటేషన్ మీద తీసుకొస్తున్నారు. అదే విధంగా తెలంగాణా జిల్లాలలో జిందాతిలిస్మాత్ కి అలవాటు పడ్డారు. రెండు రూపాయలతో కుటుంబ ఆరోగ్యం నయమయ్యే పరిస్థితి ఉంది. నల్గొండలోనే కాకుండా వరంగల్‌లో యునాని కాలేజీ పెట్టవలసిన అవసరం ఉందని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కెరోశయ్య: అధ్యక్షా, మెడికల్ కాలేజెస్‌కి పర్మిషన్ రావాలంటే, మెడికల్ కౌన్సిల్ అఫ్ ఇండియా నుండి రావాలి. వీటికి సంబంధించి యునాని, ఇండియన్ మెడిసిన్స్‌లో వచ్చ్ హాస్పిటల్స్‌కి సంబంధించినంతవరకు Indian System of Medicine క్రింద పర్మిషన్ from Central Council of Indian Medicine is required. వారు ఇచ్చినటువంటి నివేదికలో నెల్లూరు, గుంటూరు, నిజామాబాద్‌లో మూడు కొత్త కళాశాలలు ప్రారంభించమని ఇచ్చారు. ఆ నివేదిక మీద ప్రభుత్వం కమీషనర్ ఆయూష్‌ని తగు చర్య తీసుకొని పరిశీలన చేయమని కోరిన మాట వాస్తవం. ఒక్కటే కాలేజ్ ఉందని మిత్రులన్నారు. కాని హైదరాబాద్‌లో ఒకటుంది, కర్నూల్‌లో కూడా ఒక యునాని మెడికల్ కాలేజ్ ఉంది. కర్నూలులో ముప్ఫై సీట్లు, హైదరాబాదులో 50 సీట్లు ఉన్నాయి. వీటికి సీట్లను పెంచమని అడుగుతున్నారు. దీంట్లో ఒక సమస్య ప్రభుత్వ పరిశీలనకు కనబడుతుందేమిటంటే, యునాని మెడికల్ కళాశాలలో మీడియం అఫ్ లాంగ్వేజ్ ఉర్దూ అధ్యక్షా , అంటే ఉర్దూ క్షుణ్ణంగా తెలిసినటువంటి వారికి మాత్రమే అవి ఉపయుక్తంగా ఉన్నాయి. కర్నూలులో కొంత మంది ఎస్.సి, ఎస్.టి విద్యార్థులు కూడా చేరారు. వారు ఉర్దూ అంత ఫ్లూయెంట్‌గా నేర్చుకోలేకపోయి కొత ఇబ్బంది పడుతున్నారు. వారు ఒక ఆరోపణ చేస్తున్నారు. ఉర్దూ రాదు కాబట్టి మమ్మల్ని పాస్ చేయడంలో విచక్షణ చేస్తున్నారని అంటున్నారు. ఏమైనప్పటికీ కూడా యునాని మెడిసిన్‌ను ప్రభుత్వం ప్రోత్సహించడానికి కావాలసిన చర్య తీసుకుంటుంది. కొత్త కళాశాలలు ఏర్పాటు చేయడమంటే.. ఉదాహరణకు నిజామాబాదులో, గుంటూరులో, నెల్లూరులో కావలసివస్తే, పది ఎకరాల ల్యాండ్ కావాలి, బ్యాంక్ గ్యారెంటీ కోటి రూపాయలకు ఇవ్వాలి, 100 బెడెడ్ హాస్పటల్స్ ఉండాలి. ఇవన్నీ ఉన్న తరువాత గవర్నమెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ NOC ఇవ్వాలి. దీనిని ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ అఫ్ హెల్త్

సైన్సెస్‌కి అప్లియేషన్ చేసుకోవాలి. సెంట్రల్ కౌన్సిల్ అఫ్ ఇండియన్ మెడిసిన్, న్యూ ఢిల్లీ వారి పర్మిషన్ తీసుకోవాలి. ఇవన్నీ ప్రొసీజర్స్ ఉన్నాయి. ఇవి ఎస్టబ్లిష్ చేసుకునే ముందు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేసుకోవలసిన అవసరం ఉంది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

## ట్యాంకు బండ్ నుండి అంబర్‌పేట్ వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 120–బి(2730-ఆర్ )

శ్రీ జి. కిషన్ రెడ్డి – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. హైదరాబాదులో 2000 సంవత్సరంలో సంభవించిన వరదలు కారణంగా ట్యాంకుబండ్ నుండి అంబర్ పేట వరకు మూసీ కాలువ ఇరుప్రక్కల నివసిస్తున్న ప్రజలు అనేక ఇళ్లను కోల్పోయిన విషయం వాస్తవమేనా?

ఆ. సదరు వరదలను దృష్టిలో ఉంచుకొని, మూసీ కాలువ ఇరుప్రక్కల రిటైనింగ్ వాల్‌ను నిర్మించాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా?

ఇ. అయితే, అట్టి నిర్ణయాన్ని గత 5 సంవత్సరాల కాలంలో అమలు చేయని విషయం కూడా వాస్తవమేనా?

ఈ. రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని ఎప్పటిలోగా పూర్తి చేయడమవుతుంది?

**మున్సిపల్ శాఖామాత్యులు (శ్రీ కోనేరు రంగారావు)**

అ. అవునండీ

ఆ. అవునండీ.

ఇ. లేదండీ. ఆక్రమణలు లేకుండా, భూమి లభ్యంగా ఉన్న వివిధ ప్రదేశాలలో రిటైనింగు వాల్ నిర్మాణం ను చేపట్టడమయింది. అటువంటి పనినొకదానిని డ్వాక్రా భవనం వద్ద 2004 మార్చి నెలలో చేపట్టడం జరిగింది. 2004 జూన్‌లో పూర్తి చేయడం జరిగింది.

పై వాటికి అదనంగా, గాంధీనగర్ వంతెన వద్ద ఒక నిర్మాణం పని కోసం టెండర్లను కోరడమయింది. ఇది 2005 ఆగస్టు నాటికి పూర్తవుతుంది. వీటితోబాటు ఫీవర్ ఆసుపత్రి వద్ద రెండు పనులను మంజూరు కోసం స్థాయి సంఘం సమక్షంలో ఉంచడమయింది.

ఈ. దాదాపు 10.85 ఎకరాల భూమి అవసరమవుతుంది. (ప్రభుత్వ, ప్రైవేటు రెండూ) ప్రైవేటు భూమిని సేకరించేందుకు చర్యను ప్రారంభించడమయింది. భూమిని సేకరించడానికి ముందు అనేక ఆక్రమణలను తొలగించవలసి ఉంది. భూమి సేకరణ ప్రక్రియ పూర్తయిన పిదప పనులను పూర్తి చేయడమవుతుంది.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా 2000 సంవత్సరంలో హైదరాబాద్ నగరానికి వరదలు వచ్చాయి. వందలాది, వేలాది ఇళ్లు ముంపుకు గురయ్యాయి. పేదల గుడిసెలు ఆ వరదలలో కొట్టుకుపోయాయి. ఈ విషయాన్ని మంత్రి గారు అంగీకరించారు. ఆయా ప్రాంతాలను విజిట్ చేసినప్పుడు రిటైనింగ్ వాల్స్ కడతామని, వరదల నుండి హైదరాబాద్‌ని రక్షించాలని అన్నారు. పెద్ద పెద్ద భవనాలు కూడా కూలిపోయి పెద్ద ఎత్తున నష్టం జరిగింది. ఈ మూసి కాలువలను కూడా ప్రొటెక్ట్ చేయవలసిన అవసరం ఉంది. హైదరాబాద్ నగరంలో ఓపెన్ ల్యాండ్స్ కబ్జా అయిపోయాయి. హైదరాబాద్ నగరంలో కాలువలన్నీ కూడా ఉస్మానియా

యూనివర్శిటీ నుండి మొదలు పెట్టి నయాపూల్, అంబర్ పేట వరకు చాలా దయనీయంగా ఉంది. రోజూ రాత్రుళ్లు వందలాది లారీల మట్టి ఆ కాలువలలో పోసి భూములను ఆక్యుపై చేస్తున్నారు. ఆక్రమణలను తొలగించండి, మేము వాల్ కడతామని ప్రభుత్వం అంటారు. మీరు వాల్ కట్టరు, మరింత ఆక్రమణలు జరుగుతున్నాయి. గుడ్డు ముందా కోడి ముందా అన్నట్లు ఉంది. దయచేసి, ఉన్నటువంటి కాలువలను ప్రొటెక్ట్ చెయ్యాలని కోరుతున్నాను. మంత్రి గారు ప్రమాణ స్వీకారం చెయ్యగానే ఈ కాలువను చూపించడానికి నాయని నర్సింహా రావు గారిని మేము తీసుకెళ్లి చూపించాము. ఆక్రమణలు జరుగుతున్నాయని చెబితే, వెంటనే మంత్రి గారు ఆదేశాలు ఇచ్చారు. ఈరోజు చూసినట్లయితే కాలువలలో పెద్ద అపార్ట్‌మెంట్స్ కట్టారు, కాంపౌండ్ వాల్ కూడా కట్టారు. మంత్రి గారు ఆదేశించిన తరువాత కూడా ఈ విధంగా జరిగాయి. లాస్ట్ బడ్జెట్ సమావేశాలలోనే రిటైనింగ్ వాల్ కట్టించమని చెప్పాము. ఇది ఒక నియోజక వర్గానికి సంబంధించినది కాదు. మొత్తం హైదరాబాద్‌కి సంబంధించిన విషయం. నయాపూల్‌లో మొత్తం ఆక్రమించుకొని మెకానిక్ షాప్స్ వేస్తున్నారు, కొంత మంది గుండాలు గుడిసెలు వేసి పేదవారికి 150, 200 రూపాయలకు రెంట్స్‌కి ఇస్తున్నారు. దయచేసి ఈ అక్రమణలను అరికట్టమని, కాలువలను రక్షించమని కోరుతున్నాను. కేంద్ర ప్రభుత్వం మూడు వందల కోట్లు మూసి ప్రక్షాళన కోసం ఇచ్చింది. ఉన్నటువంటి కాలువలను కబ్జా చేస్తే ఇంకేమి చేస్తారు? ప్రభుత్వం ఈ నాలాలను ప్రొటెక్ట్ చేయాలని కోరుతున్నాను. ఈ ఆక్రమణలను అరికట్టడం కోసం ఉన్నత స్థాయి విచారణ జరిపిస్తారా? ఈ రిటైనింగ్ వాల్స్‌ని ఎప్పటికి కడతారు? అక్కడకొకటి కట్టాము ఇక్కడొకటి కట్టామంటారు. మంత్రి గారు చూసినదగ్గర ఒక్కటి కూడా లేదు. రిటైనింగ్ వాల్స్ ఎప్పుడు కడతారు? హైదరాబాద్ నగరాన్ని వరదల నుండి పరిరక్షించడం కోసం ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుంది?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: అధ్యక్షా, ఈ మూసి రివర్‌కు సంబంధించి నందనవనం అనే పేరుతో 1996లో ఒక కాలనీ నిర్మించారు. ఈ హైదరాబాద్‌కి సంబంధించి మూసి రివర్ అటు హిమాయత్ నగర్ కాన్స్‌టిట్యుయెన్సీకి ఒక వైపు మలక్‌పేట కాన్స్‌టిట్యుయెన్సీకి ఒక వైపు ఇంకా చూస్తే ఉప్పల్ వరకు ఉంది. మంత్రి గారి నియోజకవర్గం వరకు కూడా ఉంది. ఒక వైపు అక్రమ నిర్మాణాలు, మరొక వైపు ఈ మూసి రివర్ మధ్యలో 15, 20 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఒక కాలువ నిర్మాణం చేశారు. ఆ కాలువ నిర్మాణం వల్ల సాఫ్‌గా వెళ్లిపోయే వాటర్ వెళ్లకుండా విపరీతమైన ఇబ్బందులు వస్తున్నాయి. అందులో కోట్లాది రూపాయల అవకతవకలు ఆ నిర్మాణంలో జరిగాయని చెబుతున్నాను. దానికి తోడు ఆ నిర్మాణం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బంది కలిగింది. అక్కడ అక్రమ కట్టడాలు వచ్చాయి.

ఉ 10.30

వీటి అన్నిటి మీద దర్యాప్తు జరిపించి అక్కడ జరిగిన పనుల మీద దర్యాప్తు జరిపించి అక్కడ ఈ కార్యక్రమాల వల్ల జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయాలి. ఇది జరగడానికి బాధ్యులు ఎవరు? దీనికి సంబంధించి ఈ చర్య తీసుకుంది ఎవరు? దీని మీద గట్టి చర్యలు తీసుకోమని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు:- అధ్యక్షా, ఈ ప్రశ్న నలా మీద వేశారు. గౌరవ సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డిగారు మూసీనది గురించి మాట్లాడారు. వారు సెపరేట్‌గా దీని గురించి ప్రశ్న వేస్తే తప్పకుండా సమాధానం ఇస్తాను.

గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు చెప్పినట్లుగా ఇవన్నీ వెంటనే చేయడం జరిగింది. అయితే ఈ కాలువలకు సైడ్‌వాల్స్ కట్టడానికి దాదాపు 10.85 ఎకరాల భూమి కావాలి. ప్రభుత్వ భూములు కానీ, ప్రైవేటు భూములు కానీ కావాలి. దాదాపు 1100 పైన పర్మనెంట్ కన్‌స్ట్రక్షన్స్, 3, 4 అంతస్తుల బిల్డింగ్స్ ఉన్నాయి. అన్నీ కూడా పర్మనెంట్ కన్‌స్ట్రక్షన్స్. మామూలుగా నిర్మాణం చేసిన హట్స్ అయితే చేయవచ్చు. అందుచేత ఒకేసారి నలాకు రెండు వైపులా సైడ్‌వాల్స్ కట్టాలంటే ఇవన్నీ కూడా తొలగించవలసిన

అవసరం ఉంటుంది. తొలగించడం చాలా కష్టం. దాదాపు 1100 పైన ఇళ్లు రెండు పక్కలా ఉండడం జరిగింది. దాని కోసం ఆలోచన చేస్తున్నాము. ఖాళీగా ఉన్నటువంటి స్థలాల్లో సైడ్‌వాల్స్ కట్టడం ప్రారంభించాము. ఒకచోట డ్వాక్రా భవనం వద్ద సైడ్‌వాల్ నిర్మాణం చేయడం జరిగింది. తరువాత మళ్లీ కొన్ని చోట్ల ఎంక్రోచ్‌మెంట్ లేని చోట్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా క్లీనింగ్ చేయడానికి వారు కోరారు. క్లీన్ చేయడానికి 365 రోజులూ, 24 గంటలూ దుర్వాసన తొలగించడానికి ఎమ్.సి.హెచ్ వారు టెండర్స్ పిలిచారు. ఆ టెండర్స్ ఖరారు అయ్యాయి. వెంటనే 24 గంటలూ క్లీన్ చేసే కార్యక్రమం ప్రారంభం చేస్తాము. కట్టడాలు అన్నీ తొలగించడం సాధ్యం కాదు. ఇవన్నీ ఆలోచన చేస్తాము. రెవిన్యూ డిపార్టుమెంట్‌కు రాశాము. ఇవన్నీ తొలగించాలంటే రెవిన్యూ డిపార్ట్‌మెంట్ చేయాలి. ఈ కార్యక్రమం చేయడానికి చాలా టైమ్ పడుతుంది. క్లీన్లీనెస్ కోసం త్వరలోనే తప్పకుండా కార్యక్రమం చేపడతాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- ఆక్రమణలు ఇమీడియెట్‌గా తొలగించమని చెప్పడం లేదు. ఫర్దర్ ఎంక్రోచ్‌మెంట్ కాకుండా ప్రభుత్వం రిటైనింగ్ వాల్ కట్టడం కోసం చర్యలు చేపట్టాలి. ఇమిడియెట్‌గా తొలగించలేరని నేను కూడా ఒప్పుకుంటాను. ఫర్దర్ ఎంక్రోచ్‌మెంట్ ఉన్న కాలువలు మొత్తం కుంచించుకుపోతాయి. చిన్న వర్షాలు వస్తే మొత్తం వాటర్ రోడ్లమీదకు వస్తున్నది. బర్కత్‌పూర, అశోక్‌నగర్, హిమాయత్‌నగర్, అంబర్‌పేట, గోల్నాక ప్రాంతాలలో అపార్ట్‌మెంట్స్ వస్తున్నాయి. కాలువలు తగ్గిపోతున్నాయి. మంత్రి గారు చూసిన తరువాత పెద్ద, పెద్ద అపార్ట్‌మెంట్స్ వస్తున్నాయి. పెద్ద, పెద్ద కాలేజీలు కడుతున్నారు. షెడ్స్ వేస్తున్నారు. కాబట్టి ఉన్నటువంటి కాలువలను ఫర్దర్ ఎన్‌క్రోచ్‌మెంట్స్ కాకుండా ఏ రకమైన ప్రొటెక్షన్ తీసుకుంటారు?

శ్రీ కోనేరు రంగారావు:- కిషన్ రెడ్డి గారు, నేను ఇన్‌స్పెక్షన్ చేసిన తరువాత నాకు తెలిసిన సమాచారం ప్రకారం, ఇటీవల మా అధికారుల దగ్గర తీసుకున్న సమాచారం ప్రకారం ఇంతవరకు కొత్తగా ఎన్‌క్రోచ్‌మెంట్స్ లేవు. గతంలో ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఉన్నాయి. ఈ ఎన్‌క్రోచ్‌మెంట్స్ మళ్లీ కొత్తగా రావడానికి అంగీకరించడం లేదు. కొత్త ఎన్‌క్రోచ్‌మెంట్స్ ఏవీ కూడా ఎలౌ చేయవద్దని, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రాలేదు. ఇక నుంచీ కూడా రాకుండా చూస్తాము. ఖాళీగా ఉన్న చోట్ల సైడ్‌వాల్స్ కట్టడానికి చర్యలు తీసుకున్నాము.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు - వ్రాత పూర్వక సమాధానములు

(అనుబంధము - 1)

## జీరో అవర్

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, పునరావాస సహాయక మంత్రి గారిని కోరుతున్నాను. మనకు సునామీ ఏర్పడి ఇప్పటికి సరిగ్గా 69 రోజులు అయింది. ఈ 69 రోజులలో ప్రభుత్వం మొదట సహాయక చర్యలు ప్రకటించింది. కానీ వారికి సహాయం ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతోంది. సముద్ర మత్స్యకారులు బాధితులు ఈ మధ్య చాలా అసంతృప్తితో నెల్లూరు కలెక్టరేట్‌ను ముట్టడించారు. లాఠీ ఛార్జ్ జరిగింది. అయినా ఈ ప్రభుత్వ కదలికలలో మార్పు లేదు. ఇక్కడ ప్రభుత్వం గమనించవలసి ఉంది. ఎన్యూమరేషన్‌లో లోపాలు జరిగాయి. ఎన్యూమరేషన్ వెలుగు ద్వారా చేయించారు. రేషన్ కార్డులు ఉన్న వారికి, గుర్తింపు కార్డులు ఉన్న వారికి, ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని మాత్రం వెలుగు వారు ఎన్యూమరేట్ చేశారు. సునామీ వచ్చింది వీళ్లకోసమే కాదు కదా? సహాయక చర్యలు వీరికోసమే కాదు. అందరినీ నష్టంలో ముంచింది. ఈ మూడు లేకుండా ఉన్నటువంటి మత్స్యకారులు ఉన్నారు. వారిని ఎన్యూమరేట్ చేయలేదు. ప్రభుత్వం ఇచ్చే సహాయం వారికి చేరకుండా ఉండే పరిస్థితి ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం మళ్లీ ఒకసారి ఎన్యూమరేట్ చేయవలసిన అవసరం ఉంది అన్నది మాత్రం గుర్తించాలని మనవి చేస్తున్నాను.

ప్రధానమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సముద్ర మత్స్య కారులకు బోట్లు, వలలు, ఇంజన్లు, తెప్పలు ఉన్నాయి. ఇప్పటికీచెడిపోయిన బోట్లు, వలలు వారికి చేరలేదు. వారు పని చేసే పరిస్థితి లేదు. సముద్రంలో వేటకు వెళ్లి చేపలు పట్టే పరిస్థితి లేదు. వారి ఉపాధి కోల్పోయిన పరిస్థితి ఉంది. బోట్లు, వలలు వెంటనే సప్లయ్ చేయవలసిన అవసరం ఉంది. దానికి కూడా టెండర్స్ పిలిచారు. టెండర్ల వల్ల మార్కెట్లో దొరికే దాని కంటే ఎక్కువ ధర పెట్టి కొనుగోలు చేసే పరిస్థితి వస్తున్నది. ప్రభుత్వం దీనిని కూడా గమనించమని మధ్యదళారీలు లేకుండా వారికి బోట్లు, వలలు ఇవన్నీ సత్వరమే వారికి సరఫరా చేసే పరిస్థితి చూడవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం లక్ష రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు మొత్తం రెండు లక్షలు మృతుల కుటుంబాలకు ఎక్స్-గ్రేషియా ఇస్తాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది వారికి చేరింది. కానీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలు ఇంకా కొంతమంది మత్స్య కార్మికులకు చేరలేదు అని ఒక మాట విన్నాను. దానిని కూడా విచారణ చేసి అందరికీ వచ్చేట్లు చూడవలసిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని మనవి చేస్తున్నాను. ఇప్పటికే సర్వస్వం కోల్పోయి ఉన్నారు. అంతకు ముందు ఆప్కాబ్, బ్యాంక్స్, సి.ఎమ్.ఇ.పై నుంచి తీసుకున్న అప్పులు చెల్లించలేని పరిస్థితి ఉంది. కాబట్టి ఆ అప్పులు రద్దు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బాధిత కుటుంబాలలో చాలా మంది వితంతువులు ఉన్నారు. వృద్ధులు ఉన్నారు. వీరందరికీ కూడా రు.500 లు పెన్షన్ మంజూరు చేసినట్లయితే సముద్ర మత్స్యకారుల బాధలు కొంతైనా తీరతాయి. వారికి పెన్షన్ ఇప్పించే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. చాలా ప్రాంతాలలో మంచినీళ్లు లేవు. బాధితుల ప్రాంతాలలో మంచినీళ్లు అందే ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. రోడ్లు కూడా మరమత్తు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ మత్స్య కారులకు ప్రభుత్వం ప్రకటించిన సహాయక చర్యలు అన్నీ సత్వరమే చేయవలసిన అవసరం ఉంది. ఇప్పటికే వందలాది మంది హైదరాబాదుకు వచ్చి ఉన్నారు. వారి గోడు వినమని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు విధంగా చర్యలు తీసుకుంటాము.
ఉ.10.40

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఇది అనంతపురంలో వున్న శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మూసివేతకు సంబంధించిన అంశం . అత్యంత వెనుకబడిన కరువు ప్రాంతంలో వున్న ఈ యూనివర్సిటీలో రెండు రోజుల క్రితం ఇరువురు విద్యార్థుల మధ్య జరిగిన చిన్న ఘర్షణను ఆధారంగా చేసుకొని ఆ యూనివర్సిటీ పాలకపక్షం యూనివర్సిటీని మూసివేయాలనే నిర్ణయం తీసుకోవడం, పది గంటల టైమ్ యిచ్చి, ఉదయం ఏడు గంటలకల్లా హాస్టల్‌ను వెకేట్ చేయాలని చెప్పడం , తరగతులను నిరవధికంగా నిర్వహించము అని చెప్పడం ఎంతో బాధాకరమైన విషయం . ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏ యూనివర్సిటీలో కూడా ఒక చిన్న సంఘటన తరువాత ఇటువంటి తీవ్ర నిర్ణయాలు తీసుకున్న దాఖలాలు నాకు తెలియవు. ఎందరో పేద, దళిత విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీ యిది. ఇక్కడ రాజకీయాలకు తావు లేదు. ముఖ్యంగా వాళ్లకు ఫిజిక్స్ ప్రాక్టికల్స్ వారంలోపల మొదలుకాబోతున్నాయి. పరీక్షలు కూడా మొదలుకాబోతున్నాయి. ప్రభుత్వం గ్రూప్- వన్, గ్రూప్-టు ఎగ్జామ్స్ కూడా కాల్‌ఫర్ చేసింది. దానికోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్థులు కూడా వారిలో వున్నారు. పాలకపక్షం వారు ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయాన్ని విద్యార్థిసంఘాలు ఖండిస్తున్నాయి. శాసనసభ వైపు కూడా వారు ఆశగా చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని ఆయొక్క యూనివర్సిటీని వెంటనే రిఓపెన్ చేయించవలసిందిగా కోరుతున్నాను. అక్కడ యూనివర్సిటీలో శాంతిభద్రతల సమస్య లేదు. జిల్లాలో శాంతిభద్రతల సమస్య రాజకీయ కారణాల వల్ల ఏర్పడి వుండవచ్చు . ఉన్నత విద్యాశాఖ మంత్రిగారి దృష్టికి పర్సనల్‌గా తీసుకుపోదామంటే గత రెండు రోజులుగా వారు సభలో లేరు. విధిలేని పరిస్థితుల్లో సమస్యను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఒక ఉన్నత అధికారిని అక్కడికి పంపి జోక్యం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము. చర్యల కొరకు సంబంధిత మంత్రిగారికి వెంటనే పంపుతాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ): అధ్యక్షా, ఇది నల్గొండ జిల్లా మొత్తానికి సంబంధించిన త్రాగునీటి సమస్య. అక్కడ త్రాగునీటి సమస్య తీవ్రంగా వుంది. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గానికి చెందిన అనేక ప్రాంతాల్లో త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా వుంది. నియోజకవర్గ హెడ్‌క్వార్టర్స్ అయిన దేవరకొండ పట్టణంలో త్రాగునీటి సమస్య తీర్చడం కోసం సెక్రటేరియట్ చుట్టు నెలరోజులు తిరిగి కొన్ని నిధులు సమకూర్చినప్పటికి, అక్కడి చెరువుల్లో, కుంటల్లో నీరు లేకపోవడం వల్ల గ్రౌండ్ వాటర్ లేకపోవడం వల్ల నీటి సమస్య తీవ్రంగా వుంది. నల్గొండ జిల్లాలోని ఎ. మాధవరెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి మోటర్స్ రన్ చేయడం ద్వారా ఆ జిల్లాలోని 93 చెరువులను నింపడం ద్వారా త్రాగునీటి సమస్యను పరిష్కరించవచ్చు. ఆవిధంగా చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖ మంత్రిగారికి పంపించి చర్యలు తీసుకుంటాము.

Mohd. Muqtada Khan

جناب محمد مقتداء خان ۔ محترم اسپیکر صاحب شہر حیدرآباد میں مختلف مقامات پر سرکاری آراضی پر ناجائز قبضوں کے سلسلہ میں ہماری پارٹی مسلسل حکومت کو توجہہ دلارہی ہے ۔ لیکن ایسا محسوس ہورہا ہیکہ حکومت کے کان پر جوں تک نہیں رینگ رہی ہے ۔ شہر میں بسنے والے غریب عوام کو مکانات نہیں ہیں وہ جھونپڑی اور کچے مکانات میں زندگی بسر کرنے پر مجبور ہیں ۔ مکانات کی تعمیر کیلئے سرکاری آراضی کی نشاندہی کی گئی لیکن اس پر حکومت کوئی توجہہ نہیں دے رہی ہے۔ جس کی وجہہ سے اِن آراضیات پر مافیا گروپس کے قبضے ہو رہے ہیں۔ میرے حلقہ کاروان میں ابراہیم باغ جہاں پر گورنمنٹ کی زمین ہے اُس پر ناجائز قبضہ ہورہے ہیں۔ میں کلکٹر حیدرآباد کو اِس زمین کا دورہ بھی کروایا تھا ۔ کلکٹر حیدرآباد نے اس بات کا تیقن دیا کے وہ اس زمین پر ناجائز قبضہ نہیں ہونے دینگے لیکن تیقن دینے کے باوجود بھی ناجائز قبضے ہو رہے ہیں ۔ غریب لوگوں کے لئے مکانات نہیں ہیں ۔ حکومت اس زمین کی حفاظت نہیں کررہی ہے۔ اس سے پہلے بھی کلکٹر کے علم میں لایا گیا تھا کہ غریب لوگ مکانات سے محروم ہو رہے ہیں اور سرکاری زمینات پر ناجائز قبضے ہورہے ہیں۔ گذشتہ سیشن میں چیف منسٹر صاحب کے ساتھ مختلف اضلاع سے تعلق رکھنے والے اراکین کی میٹنگس ہوئے تھے ۔ اُس وقت میں نے اس مسئلہ کو اٹھایا تھا ۔ میں چیف منسٹر صاحب سے مطالبہ کرتا ہوں کہ اس طرح کی میٹنگ پھر ایک بار میٹنگ طلب کیاجائے ۔ شہر حیدرآباد کے اراکین اسمبلی کے ساتھ ایک میٹنگ طلب کی جائے جسمیں اس مسئلہ کو اٹھانے کا موقع ملے گا ۔

جناب محمد علی شبیر ۔ معزز رکن نے جو تجاویز رکھے ہیں اُس کو میں نوٹ کرلیا ہوں اور اس پر کاروائی کی جائے گی۔

---

శ్రీ పి. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్): అధ్యక్షా, అధ్యక్షా, ఇది సహకార శాఖ మంత్రిగారికి సంబంధించిన అంశం . గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తున్న పరిస్థితుల్లో సహకార బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్న రైతుల ముక్కు పిండి వారికి సంబంధించిన భూములు, ట్రాక్టర్స్ ఆక్షన్ చేయడం ద్వారా డబ్బు వసూలు చేస్తున్నారు. వన్ టైమ్

సెటిల్‌మెంట్ కాలపరిమితిని పొడిగించి, రైతులు సొమ్ము యిన్‌స్టాల్‌మెంట్స్ ద్వారా చెల్లించడానికి 2006 సంవత్సరం దాకా టైమ్ పొడిగించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: నోట్ చేసుకున్నాను. తగు చర్యలు చేపడతాము.

శ్రీమతి డి. కె. అరుణ: అధ్యక్షా, ఈ ప్రశ్న గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారికి సంబంధించింది. గ్రామాల్లో తీవ్ర మంచినీటి ఎద్దడి వుంది. త్రాగునీటి బోర్స్ ఎండడమే కాకుండా, క్రొత్తగా త్రాగు నీటి బోర్స్ వేసినా నీరు పడడం లేదు. గ్రామాలలోని ప్రైవేట్ బోర్స్‌ను లీజుకు తీసుకోవలసిందిగా చెబుతున్నారు. ప్రభుత్వం ప్రైవేట్ బోర్‌కు పర్ మంత్ రు. 1500గా నిర్ణయించింది. తమ పంట నష్టం చేసుకొని ఆ ప్రైస్‌కు లీజ్‌కు యివ్వడానికి ప్రైవేట్ బోర్స్ వారు ముందుకు రావడం లేదు. తీవ్ర మంచినీటి ఎద్దడిని ఎదుర్కోవడం కోసం , రేట్ పెంచితే ప్రైవేట్ బోర్స్ వారు ముందుకువచ్చే అవకాశం వున్నందున, రేటు పెంచవలసిందిగా కోరుతున్నాను. ఈ రకంగా గ్రామాలలోని త్రాగునీటి ఎద్దడిని తీర్చవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్:అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది ప్రభుత్వ దృష్టిలో వుంది. ప్రైవేట్ బోర్స్‌ను టేకప్ చేసే విషయంలో జిల్లా కలెక్టర్స్‌తో మాట్లాడి వారికి అనుగుణమైన నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ పాడి సమాఖ్య చాలా సంవత్సరాలుగా మన రాష్ట్రంలో పేరు పొందింది. అనేక రకాల పాల ఉత్పత్తులను ఈసమాఖ్య ద్వారా ఉత్పత్తి చేస్తున్నాము. ఆ ఉత్పత్తులను మనం 'విజయ' బ్రాండ్ పేరుతో మార్కెట్ చేస్తున్నాము. కానీ ఈ సంవత్సరం జనవరి నుండి మనం విజయ బ్రాండ్ పేరిట వున్న సుమారు రు. 800 కోట్ల ఆస్థులను రక్షించడానికి ప్రయత్నం చేస్తూ మరొక వైపు రంగారెడ్డి, నల్గొండ జిల్లాలలో విజయ బ్రాండ్‌కు సంబంధించిన పాల ఉత్పత్తుల మార్కెటింగ్‌ను నిలిపివేశాము.

ఉ.10.50

మరొక దిక్కు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో విజయ బ్రాండ్‌కు సంబంధించిన పాల ఉత్పత్తుల మార్కెటింగ్‌ను ఆపేశారు ప్రభుత్వానికి తెలియకుండా. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనుమతి లేకుండా, ఎపి డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్ అనుమతి లేకుండా ఈ రెండు జిల్లాల్లో మదర్ డెయిరీ పేరు మీద పాల ఉత్పత్తులను మార్కెటింగ్ చేస్తున్నారు. దీనికి ప్రభుత్వం కూడా ప్రొటెస్టు చేసినప్పటికీ, ఆ సమాఖ్య ప్రభుత్వాన్ని ఏ మాత్రం ఖాతరు చేయడం లేదు. మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రిన్సిపల్ సెక్రటరీ కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసినప్పటికీ, ఖాతరు చేయడం లేదు. ఒకవైపు చిత్తూరు జిల్లాలోని డెయిరీ నష్టాల్లో నడుస్తున్నదని ఈ ప్రభుత్వం అంటున్నది. మరోవైపు సుమారు 875 కోట్ల రూ.లు ఆస్థులు ఉన్న డెయిరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌ను కాపాడుకోలేకపోతున్నది. కాబట్టి వెంటనే మదర్ డెయిరీ విషయంలో ఇంటర్‌వీన్ అయి, ఆంధ్రప్రదేశ్ పాడీ పరిశ్రమ సమాఖ్యను రక్షించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి.సూర్యారావు : గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నారాయణరావు పటేల్ (ముథోల్ ): అధ్యక్షా, మీ ద్వారా తెలంగాణా ఎన్.జి.ఓ.ల ఇండ్ల స్థలాల సమస్యను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. హైదరాబాద్ జంట నగరాల్లో పనిచేసే ఉద్యోగస్థులకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే సదుద్దేశ్యంతో 30 సంవత్సరాల కిందట వనస్థలిపురం, కుకట్‌పల్లి ప్రాంతాల్లో స్థలాలు కేటాయించి ఇళ్లు కట్టించి ఇచ్చారు. వనస్థలిపురంలో 4500 ఇళ్లు, కుకట్‌పల్లిలో 5 వేల ఇళ్లు కట్టించి ఇస్తే, ఇందులో తెలంగాణా ప్రాంతానికి చెందిన 300 మంది ఉద్యోగస్థులకు మాత్రమే కేటాయించడం జరిగింది. అంతేకాకుండా, మలక్‌పేట, ఎర్రగడ్డ, , పాటిగడ్డ ప్రాంతాల్లో క్వార్టర్లు ఉన్నాయి. వీటిని

కేటాయించడంలో కూడా తెలంగాణ ఉద్యోగస్థులకు అన్యాయం జరిగింది.  అంటే తెలంగాణా ప్రాంత ఉద్యోగస్థులకు ఇళ్లు అక్కర్లేదా?  క్వార్టర్లు, స్వంత ఇళ్లు లేక వారంతా ఇరుకైన ఇళ్లల్లో ఉంటున్నారు.   జంటనగరాల ఉద్యోగస్థులందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం గచ్చిబౌలి వద్ద  425 ఎకరాలను కేటాయించాలని అనుకుంటున్నది. అందుకు సంతోషం. ఇప్పటికే తెలంగాణ ప్రాంత ఉద్యోగస్థులకు జరిగిన అన్యాయాన్ని పూడ్చడానికి గాను  ఈ 425 ఎకరాలను పూర్తిగా  తెలంగాణా ప్రాంత ఉద్యోగస్థులకే కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ : అధ్యక్షా, పటేల్‌గారు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను, తగు చర్య తీసుకుంటాను.

శ్రీమతి ఎన్. నీలావతి (గుత్తి) : అధ్యక్షా, గుంతకల్లు మున్సిపాల్టీ పరిధిలో ఉన్న ఎస్.కె.పి. జూనియర్ కళాశాలకు స్వంత భవనం ఏర్పాటు గురించి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.  ఈ జూ.కాలేజ్ 1965 కు ముందు ప్రారంభించబడింది.  అప్పట్లో డిస్ట్రిక్ట్ మార్కెట్ యార్డులో ఉన్న ఖాళీ భవనంలో దీనిని ప్రారంభించారు. తరువాత 1968లో ఇదే భవనంలో డిగ్రీ కాలేజీ కూడా ప్రారంభించారు.  అయితే 1984లో డిగ్రీ కాలేజీకి ప్రత్యేకంగా ఒక స్వంత భవనాన్ని  నిర్మించి, అందులోకి షిఫ్ట్ చేశారు.  అదే విధంగా అదే భవనంలోకి ఈ జూ.కాలేజ్‌ను కూడా టెంపరరీగా రన్ చేయడానికి పర్మిషన్ దొరికింది. ఆ రోజు నుండి ఈ జూ.కాలేజ్‌కు ఒక స్వంత భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన ప్రభుత్వ దృష్టిలో ఉంది.  జిల్లా పరిషత్ పరిధిలో ఉన్న ఎస్‌జెపి హైస్కూల్ ఆవరణలో 30 ఎకరాల ఖాళీ  స్థలంలో నిర్మించాలని ఎప్పటి నుండో ప్రభుత్వం అనుకుంటున్నప్పటికీ, ఇంతవరకు నిర్మించలేదు.  దాంతో విద్యార్థులు ఆందోళనలు చేశారు, రిలే నిరాహార దీక్షలు చేపట్టారు.  మొన్న కూడా రిలే నిరాహార దీక్షలు చేపడితే, మేమందరం ముఖ్యమంత్రిగారిని కలవడం జరిగింది. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం స్పందించి, ఈ ప్రభుత్వం అయినా మా విద్యార్థులకు తగు న్యాయం చేయాలని కోరుతూ, జూ.కాలేజ్‌కి ఒక స్వంత భవనాన్ని మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు : గౌరవ సభ్యురాలు ఒక రిప్రజెంటేషన్‌ను పంపిస్తే, దానిని తప్పకుండా పరిశీలిస్తాను. కొంత డబ్బు కూడా కేటాయిస్తామని తమరి ద్వారా తెలియచేసుకుంటున్నాను.

(మాకు కూడా అటువంటి హామీలు ఇవ్వండి అని అంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు అన్నారు )

శ్రీమతి  ఎస్. స్వర్ణ సుధాకర్  (అమరచింత):  అధ్యక్షా, అమరచింత నియోజకవర్గంలోని పంచలింగాల గ్రామంలో జనవరి 28వ తేది రాత్రి  ఈదురుగాలులతో పెద్ద పెద్ద వడగండ్లతో భారీ వర్షం కురవడం వల్ల భారీఎత్తున ఆస్థనష్టంతోపాటు, చాలా  ఇళ్లు పూర్తిగా నాశనం అయిపోయాయి.  దానికి మన ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి నష్టపరిహారం ప్రకటించారు.  ఆ గ్రామ ప్రజల తరపున నేను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.  అయితే మరోవైపు వేల ఎకరాల్లో జొన్న పంట  కూడా పూర్తిగా నష్టమయింది.  దానికి నష్టపరిహారం ప్రకటించలేదు.  కాబట్టి సంబంధిత మంత్రిగారు వెంటనే స్పందించి, నష్టపరిహారం ప్రకటించి, చెల్లించాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌ.సభ్యురాలు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. పరిశీలిస్తాను.

ఉ.11.00

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం ముఖ్యమంత్రిగారికి సంబంధించింది. గత నెల 20,21 తేదీల్లో నా నియోజకవర్గంలో జరిగిన ఒక యాక్సిడెంట్‌లో ఏడుగురు చనిపోయారు, 42 మంది గాయపడ్డారు. వారికి నష్టపరిహారం ఇంతవరకు ప్రకటించలేదు.........

మిస్టర్ స్పీకర్ : రిప్రజెంటేషన్ పంపండి.

(సంబంధిత కాగితాలను గౌ.సభ్యులు, గౌ.సభాపతికి పంపారు )

## 2005-06 సం.పు ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం. **XVIII** | **(18)** | – | గృహ నిర్మాణం |
| అభ్యర్థన నెం. **XXII** | **(22)** | – | గిరిజన సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXV** | **(25)** | – | మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXIV** | **(24)** | – | అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXI** | **(21)** | – | సాంఘిక సంక్షేమం |
| అభ్యర్థన నెం. **XXIII** | **(23)** | – | వెనుకబడిన తరగతుల సంక్షేమం |

(ప్రతిపాదించబడినవి)

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR SOCIAL WELFARE (SRI D.S.REDYA NAIK) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.724,70,39,000/- under Demand No.XVIII (18) - Housing".

"That the Government be granted a sum not exceeding Rs.634,80,45,000/- under Demand No.XXII (22) - Tribal Welfare".

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR MINES AND GEOLOGY (SMT.P.SABITA INDRA REDDY) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.561,81,42,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare".

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR MINORITY WELFARE AND FISHERIES (MOHD. FAREEDUDDIN): Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 49,12,21,000/- under Demand No.XXIV (24) - Minority Welfare".

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR SOCIAL WELFARE (SRI D.S.REDYA NAIK) : Speaker Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1016,16,66,000/- under Demand No.XXI (21) - Social Welfare".

ON BEHALF OF THE CHIEF MINISTER, MINISTER FOR BACKWARD CLASSES WELFARE (CAPT.V. LAXMIKANTHA RAO)

"That the Government be granted a sum not exceeding Rs.300,78,81,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare".

MR.SPEAKER: Demands moved. Cut Motion Nos. 99 to 298 are deemed to have been moved. Now Tea Break for 15 Minutes.

(Then the House adjourned for a Tea Break at 11.01 a.m. )

**( టీ విరామానంతరం సమావేశం తిరిగి ఉ . 11 . 30 లకు ప్రారంభమయింది )**

**★ ( శ్రీ నర్సిరెడ్డి గారు అధ్యక్షస్థానంలో వున్నారు )**

ఛైర్మన్ ః కిషన్ రెడ్డిగారూ మాట్లాడండి .

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఈ రోజు శుక్రవారం . ఇంతకుముందే చెప్పాను . ఇప్పటికి రెండు, మూడు వారాలు పోయాయి . కనీసం ఇప్పుడయినా అనధికార తీర్మానానికి ఏర్పాటు చేయండి . 10 నిముషాల కంటే ఎక్కువ పట్టదు .

MR. SPEAKER : Yes, Now I will ask the Members to move Non-Official Resolutions posted for the day.

## అనధికార తీర్మానములు

### 1. రాష్ట్రంలో గ్రామీణ, పట్టణ ప్రాంత ప్రజలందరికి సురక్షిత మంచినీటి సరఫరా గురించి

శ్రీమతి ఎ శ్రీదేవి (ఆసిఫాబాద్): అధ్యక్షా, with your permission, I beg to move that "ఈ ఏడాది వేసవి తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి . వర్షాలు లేక వాటర్ లెవెల్ దిగిపోయి భూగర్భ జలాలు ఎండి పోయాయి . రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ మరియు పట్టణవాసులు త్రాగే నీటి కోసం ...

**"This House recommends to the government to supply safe drinking water to all the people both in rural and urban areas in the State."**

### 2. అసంఘటిత రంగంలో కార్మికుల పని పరిస్థితులను క్రమబద్ధీకరిస్తూ, వారి సంక్షేమానికి సమగ్రమైన శాసనాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది.

శ్రీ జె రంగారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సమస్య . అసంఘటిత రంగ కార్మికుల పరిస్థితుల క్రమబద్ధీకరించుతూ, వారి సంక్షేమానికి సక్రమమైన శాసనాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫాంసు చేస్తున్నది . అసంఘటిత రంగంలో రాష్ట్రవ్యాప్తంగా 1 కోటి 50 లక్షల మంది కార్మికులు రకరకాలుగా పనులు చేస్తూ, చాలా నికృష్టమైన జీవితం అనుభవించడం జరుగుతున్నది . వారికి ఎలాంటి చట్టబద్ధమైన విధానం లేదు . అందుకని ఈ విషయంలో సమగ్రమైన చట్టం తీసుకుని రావాలని అనేక సంవత్సరాల నుండి ఈ శాసనసభలో ప్రస్తావించాము . చాలా పెద్ద సంఖ్యలో ఉన్న ఈ కార్మికుల సమస్యలపైన ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి . వారి పి . ఎఫ్, ఇఎస్ ఐ లాంటి సౌకర్యాలు లేవు .

ఛైర్మన్ : మీకు మూవ్ చేయడానికి మాత్రమే పర్మిషన్ ఇచ్చాను . డిస్కషన్‌కు కాదు .

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మేము రికార్డుకు పోవాలని చెబుతున్నాము . ఎప్పుడు వస్తాయో ఏమిటో తెలియదు . మమూలు బిజినెస్ రావడంలేదు . ఇది వచ్చే స్కోప్ ఎక్కడ ఉంది ?

### 3. దక్షిణ భారతదేశ ప్రజల సౌకర్యార్థం హైదరాబాదులో సుప్రీం కోర్టు బెంచ్‌ను ఏర్పాటు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేటందుకు భారత ప్రభుత్వం చర్యలు తీసుకునేటట్లు చూచుట గురించి.

Sir, with your permission, on behalf of G. Sayanna, I beg to move :

**" This House recommends to the Government to take-up effective steps vigorously with the Government of India and ensure that a Supreme Court Bench be established at Hyderabad for the convenience of the people of South India, which is a long awaited cherish of people of Andhra Pradesh."**

## 4. రాష్ట్రంలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు నకిలీ విత్తనాల/పురుగు మందులు/ఎరువుల అమ్మకాలను అరికట్టడం గురించి.

శ్రీ ఇ. దయాకర రావు (వర్ధన్నపేట) : అధ్యక్షా, మీ అనుమతితో ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాను . రాష్ట్రంలో రైతుల ప్రయోజనాలు పరిరక్షించడానికి , నకిలీ విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు, అరికట్టాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది . నకిలీ విత్తనాల వలన రాష్ట్రంలోని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు . ఉదాహరణకు వరంగల్ జిల్లాలో 50 వేల ఎకరాల వరకు పత్తి విత్తనాలు వేసి రైతులు చాలా ఇబ్బంది పడ్డారు . చెట్లు వచ్చాయి, కానీ పూత, పిందె వేయలేదు . ఇది రాష్ట్రం మొత్తంగా .. situation is like this.

## 5. రాష్ట్రంలో పని హక్కును కట్టుదిట్టంగా అమలు చెయ్యడం గురించి

శ్రీ వి . నరేందర్ రెడ్డి (మహబూబాబాద్) : స్పీకర్ సర్, తమ అనుమతితో ప్రవేశ పెడుతున్న అనధికార తీర్మానంలో ముఖ్యంగా రాష్ట్రంలో పని హక్కు కట్టుదిట్టంగా అమలుచేయాలని ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది . పనిలేక గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయ్యే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది . రాష్ట్రం నుండి బయటి రాష్ట్రాలకు కూలీలుగా గ్రామీణ ప్రాంతాల నుండి వలస పోతున్నారు . గ్రామీణ ప్రాంతాలలో ఉన్న కూలీలకు పనికల్పించే విధంగా సభ సిఫారసు చేయాలని కోరుతున్నాను .

## లఘుచర్చ

## వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధరల గురించి (కొనసాగింపు)

శ్రీ జి కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర విషయంలో జరుగుతున్న ఈ చర్చలో ఈ రోజయినా మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు హృదయాపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

ఛైర్మన్ : హృదయాపూర్వకమైన ధన్యవాదాలు బాగుంది గానీ 1 . 30 లోపల జవాబు చెప్పించుకోవాలి . లేటు చేస్తే మీరంతా బాధ పడతారు .

శ్రీ జి . కిషన్ రెడ్డి : వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతుధర లేక రైతాంగం అనేక రకాలైన ఇబ్బందులకు గురౌతున్నారు . రైతులు పండించే కూరగాయలు గాని, ఆహారధాన్యాలు గానీ వాణిజ్యపంటలు గానీ గిట్టుబాటుధర లభించక ఈ రోజు రైతులు తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారు . మంత్రి రఘువీరా రెడ్డిగారే చెప్పారు వ్యసాయం ఒక జూదం అయిందని . వాస్తవంగా జూదంగానే మారింది . ఒకవైపు నకిలీ , విత్తనాలు, కల్తీ ఎరువులు ఇటీవల కాలంలో తగ్గిన

పరపతి సౌకర్యం, అడుగంటిన భూగర్భ జలాలు , కా లువల క్రింద నీరు సకాలంలో రాకపోవడం గాడితప్పిన క్రిమి సంహారక మందులు, ప్రతిదీ రైతుకు సమస్యగా మారింది కాబట్టి వ్యవసాయం జూదంగా మారిందనే విషయం తమద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . వీటిని అధిగమించి ఆరుగాలం రైతు ,తను, తన కుటుంబం మొత్తం కష్టపడుతూ, పండించిన పంట కొనే పరిస్థితి లేదు . రైతు విత్తనం వేయడం దగ్గర నుండి మొదలుపెడితే, తన కుటుంబం అంతా కష్టపడి .....

( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

ఉ.11.40

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, రైతులు అనేక రకాలైన ఇబ్బందులు పడి, కష్టపడి, పంట పండిస్తే, పంట చేతికి వచ్చిన తరువాత దానిని ఏమీ చేయలేని దిక్కుతోచని పరిస్థితులలో వున్నారు. రైతు తాను ఉత్పత్తి చేస్తున్న పంటలను ఈ రోజు మార్కెట్‌కు తరలిస్తే, దళారీల మాయాజాలంలో దిమ్మెరపోయి లబోదిబోమంటున్నారు. ప్రత్తి, పసుపు, పొగాకు, మిర్చి, చెరకు లాంటి వాణిజ్య పంటలు పండించిన రైతులు చాలా దయనీయమైన పరిస్థితులలో వున్నారు. గిట్టుబాటు ధరలు లేక గుర్రాన్ని గుగ్గిళ్లకు అమ్ముకున్నట్లుగా రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవలసిన పరిస్థితి ఏర్పడింది.

రై తులు పెట్టిన పెట్టుబడికీ, దానికి మార్కెట్‌లో వస్తున్న మద్దతు ధరకూ ఏ రకమైన పొంతనా లేదు. రైతుల కుటుంబ సభ్యులు, రైతులు చేసే శ్రమకు తగిన ఫలితం కనిపించడం లేదు. ఈ వ్యవస్థలో రైతు కుటుంబం, రైతు కూలీల కుటుంబాలు పూర్తిగా అంకితమైపోయి, వ్యవసాయం కోసం పనిచేస్తుంటే ఈ రోజు గిట్టుబాటు ధర లేక వారు చేసిన శ్రమ దోపిడి జరుగుతోంది. ఈ విషయాన్ని గురించి చాలా సీరియస్‌గా ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది. ఈ పరిస్థితులలో మన రాష్ట్రంలో ప్రభుత్వ స్పందన నామమాత్రంగా వుంది. మార్కెట్‌లో రైతుల ఉత్పత్తులకు లభించే గిట్టుబాటు ధరలో విషయంలో కాని, మార్కెట్ల విషయంలో కాని, మన రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వుండి, అన్నిటినీ మార్కెట్‌యార్డ్ దయాదాక్షిణ్యాలకే ఒదిలేసింది కాని ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని నేను చాలా ఆందోళన వ్యక్తం చేస్తున్నాను.

అనేక జిల్లాలలో రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకు రాకముందే దళారీలు కళ్లంలోకి వెళ్లి, సరియైన కొలతలు లేకుండా, తూనిక లేకుండా ఆ పంటలను తీసుకుపోతున్నారు. ఆ రకమైన పరిస్థితి వుంది. ప్రత్తి పంటకు సంబంధించి సి.సి.ఐ. వారు పూర్తిగా వైఫల్యం చెందారు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిన తరువాత కూడా సి.సి.ఐ. చాలా రకాలుగా రైతులను కష్టాలకు, నష్టాలకూ గురి చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం రు.2010 మద్దతుధర ప్రకటిస్తే, సి.సి.ఐ., వారు రు.1800, 1900 లకు మాత్రమే దానిని కొనుగోలు చేసి, వారు పూర్తి ధరను క్లెయిమ్ చేసుకోవడం జరుగుతోంది. లాభం వస్తే మీరు తీసుకోండని ప్రభుత్వం వారికి చెబితే, వారు మాత్రం తక్కువ ధరకు కొని, మద్దతు ధర చెల్లించినట్లుగా చూపి, రైతులకు నష్టం చేసే పరిస్థితి వస్తోంది. వారు రైతులను మోసం చేస్తున్నారు.

సి.సి.ఐ. అధికారులు, మార్కెట్ యార్డ్ అధికారులు, అగ్రికల్చర్ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, అంతా కుమ్మక్కై, వారికి లంచాలు ఇచ్చి, తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. అదే విధంగా ప్రత్తి గింజలు మహారాష్ట్రలో చూస్తే 1800 వుంటే మన రాష్ట్రంలో కేవలం రు.400 వుంది. మహారాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి కనీస ధర వచ్చే విధంగా కృషి చేస్తుంటే మన ప్రభుత్వం మాత్రం వైఫల్యం చెందుతున్నది. మిర్చి సన్న కాయలు మార్కెట్‌లో రు.1500 నుంచి రు.2000 వరకూ పలుకుతోంటే, గత సంవత్సరం ఇదే సీజన్‌లో రు.2350 నుంచి రు.2750 వరకూ కొనుగోలు చేయడం జరిగింది. రైతులు

మద్దతు ధర విషయంలో అనేకమైన ఇబ్బందులను పడుతున్నారు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లుగా రైతుల పరిస్థితి వుంది.

రైతాంగం విషయంలో మనం చిత్తశుద్ధితో ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ రోజు ధాన్యం అమ్మబోతే మార్కెట్‌లో ధర వుండదు. కాని బియ్యం కొందామంటే రేటు ఎక్కువుంటుంది. చెరకు పంటకు రైతుకు ధర రాదు, మార్కెట్‌లో చక్కెరను మనం కొనలేము. మొక్కజొన్న పంట ధర చాలా తక్కువగా వుంటుంది కాని షాపులలో పాప్‌కార్న్ ధర తగ్గదు. వేరుశనగ, పొద్దుతిరుగుడు పంటలకు కనీస మద్దతు ధర రైతులకు లభించదు. కాని వినియోగదారులు మంచినూనె కొందామంటే మార్కెట్‌లో ధరలు తగ్గవు. ప్రత్తి విషయంలో పండించిన రైతుకు ఎప్పుడూ నష్టమే కాని మార్కెట్‌లో బట్టలకు ధరలు చాలా ఎక్కువ.

మార్కెట్ యార్డ్‌లో మిర్చిని కొనుగోలు చేసే పరిస్థితి లేదు. రైతులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా తమ పంటలను కాల్చేసిన విషయం మనకు తెలుసు. కాని మార్కెట్‌లో మిర్చి ధరలు తగ్గడం లేదు. పసుపుకూ అదే పరిస్థితి వుంది. రైతుకూ వినియోగదారుడికీ మధ్య ప్లాస్టిక్ ప్యాకేజ్ సిస్టమ్ అడ్డంగా వుంది. మధ్య దళారీలు రైతుల దగ్గర నుంచి వ్యవసాయోత్పత్తులను కొని, ప్లాస్టిక్ ప్యాకేజ్‌ను తీసుకొచ్చి సూపర్‌మార్కెట్‌లలో ధరలను విపరీతంగా పెంచి అమ్ముతున్నారు. మధ్య దళారీలు వినియోగదారులను మోసం చేస్తూంటే, ప్రభుత్వం మాత్రం ఏమీ చెయలేని నిస్సహాయ పరిస్థితులలో వుండిపోయిది.

70 శాతం మంది గ్రామీణ ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వుంటే, రైతాంగాన్ని ఆదుకునే పరిస్థితులలో ప్రభుత్వం మాత్రం లేదని మీకు మనవి చేస్తున్నాను. రైతుకూ వినియోగదారునికీ మధ్య వున్న దళారీ వ్యవస్థను ఎంతవరకూ తీసివేయలేమో, అంత వరకూ రైతు దోపిడీ చేయబడుతూనే వుంటాడు, వినియోగదారుడు కూడా దోపిడీ చేయబడుతూనే వుంటాడు. ఈ రోజు రాష్ట్రంలో రెవిన్యూ, మార్కెటింగ్, వ్యవసాయం, సి.సి.ఐ. – ఈ నాలుగు శాఖల మధ్యా సమన్వయం లోపించింది. ఈ శాఖల మధ్యన సమన్వయం వుండవలసిన అవసరం ఎంతైనా వుంది.

అదే విధంగా ఈ రోజున వ్యవసాయం చాలా నష్టదాయకమైపోయింది, రైతు జీవితం కష్టభూయిష్టమై పోయింది. గ్రామీణ జీవితం చాలా దుర్భరమైన పరిస్థితులలో వుంది. అధ్యక్షా, మనం ప్రాజక్ట్‌లు కడుతున్నాము. నిజంగా ప్రాజక్ట్‌లను కట్టవలసిన అవసరం ఎంతైనా వుంది. గుంటూరు జిల్లాలో కాని, కృష్ణా జిల్లాలో కాని, ప్రాజక్ట్‌ల క్రింద భూములు గల రైతులు తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేక, కల్తీ విత్తనాలను అరికట్టలేని పరిస్థితులలో రైతులు అల్లాడుతుంటే, ఎన్ని ప్రాజక్టులు కట్టినా, ఎన్ని పంటలు పండించినా ఫలితం లేదు. రైతులు మరణ శయ్యపై శవమై పడి వున్నపుడు, మన ప్రణాళికలు కాని, ప్రాజక్ట్‌లు కాని, మన బడ్జెట్‌లు కాని రైతులను ఆదుకునే పరిస్థితులలో లేనపుడు మనం వారి స్థితిగతుల గురించి చాలా తీవ్రంగా ఆలోచన చేయవలసిన అవసరం వుందని నేను ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

వ్యవసాయానికి సంబంధించిన శాఖలన్నింటినీ ఒకే గొడుగు క్రిందకు తీసుకురావలసిన అవసరం వుంది. గిట్టుబాటు ధరల కోసం రైతులు రోడ్డెక్కవలసిన పరిస్థితి వచ్చింది. గుంటూరు జిల్లాలో రైతులు మిర్చిని తగలబెడుతున్నారు, వరంగల్ జిల్లాలో తగలబెడుతున్నారు. మార్కెటింగ్ శాఖకు మంత్రి లేరు. మార్కెటింగ్ శాఖను గౌరవనీయులైన రఘువీరారెడ్డిగారు చూస్తున్నారో, దివాకర రెడ్డిగారు చూస్తున్నారో ముఖ్యమంత్రి గారికే తెలియాలి. నష్టం భయంతో మిర్చి కొనుగోలుకు మార్క్‌ఫెడ్ ముందుకు రావడం లేదు.

గతంలో కూడా ఈ రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులకు సంబంధించి అనేకమైన ఇబ్బందులు వచ్చినపుడు కేంద్ర ప్రభుత్వం మీద తీవ్రమైన వత్తిడిని తెచ్చాము. మా పార్టీ అధికారంలో వున్నపుడు ప్రధాన మంత్రి గారిని, సంబంధిత శాఖల మంత్రులనూ కలసి ఏ రకమైన వత్తిడిని తీసుకొచ్చామో ఒకసారి గౌరవ సభ్యులందరూ ఆలోచించాలి. మన రాష్ట్రం నుంచి పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యులు, మన రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యల విషయంలో కేంద్ర ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకోవలసిన బాధ్యత ఎంతైనా వుంది. కాని ఈ సంవత్సరం అనేక రకాలైన ఇబ్బందులు జరుగుతూ వుంటే, మన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వుంది, మన ఎం.పి.లు నిమ్మకు నీరెత్తినట్లుగా వున్నారు, మన అధికారులు, మంత్రులు నిమ్మకు నీరెత్తినట్లుగా వున్నారు. ప్రభుత్వం ఒక సమగ్రమైన ఆలోచన చేసి ఈ రైతాంగాన్ని ఆదుకోవడం కోసం అన్ని చర్యలూ తీసుకోవాలని కోరుతున్నాను.

ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలలో కొన్ని తాత్కాలిక చర్యలూ, కొన్ని శాశ్వత పరిష్కారం కోసం తీసుకొనే చర్యలూ వుంటాయి. ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచన చేసి, రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వుంది. నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని అడుగుతున్నాను. నిన్నటి రోజున పేపర్లో వచ్చింది. వారు ప్రతిపక్షనేతగా వున్నపుడు, పాదయాత్ర చేసిన సందర్భంలో ఏ విధంగా రైతులు పండించిన ఉత్పతులకు గిట్టుబాటు ధరలు రావాలని రైతులకు అనుకూలంగా మాట్లాడారో ఆలోచించుకోవాలి. వారు ప్రతిపక్షంలో వుండగా ఏ విధంగా వ్యవహరించారో, ఇప్పుడేమి జరుగుతోందో ఒక్కసారి ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని నేను కోరుతున్నాను.

మొన్న మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కేంద్ర ప్రభుత్వంతో ' సంప్రతింపులు జరుపుతున్నామ'ని అన్నారు. ఎప్పుడు సంప్రతింపులు చేయాలి ? ముందుగానే ఒక విధానాన్ని పెట్టుకొని, ఏ రకంగా సమస్యను పరిష్కరించాలని ఒక యాక్షన్ ప్లాన్ పెట్టుకొని పనిచేయాలి తప్ప, రైతులు మిర్చిని ఒకవైపున తగలబెడుతూ వుంటే, ఈ రోజు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామని అంటే ఎట్లా ?

ఉ.11.50

రైతులకు న్యాయం ఎలా జరుగుతుంది? వీరికి చిత్తశుద్ధి ఉంటే, ముందు చూపుతో ఈ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో వత్తిడి తీసుకువచ్చి చేయవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతామన్నారు. లెక్క వ్రాస్తాము, ఢిల్లీకి వెళతామన్నారు. ఎప్పుడు లెక్కలు వ్రాయాలి, ఎప్పుడు ఢిల్లీకి వెళ్లాలి. పంట మొత్తం మార్కెట్ యార్డ్‌లో ఉన్నప్పుడు దిగుబడిలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలో ఉన్నప్పుడు, ముందడుగుతో ప్రభుత్వం ఎందుకు వ్యవహరించలేదు. ఈ ప్రధానమైన గిట్టుబాటు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఉంది. పార్లమెంట్ సభ్యులతో ప్రత్యేకమైన సమావేశం ఏర్పాటు చేయాలి. అవసరమైతే, ముఖ్యమంత్రి, మంత్రి కేంద్రానికి వెళ్లి ఈ రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి పోరాటం చేయాలని ముఖ్యమంత్రి దయచేసి గిట్టుబాటు ధర విషయంలో ఢిల్లీకి వెళితే, మేము కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాము. రైతాంగం కోసం మేము ఏమైనా చేయడానికి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్నాము. వారు ముందుకు రాకుండా వైఫల్యం చెందితే తప్పకుండా రైతుల ముందు దోషిగా నిలపెడతామని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.సత్యనారాయణరావు (తాడేపల్లిగూడెం): నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. డా.రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఈ రాష్ట్రంలో రైతాంగం అంతా, చాలా సంతోషపడ్డారు. ఎందుకంటే, ఆయన హస్తవాసి మంచిదని, ప్రతి రోజు నమ్మిన నమ్మకం . ఈ రోజు పంటల దిగుబడిలో ఏ పంట చూసినా గతంలోకన్నా చాలా ఎక్కువగా ఉండడం, ప్రతీ రైతు సంతోషపడడం జరిగింది. ఈనాడు ధాన్యం చూస్తే, గత ఖరీఫ్ సీజన్‌లో , ఎప్పుడూలేని విధంగా దిగుబడి వచ్చినా కూడా మార్కెట్ గత కాలంలో అంటే ఏడెనిమిది

సంవత్సరాలలో ధాన్యం చేతికి వచ్చినా, రైతు అమ్ముకొనే పరిస్థితి రాకుండా, రైతు దగ్గర ధాన్యం ఉన్నంతవరకూ కొనేవారు లేకుండా ఉండిరి . అటువంటి పరిస్థితిలో రైతు తెచ్చిన అప్పు తీర్చలేక వడ్డీ కట్టలేక , తక్కువ ధరకే అమ్ముతూ నెల రోజులు తిరక్కుండానే మార్కెట్‌లో ధాన్యం రేటు రు.100, రు.200 పెరిగి మధ్యదళారీలు బాగుపడే పరిస్థితి ఉండింది. ఖరీఫ్‌లో వచ్చిన ధాన్యంకి మద్ధతు ధర రు.590 ప్రకటిస్తే, అది రు.740 వరకూ అంటే, రు.600 నుండి రు.740 వరకూ చేతికి రావడం జరిగింది. గతంలో అటువంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. కష్టమైన లెవీ విధానం రైతుకు ధాన్యం వచ్చిన సమయంలో లెవీ నిర్ణయించకుండా రైస్ మిల్లర్స్ దగ్గర ఒకటి చెప్పడం, అక్కడి నుండి బయటకు వచ్చి మరొకటి ప్రకటన చేయడంవల్ల రైతులు అయోమయానికి గురయినారు. సరైన ధర వచ్చేది కాదు. ఇప్పుడు మంచి ధర వస్తోంది. రాబోయే ఖరీఫ్‌లో సకాలంలో లెవీ రేట్ ఫిక్స్‌చేసినట్లయితే, రైతుకు సరైన గిట్టుబాటు ధర వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు మొక్కజొన్న విషయం చూస్తే, మంచి దిగుబడి వచ్చింది. కనీస మద్ధతు ధర చూస్తే, రు.525 ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ, ఈ రోజు మార్కెట్‌లో రు.510 నుండి రు.540 వరకూ ఉంది. గతంలో కన్నా మొక్కజొన్న రైతులు సంతోషంగా ఉన్నారు. ఇక చెఱకు విషయానికివస్తే, ఇప్పటివరకూ కనీస మద్ధతు ధర ఇప్పించామని ప్రతిపక్షపరంగా మాట్లాడారు. ఒక్కసారి చెఱకు రైతులకు వారు చేసిన నిర్వాకం చూస్తే, సిగ్గుపడవలసిన పరిస్థితి ఉంది. 2002-03లో రైతుకు రు.645 లకిగాను 8.5 శాతం రికవరి మీద సెంట్రల్ గవర్నమెంట్ స్టాటుటరీ మినిమం ప్రైస్ డిసైడ్ చేశారు. నిర్ణయించిన కొద్ది నెలరోజుల లోపల కేంద్ర ప్రభుత్వం సరిచేసి రు.690కి ప్రకటించడం జరిగింది. అటువంటి పరిస్థితిలో మన రాష్ట్రంలో 21 ప్రైవేట్ ఫ్యాక్టరీలుంటే, 16 వాటికి సంబంధించి రు.695 రికవరి పెట్టి తరువాత చెల్లించడం జరిగింది. మా ప్రాంతానికి సంబంధించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులకి, బి.జె.పి., పార్లమెంట్ సభ్యులకు సంబంధించిన 5 ఫ్యాక్టరీలు మాత్రం రు.695 ప్రకారంగా చెల్లించకుండా కేవలం రు.645 చేస్తే, రు.22 కోట్లు ఈ రోజుకూ రైతులకు చెల్లించవలసిన బకాయిలు ఉన్నాయి. ఇప్పటికి అవి చెల్లించడానికి ముందుకు రాకపోగా సంవత్సరం వరకూ ఆలస్యం చేశారు. 2002-03కి ఇవ్వవలసిన పరిస్థితి ఉంటే, 2003, అక్టోబరు 28వ తేదీన షుగర్‌కేన్ కమీషనర్ స్వయంగా రు.695 చెల్లించాలని ప్రకటన చేశారు. మేము చర్యలు తీసుకుంటున్నాము. చెల్లించే ఏర్పాటు చేస్తామని 2003 అక్టోబరు 28వ తేదీన ప్రకటించారు. మార్చి నెలాఖరికి క్రషింగ్ అవుతుంది. అక్టోబరులో ప్రకటించిన ధర కూడా 2004, జనవరి, ఫిబ్రవరి వరకూ చెల్లించాలి. ఫిబ్రవరి వరకూ అవకాశం ఇచ్చినట్లు ఇచ్చి రైతులకు అగైనెస్ట్‌గా రు.695 పే చేయకుండా రు.645 కోర్ట్‌ఆర్డర్స్ తీసుకోవడానికి కోర్ట్‌కి వెళ్లారు. రైతుల తరఫున ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి ఉంటే, కౌంటర్ అఫడవిట్ ఫైల్ చేసి కోర్ట్‌కి వేళ్లాలి. అలా వెళ్లకుండా రైతుకు పూర్తిగా అన్యాయం చేసే విధంగా ఫ్యాక్టరీ యాజమాన్యానికి సపోర్ట్ చేసే విధంగా కౌంటర్ ఫైల్ చేయకపోతే, కోర్ట్ క్లియర్‌గా కౌంటర్‌ఫైల్ ఇచ్చింది. ఫ్యాక్టరీ యాజమాన్యానికి తీసుకోవద్దని చెబుతూ కౌంటర్‌ఫైల్ చేయలేదు కాబట్టి ఫర్‌దర్ ఆర్డర్స్ వచ్చేవరకూ పెండింగ్‌లో పెట్టారు. ఇది ఎంత సిగ్గుచేటైన విషయం? రైతులను నట్టేట ముంచిన విషయం. 40, 50 వేల టన్నులు పండిస్తే, ప్రతీ ఎకరానికీ రు.3,000, రు.4,000 రావాలని ఆపివేస్తే, రైతు ఏ విధంగా అప్పులు తీరుస్తారు? ఈ విషయం తమ ద్వారా గమనించాలని కోరుతున్నాను. ఆ రైతులకు న్యాయం చేసే విధంగా, చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు పత్తి, రైతు లీజుకి సంబంధించి అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. పత్తి విషయంలో గతంలో ఎప్పుడూ లేనంత పంట వచ్చింది. ఈ రోజు పక్కనున్న మహారాష్ట్ర పూర్తిగా పత్తిమీదనే కాన్‌సన్‌ట్రేట్ చేసి దిగుబడి మీద ఆధారపడ్డారు. రాష్ట్రంలో పత్తి ఈ సంవత్సరం పండించినంత గతంలో రాని విషయం అందరికి తెలిసినదే. ఈ పరిస్థితిలో ఈ రోజు 4 లక్షల టన్నుల పత్తి ఇంకా రైతుల వద్ద ఉన్నా ఆందోళన చెందుతున్నారు. వారికి న్యాయం చేయడం కోసం ప్రక్క మహారాష్ట్ర రైతులకు ఏ విధంగా వెసులుబాటు ఉందో, ఆ విధమైన వెసులుబాటు కల్పించడానికి ప్రభుత్వం వీలైనంత చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఎండుమిర్చి ఎస్.ఎం.పి పరిధిలో లేదు. దీనిని ఈపరిధిలోకి తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవడానికి ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ను.12.00

అలాగే, సంవత్సరానికి, రూ.200కోట్ల వరకు మార్కెట్ యార్డుల ద్వారా ఆదాయం వస్తోంది. దీనిని మార్కెట్ యార్డు డెవలప్‌మెంట్ కోసం, మార్కెటింగ్ వ్యవస్థని అభివృద్ధి చేయడానికి వినియోగిస్తే బాగుంటుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. క్రాప్ ఏరియా రెగ్యులేషన్ పై కుడా, ఏది లాభసాటిగా ఉంటే ఆ పంటకే రైతాంగం వెళుతోంది. పంట అధికంగా వచ్చినప్పుడు సరైన రేటు రాకుండా ఉందన్న విషయం మీరు దృష్టిలో పెట్టుకోవాలి. క్రాప్ ఏరియా రెగ్యుల రైజేషన్‌పై దృష్టిపెట్టడానికి ఒక ఏజన్సీద్వారా పనిచేయించే విధంగా చర్యలు తీసుకొంటే బాగుంటుందని తెలియజేస్తున్నాను. టెక్నాలజీ అడాప్షన్‌ని మిగిలిన రాష్ట్రాలతో చూస్తే, ప్రొడక్షన్ కాస్ట్ ఎక్కువ అవుతోంది. ప్రత్తి ప్రొడక్షన్ 1996-97వ సంవత్సరంలో రూ.18.37గా ఉంటే, 2004 సరవత్సరానికి రూ.2400 అయింది. అది మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ లలో రూ.1549 ఔతోంది. ఇటువంటి పరిస్థితుల్లో బెటర్ టెక్నాలజీని అడాప్ట్ చేసి, ప్రొడక్షన్ కాస్ట్ తగ్గించుకొంటే, రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ మార్కెట్లలో, వెయింగ్ విషయంలో అవకతవకలు జరుగుతున్నాయి. ప్రతి మార్కెటు యార్డులో ఎలక్ట్రానిక్ వెయింగ్ మిషన్ ఏర్పాటు చేసేట్లు ప్రభుత్వం చూడాలి. రైతులకు తూకంలో తేడా రాకుండా, ఆదుకోవాలని కోరుతున్నాను. కాటన్‌కి సంబంధించి మాయిశ్చర్ చెక్ చేసే ఇక్విప్‌మెంట్ లేదని తెలియజేస్తున్నాను. ధర నిర్ణయించేప్పుడు సరైన టెక్నాలజీ ఉంటే ఎవరి ప్రమేయం లేదు. సరైన రేటు రావడానికి అవకాశం ఉంటుంది. హార్టీకల్చర్ విషయానికి వస్తే, టమాట, నిమ్మ, బత్తాయి, మామిడి తోటల విషయం కంట్రోల్ లేకుండా ఎక్కువ పంట వేస్తే ఒక రకంగానూ, పంట తక్కువగా వస్తే మరో రకంగా ధరలు నిర్ణయిస్తున్నారు. మామిడి పంట కోసం క్రాప్ బాగా ఉంటే, నెక్స్ట్ ఇయర్ తగ్గుతుంది. మార్కెట్‌లో క్రాప్ తక్కువగా ఉంటే విపరీతమైన రేటు ఉంటున్నాయి. ఆ సమయంలో ఫ్యాక్టరీలను నడపడం చాలా ఇబ్బందిగా ఉంటోంది. క్రాప్ బాగా ఉన్నప్పుడు ఫ్యాక్టరీ వారు దాన్ని ఆధారంగా చేసుకొని రైతులకు అన్యాయం చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. క్రాప్ ఎక్కువగా ఉన్నప్పుడు, రైతులకు నష్టం రాకుండా, క్రాప్ తక్కువగా ఉన్నప్పుడు ఫ్యాక్టరీలను ఆదుకోడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రైతులను అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరుతున్నాను.

•శ్రీ కరణం బలరామకృష్ణమూర్తి (అద్దంకి):- అధ్యక్షా, ఈ మినిమం సపోర్టు ప్రైస్ విషయంలో , పొగాకు, ప్రత్తి, మిరప,శెనగ, వరిధాన్యం ఇవన్ని ఉన్నాయి. సభ్యులు నరేంద్ర గారు రెండు పంటల విషయంలోనూ, రైతులకు నష్టం జరుగుతోందని చెప్పారు. ప్రతి రెండు పంటలపై చాలా నష్టం జరుగుతోంది. అలాగే మహారాష్ట్రలో ప్రభుత్వం దాదాపు రూ. 1078కోట్ల సబ్సిడీపై ఇవ్వడం జరిగింది. మిర్చీ విషయంలో, ఆంధ్ర ప్రదేశ్‌ని చూస్తే, మిర్చీలో ఉన్న రేట్ల వ్యత్యాసం రూ.742 కోట్లు. ఇప్పటికే రైతులకు నష్టం జరిగింది. ప్రత్తికి గాను రూ.1890 కోట్లు రైతుకి నష్టం జరిగింది. ఇంకా మర్కెట్‌లో స్టాక్ ఉంది. వాణిజ్య పంటైన పొగాకు ద్వారా అత్యధిక ఆదాయం వస్తుంది. తక్కువ కాలంలో మార్కెట్ జరగాలి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లెఖ్ఖల ప్రకారం, పొగాకు ద్వారా 2003-04సంవత్సరంలో సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ ద్వారా రూ.8900 కోట్ల ఆదాయం వస్తుంది. అలాగే వెయ్యి కోట్ల రూపాయల ఫారెన్ ఎక్స్ఛేంజ్ వస్తుంది. కర్నాటకలో ఉన్న పరిస్థితుల దష్ట్యా, మనం దీనిపై పూర్తి చొరవ తీసుకోకపోవడం వల్ల అక్కడ 26,330 రెగ్యులరైజ్ బ్యారెన్స్ ఉన్నాయి. ఈ మధ్య 29,374 అనాథరైజ్డ్ బ్యారెన్స్‌ని వారు రెగ్యులరైజ్ చేశారు. దీనిపైన మన ప్రభుత్వం సరిగా స్పందించకపోవడం వల్ల, టొబాకో బోర్డు సరిగా యాక్ట్ చేయకపోవడం వల్ల, రాబోయేకాలంలో ఆధ్రప్రదేశ్‌కి నష్టం జరుగుతుంది. ప్రొడక్షన్ పెంచారు. ఇంతకు ముందు 18మిలియన్ కేజీస్ మొదట కర్నాటక పండించేవారు.

• An asterisk before the name indicates confirmation by the Member.

కీ.శే. కొత్త రాఘురామయ్య గారు, ఎన్.జి రంగా గారు, గుంటూరులో హెడ్ క్వార్టర్‌పెట్టి టొబాకో బోర్డుని ఏర్పాటు చేయడం జరిగింది. దీని వల్ల రైతాంగానికి చాలా మేలు జరిగింది. పొగాకు ట్రేడర్స్ ద్వారా రైతులకు అన్యాయం జరగకుండా, వారు ముందే బ్యాంకు గ్యారెంటీ ఇగ్చేటట్లు, పెట్టడం వల్ల రైతాంగానికి మేలు జరిగింది. జరుగుతున్న విషయాలు పరిశీలిస్తే, ప్లాట్‌ఫామ్స్‌కి వచ్చేసరికి చాలా తక్కువ వ్యవధిలో మనం మార్కెట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. 19.1.2005న డిసి.పల్లి, కలిగిరి, కందుకూరు 1, కందుకూరు 2, పొదిలి 1, పొదిలి2, ఆరు ప్లాట్‌ఫామ్స్‌ని ఓపెన్ చేయడం జరిగింది. 18.2..05న ఒంగోల్1ల ఒంగోలు 2, టంగుటూరు, కొండెపి, ప ల్లంపల్లి, మేదరమెట్ల, దేవరపల్లి, కోయలగూడెం, జంగారెడ్డి గూడెం 1, 2, ఈ విధంగా ప్రభుత్వం పది ప్లాట్‌ఫారమ్స్‌తో కలిపి మొత్తం 16 ఓపెన్ చేయడం జరిగింది. ఈ నెలాఖరుకు తొర్రెడు, భద్రాచలం, కంచికచర్ల, గుంటూరు సిటీ లో ఓపెన్ చెయ్యటానికి . టొబాకో బోర్డు ప్లాన్ చేసుకోవడం జరిగింది. కంచికచర్ల ప్లాట్‌ఫాం మార్చే ప్రయత్నం చేస్తున్నారని సోదర శాసన సభ్యులు చెప్పారు. ఆ విషయం ప్రభుత్వం గ్రహించాల్సి ఉంది. కొన్ని వేల కోట్ల రూపాయల ఆదాయం, ఈ సింగిల్ ప్రాడక్ట్‌పై, సెంట్రల్ గవర్నమెంట్‌కి వస్తుంది. ఫారెన్ ఎక్స్చేంజ్ కూడా వస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొంటే, మన రాష్ట్ర ప్రభుత్వం నుండి, బోర్డుని ఢిల్లీకి షిఫ్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కర్నాటక లాబీతో అ విధంగా చేస్తున్నారు. నీటి విషయంలో ఏ విధంగా అయితే ఇబ్బంది పెట్టారో అలాగే, టొబాకో విషయంలో ప్రాడక్ట్ పెంచి, ఇక్కడ ఉన్న వ్యాపారస్థుల చేతిలో బంధీలుగా అయిపోయే పరిస్థితి వస్తుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో రైతాంగమంతాఐక్యంగా ఉంది. ఒకసారి క్రాప్ హాలిడే డిక్లేర్ చేయడం జరిగింది. అందువల్ల, ఈ వ్యాపారస్థులు కుట్రపన్ని అక్కడ ఉన్న ఫార్మర్స్‌ని ఎంకరేజ్ చేసి , అక్కడ ఉన్న ప్రభుత్వాన్ని వత్తిడి చేసి సెంట్రల్ గవర్నమెంట్‌తో లాబీ చేసి, మన రైతులకు అన్యాయం చేసేటట్లు చర్యలు తీసుకొంటున్నారు. నేను గతంలో లోక్‌సభకి ప్రాతినిధ్యం వహిస్తూ, టొబాకో బోర్డు లో సభ్యునిగా ఉన్నాను. ఆ సమయంలో అనాథరైజ్డ్ బ్యారన్స్‌కి అవకాశం ఇవ్వకుండా, వ్యతిరేకించడం జరిగింది. బోర్డులో రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. ఇప్పుడు, కమలనాథన్ మంత్రి అనుకొంటాను. ఆయన కర్నాటక వత్తిడికి లొంగి ఇవన్ని రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ప్రభుత్వ పర్యవేక్షణ లేకపోవడం వల్ల నష్టాలు జరుగుతున్నాయి. మొన్న 28వ తేదీన సెంట్రల్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.

**మ. 12.10**

పొగాకు ఉత్పత్తుల మీద ట్యాక్సు పెంచుతామని చెప్పిన మీదట వాళ్లు ఈ రోజు దీనిని సాకుగా తీసుకుని ఆ ట్రేడర్స్ పర్చేజెస్‌ను చేయడానికి ముందుకు రావడం లేదు. 16 ప్లాట్ ఫార్మ్స్ ఓపెన్ చేసినప్పటికీ ఒక 7 మంది బయ్యర్లు మాత్రమే దానిలో పార్టిసిపేట్ చేస్తున్నారు. నిజానికి అక్కడ ఎంతమంది పోటీదారులు ఉంటే రైతులకు అంత ఎక్కువ రేటు వస్తుంది. కానీ అక్కడ వాళ్లందరూ కుమ్మక్కై రేటు రాకుండా చేస్తున్నారు. ఈ రోజు మనం పరిశీలన చేసి చూసినట్లయితే ఇక్కడ అనూహ్యంగా పొగాకు ధరలు తగ్గాయి. రైతులు నెల్లూరు జిల్లాలో ఈ విషయమై ఆందోళన చేపట్టడం జరిగింది. గిట్టుబాటు ధర లేకపోవడంతో ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకునేందుకు ప్రయత్నం చేయడం జరిగింది. గిట్టుబాటు ధర లేకపోవడం మూలంగా వేలం నిలిపివేయడం జరిగిందని ఇప్పుడే వార్త వచ్చింది. ప్రకాశం జిల్లాలో గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని ఒకటవ నెంబర్, రెండవ నెంబర్ ప్లాట్ ఫార్మ్స్‌లో వేలం నిలిపివేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం బడ్జెటులో సుంకం పెంచుతామని చెప్పడం జరిగింది. ఆ వంక తోనే తాము ముందుకు పోలేక పోతున్నామని వ్యాపారస్తులు అంటున్నారు. అలా అని ఒక కుంటి సాకు వారు చెబుతున్నారు. మనం ఒక సారి ఆలోచన చేస్తే ఐటిసి గానీ, జిపిఐ గానీ, జిటిసి గానీ కంపెనీల విషయానికి వస్తే వాటికి సిగిరెట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. అవి ఎటు తిరిగీ ఎప్పటికీ పొగాకు కొనవలసిన పరిస్థితే ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం పర్యవేక్షణ చేసి వారిపై ఒత్తిడి చేసి కొనుగోలును పెంచవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. ఈ విషయమై పరిశీలన చేస్తే ఆంధ్రలో ఈ రోజు నిన్న సరాసరి దీనికి రూ.40.46 పైసలు రేటు ఉంది. అక్కడ కర్ణాటకకు వచ్చే సరికి గత సంవత్సరం రూ. 49 పైన అంటే దాదాపు రూ. 50 సరాసరి రేటు వచ్చింది. ఈ విధంగా మన రైతాంగం దోచుకోబడుతున్నారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఇప్పుడు అరైవల్స్ ప్లాట్‌ఫారానికి వచ్చే సరికి రోజుకు రూ. 95 నుంచి రూ. 100 లోపు పొగాకు బేళ్లు వస్తున్నాయి. మనం మార్కెట్‌లో కనీసం

రూ. 1200 కన్నా ఎక్కువ బేళ్లు వస్తే తప్ప బయర్స్ పెరిగే అవకాశం లేదు. టొబాకో బోర్డుకు వార్న్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. వీళ్లు ఎంత సేపూ కర్ణాటకను దృష్టిలో పెట్టుకుని ఉన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా ఇంతకు ముందు మినిమం సపోర్ట్ ప్రైయిస్ అని ఉండేది. మినిమం గ్యారంటీ, మినిమం ఎక్స్‌పోర్ట్ ప్రైస్ అని ఉండేవి. వీటన్నింటిని తీసి వేసినందువల్ల ఈ వలయంలో చిక్కుకున్నందు వల్ల , మనం దీనిని రెస్టోర్ చేయకపోవడంతో , అన్ హెల్తీ కాంపిటీషన్ రావడంతో మనం నష్టపోవడం జరుగుతోందని ఈ సందర్భంగా నేను తమరికి గుర్తు చేస్తున్నాను.

అదే విధంగా ఈ ప్రొడెక్ట్స్ అన్నీ జూన్, జూలైలో వస్తాయి. ప్లాట్‌ఫార్మ్స్‌లో ఉన్న ఈ ప్రొడెక్టులను గనక మనం ప్రొసెస్ చేసుకుని వుంటే రైతాంగానికి క్వాలిటీ చెడిపోకుండా ఉంటాయి. కాబట్టి దీని గురించిన ఆలోచన చేయాలి. అదే విధంగా అరైవల్స్ కారణంగా రైతులను నష్టపరచడం కరెక్టుకాదు. అంతేకాదు, పొగాకు బోర్డు వద్ద రైతులకు సంబంధించిన రూ. 80 కోట్లు పైగా డబ్బు ఉంది. అది రైతులు కట్టిన పెనాల్టీకి సంబంధించి నది, ప్లస్ మొదట్లో వారు పెట్టిన కాపిటల్ మనీ అంతా కలసి దాదాపు రూ. 80 కోట్లు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. ఈ నాడు మార్కెటును నిలబెట్టడాకి రైతులకు ఆ డబ్బును ఇవ్వాలని మేమంతా పొగాకు బోర్డులో యునానిమస్‌గా ఒక రెజల్యూషన్ పాస్ చేసి సెంట్రల్ గవర్నంవమెంట్‌కు పంపడం జరిగింది. కాని వారు దీనికి ఒప్పుకోలేదు. అందుకు కారణం అక్కడ ఉన్నటువంటి ఐఎఎస్ అధికారులు . సెంట్రల్ గవర్నమెంట్‌ను మిస్ లీడ్ చేసి బోర్డులో చేసిన రెజల్యూషన్‌కు పర్మిషన్ రాకుండా వారు చేస్తున్నారు. తమ విదేశీ ప్రయాణాలకు ఆ డబ్బును దుర్వినియోగపరుస్తున్నారు. రైతులకు కావలసిన డబ్బును మీరు ఇవ్వవలసిన అవసరం లేదు. వారి డబ్బే బ్యాంకులలో వుంది. దానిని వారికి ఇవ్వక పోవడం చాలా అన్యాయం . గతంలో, ఎ.పి. టొబాకో యూనియన్‌కి అనేక సార్లు రాష్ట్రప్రభుత్వం డబ్బు ఇచ్చిన విషయాన్ని ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారికి ఒంగోలు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది. గతంలో ఒకసారి రూ. 13 కోట్లు, ఒకసారి రూ. 15 కోట్లు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. వారు కోపరేటివ్ సొసైటీ నుంచి రిటన్ ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న మంత్రి రోశయ్యగారు కూడా కోపరేటివ్ సొసైటీలు రైతులకు డబ్బులను రిటన్ ఇవ్వడం జరుగుతోందంటే , అలా ఇస్తున్నారా అని ఆశ్చర్యపోయారు. అప్పుడు నేను అవును ఆ విధంగా ఇస్తున్నారని స్పష్టంగా చెప్పాను. ప్రొడక్టును అమ్మిన వెంటనే డబ్బులు ఇస్తున్నారు. ఇంకా కొంత ప్రొడక్టు సొసైటీలో ఉంది. దానిని కూడా అమ్మిన తర్వాత తిరిగి ఆ డబ్బును రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుంది. కాబట్టి రైతులను అయోమయంలో పడేయకుండా వాళ్లకు కనీసర రూ. 25 కోట్లు ప్రభుత్వ పరంగా మనం ఇచ్చినట్లయితే రైతాంగానికి సహాయం చేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. అంతేగాకుండా మార్కెట్ ఇంప్రూవ్ చేయడానికి ప్రత్యేకమైన నిధులు ఏర్పాటు చేస్తామని ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు గుర్తు . ఇది రైతు ప్రభుత్వం, రైతుల గురించి మనం ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. సెంట్రల్ యాక్ట్‌తో టొబాకో బోర్డు హెడ్ ఆఫీసు గుంటూరుకు వచ్చింది. మన రాష్ట్రానికి వారు ఏ విధమైన కుతంత్రాలు చేస్తున్నారో, రైతాంగానికి ఏవిధంగా అన్యాయం జరగబోతున్నదో దృష్టిలో పెట్టుకుని మనం రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత మన మీద ఉంది. వాణిజ్యపరంగానూ, అగ్రికల్చర్ పరంగానూ విభాగాలు ఉన్నాయి. వాటన్నింటినీ కోఆర్డినేట్ చేసుకోవలసిన అవసరం ఉంది. వాటిని దృష్టిలో పెట్టుకుని మీకు భారం పడకుండానూ, రైతులకు ఉపయోగం కలిగేలా చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి తతిమ్మా ప్రొడెక్టులకు సంబంధించి చూసినట్లయితే , ఈ రోజు శనగపంట రావడం మూలంగా ఒంగోలు రోడ్డు మీద శనగ క్రాపుతో నిండిన దాదాపు 150 లారీలు, ట్రాక్టర్స్ గోడౌన్స్ వద్ద పెట్టుకుని నిలబడ్డారు. లోను ఇస్తామంటే రైతులు ఆ విధంగా తమ క్రాప్‌తో సహా లోన్స్ కోసం ఎదురు చూస్తూ లారీలను, ట్రాక్టర్సును రోడ్డుపై నిలబెట్టారు. సోదరుడు నరేంద్ర గారు ఈ విషయాలను చెప్పారు. ప్రభుత్వం తక్షణ ం స్పందించి తగు విధమైన చర్యలు చేపట్టాలి.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి (కోవూరు): అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధరపై మాట్లాడే అవకాశం నాకు ఇచ్చినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సభలో ఈ రోజు రైతులకు ఇచ్చే మద్దతు ధరలకు సంబంధించి చాలా మంది మాట్లాడటం జరిగింది. కొంతమంది ప్రభుత్వానికి మంచి సూచనలు చేశారు. కొంత మంది మాట్లాడటంలో రైతుల సంక్షేమానికి సంబంధించిన తపన కంటే రాజకీయ లబ్ధి పొందాలన్న ఉద్దేశ్యంతో కొన్ని విమర్శలు చేయడం జరిగింది. ఈ రోజు కిషన్ రెడ్డి గారు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని రాష్ట్ర ప్రజల ముందు దోషిగా నిలబెడ్తాం అని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, కిషన్ రెడ్డి గారిని నేను తమ ద్వారా అడుగుతున్నాను , కేంద్రంలో మంత్రిగా ఉన్న మీ పార్టీ సభ్యులు ఇద్దరు , రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకున్నారని చెప్పడం జరిగింది. మరి రైతుల గురించి ఈ రోజు ఈ విధంగా మాట్లాడుతున్నారు. వారిది ఎంత కపట ప్రేమో గుర్తించవలసిందిగా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. దయాకర రెడ్డి గారు మాట్లాడుతూ, ' అయ్యా, రఘు వీరా రెడ్డి గారూ , ముఖ్యమంత్రి గారూ మీ కాళ్లు మొక్కుతా ఈ రైతులను ఆదుకోండి అని అన్నారు. దయాకర రావు గారూ ఎందుకండీ ఈ డ్రామాలు ? ఎందుకండీ ఈ ప్రేమలు? 9 సంవత్సరాలు మీరు అధికారంలో ఉన్నారు. మరి ఈ రోజు ప్రతి పక్షనాయకులుగా ఉన్నారు. మరి ఆ రోజు వారి కాళ్లకు మొక్కి ఉంటే రైతులకు ఇటువంటి స్థితి వచ్చేదా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో దళారీ వ్యవస్థ ఈ విధంగా కావడానికి కారకులు ఎవరు? ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే పార్టీ వ్యవస్థను పెట్టి పోషించింది, మధ్యదళారీ వ్యవస్థను పెట్టి పోషించింది ఎవరు? ఈ వ్యవస్థ నాశనం కావడానికి కారకులు ఎవరు? ఆ విషయంలో ఒకసారి మనం డిస్కషను చేసుకోవలసిన అవసరం ఉంది. ఈ సభలో సుమారు 70 శాతం ప్రతినిధులు వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారం ఉన్నాం . రైతుల కనీస మద్దతు ధర లేని విషయం వాస్తవం . దానిని నేను అంగీకరిస్తున్నాను. కానీ విమర్శ చేసే ముందు ప్రభుత్వానికి రైతులను, సన్నకారు, చిన్నకారు రైతులను ఆదుకునే విధంగా వాళ్లు మంచి సూచనలు చేసే విధంగా ఉండాలి. ధరలు పెరిగేందుకు ఉపయోగించే విధంగా ప్రయత్నాలు చేయాలి తప్ప కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాన్ని విమర్శించడమే ధ్యేయంగా పెట్టుకోవడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. గౌరవనీయ అనంతపురం సభ్యులు మహారాష్ట్ర గురించి చెబుతున్నారు. అక్కడ కూడా మీ ప్రభుత్వమే ఉంది కదా? మహారాష్ట్రలో ఎక్కువ రేటు ఉంది అంటున్నారు. గతంలో ఆ రేట్లు ఉన్నాయి మరి దానిని మీరు గుర్తు చేసుకోవలసిందిగా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.
మ.12.20

గత ప్రభుత్వంలో ఆత్మహత్యలు జరిగాయి ఎంతమంది రైతుల దగ్గరకు వెళ్లి పలకరించారు. ఏ ఒక్క రైతు కుటుంబానికి ఒక్క పైసా అయినా సహాయం చేశారా అ ని ఈ సందర్భంగా వారిని కోరుతున్నాను. మా కోవూరులో 100 కోట్ల రూపాయలు విలువ చేసే సహకార చక్కర కర్మాగారాన్ని కేవలం 25 కోట్లరూపాయలు అమ్మి మూసి వేయడానికి ప్రయత్నం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ఎన్నికల ప్రచార సభలో కొవూరు నియోజకవర్గంలో చక్కర సహకార కర్మాగారాన్ని తెరిపించి కార్మికులయొక్క, రైతులయొక్క శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని వారు ఈ రోజు మా జిల్లాలో అమలు చేశారు. దురదృష్టవశాత్తు కొన్ని చక్కర కర్మాగారాలను కోల్పోయాము, మిగిలిన కర్మాగారాలని తెరిచి రైతులను ఆదుకోడానికి ప్రయత్నం జరుగుతుందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న స్పిన్నింగ్ మిల్లు అన్నీ వారు అమ్మి వేశారు. రైతుల గురించి వారు మాట్లాడుతున్నారు. మీకు రైతుల మీద ఎప్పుడైనా ప్రేమ ఉందా అని నేను అడుగుతున్నాను. కిషన్‌రెడ్డిగారు మాట్లాడుతూ రాజశేఖరరెడ్డిగారిని దోషిగా నిలబెడతామని చెప్పారు. ప్రజలకు ఉచిత విద్యుత్ ఇచ్చినందుకు దోషిగా నిలబెడ తారా లేకపోతే కరెంటు బకాయిలను రద్దు చేసినందుకు దోషిగా నిలబెడతారా, దేశంలో జరగని విధంగా జలయజ్ఞం చేసినందుకు దోషిగా నిలబెడతారా అని మిమ్ములను అడుగుతున్నాను. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న హాయాంలో 1992-93

సంవత్సరంలో పొగాకు రైతులు సంక్షోభంలో ఉన్న పరిస్థితులలో కేంద్ర ప్రభుత్వంతో పోరాటం చేసి సోవియట్ రష్యాకి 100 కోట్ల రూపాయలు అప్పు ఇప్పించి రైతుల దగ్గర పొగాకు కొనిపించారు. వారు ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు ఇటువంటి కార్యక్రమాన్ని చేశారా అని అడుగుతున్నాను. ఆ విధంగా చేయలేదు. ఈ రోజు చూసినట్లయితే రైతుబంధు పథకం ద్వారా 5 వేల రూపాయలు ఇస్తాఉంటే దానిని 50 వేల రూపాయలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో రైతుల గురించి కల్లబొల్లి మాటలు మాట్లాడుతున్నారు. ప్రజలంతా కూడా చూస్తున్నారు, అవగాహన చేసుకున్నారు. మీకు రైతుల మీద ఉన్నది కపట ప్రేమ ఒక డ్రామా లాగా వున్నది కాని ఏ మాత్రం కూడా చిత్తశుద్ధి లేదని వారికి తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో మద్దతు ధర పడిపోవడానికి కారణం ఎవరని ఒకసారి గమనించాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. మా నెల్లూరు జిల్లాలో 20 సంవత్సరాల క్రితం చూసినట్లయితే నెల్లూరు మొలకొలుకుల పండించే వాళ్లం . నెల్లూరు మొలకొలుకుల బియ్యాన్ని పెద్ద పెద్ద కుటుంబాల వాళ్లు తెప్పించుకొని తినే వాళ్లు .ఈ రోజు పరిస్థితి ఏమిటి? గత ప్రభుత్వంలో మార్కెట్ కమిటిలలో ఉన్న డబ్బులను తీసుకొచ్చి ఇతర కార్యక్రమాల మీద మళ్లించే ప్రయత్నం చేశారు. ఎఫ్‌సిఐ గొడౌన్లు కట్టించలేని పరిస్థితి వాళ్లు చేశారు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత రాష్ట్రంలో ఉన్న రైతులు అందరు ఆయన మీద విశ్వాసంతో ఉన్నారు. రైతులను ఆదుకొనేటటువంటి అవసరం ఆయన మీద ఉన్నది.ఈ రోజు ఎవరు కడుపుకు అన్నం పెడతారో 10 రూపాయలు సాయం చేస్తారో వాళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించినవి విపరీతంగా రేట్లు పెరిగిపోయాయి. ట్రాక్టరుతో వ్యవసాయం చేయించాలంటే డీజల్ రేట్లు పెరిగాయి, ఎరువుల రేట్లు పెరిగాయి,రైతుపైన విపరీతంగా భారం పడిపోయింది. మా జిల్లాలో వరి పండించాలంటే ఎకరానికి సుమారు 6,650 రూపాయలు ఖర్చు పెడుతున్నారు. దానికోసం రైతు ఆరుకాలాలుగా కష్టపడే పరిస్థితి ఉన్నది. ఒకరైతు నెలకు 1000 రూపాయలు వేసుకొన్నా దరిదాపు 12 వేల రూపాయలు ఖర్చు పెట్టి పండించుకొనే పరిస్థితి ఉన్నది. ఈ రోజు మా జిల్లాలో సాధారణ బియ్యం రేటు చూసినట్లయితే 560 రూపాయలు ఉన్నది, ఏగ్రేడ్ బియ్యం 590 రూపాయలు ఉన్నది. గౌరవ మంత్రి రఘువీరారెడ్డిగారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చారు.ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు, వరి పండించే రైతు కోసం తప్పకుండా ఆదుకొనే ప్రయత్నం చేయాలని చెప్పి గత సమావేశాల్లో కోరడం జరిగింది. సాధారణమైన ధాన్యం రేటుని పుట్టికి 5,500 రూపాయలు చేయాలని చెప్పి ఎగ్రేడ్ ఉన్న ధాన్యానికి పుట్టి 6 వేల రూపాయలు చేయాలని చెప్పి కోరుతున్నాను. మధ్య దళారి వ్యవస్థను పూర్తిగా రూపు మాపాలని కోరుతున్నాను. మా జిల్లాలో రైస్ మిల్లర్స్ అంతా కుడా అసోసియేషన్‌గా ఏర్పడి పుట్టి 5,300 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కనీస మద్దతు ధర కూడా రైతుకు లభించడం లేదు. ఈ రాష్ట్రంలో 9 సంవత్సరాలుగా అగ్రికల్చర్ అధికారులు నిద్రపోయారు, మార్కెటింగ్ అధికారులు నిద్రపోయారు. మా ప్రభుత్వం వచ్చిన 9 నెలల కాలంలోనే వాళ్లలో చలనం వచ్చి ప్రజలలో అవగాహన పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు. గ్రామాల్లో గ్రామ సభ ఏర్పాటు చేయాలని కనీస మద్దతు ధర ప్రకటించడం కోసం గౌరవ ముఖ్యమంత్రిగారు తప్పకుండా చర్య తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఈ సభ నడుపుకోడానికి చట్టం వున్నది. చట్టాన్ని కాదని కొన్ని ప్రాక్టీసెస్ పెట్టుకున్నాము. నిబంధనావళి ప్రకారం ఉదయం 9 గంటల నుంచి 2 గంటల వరకు సభ నడుపుకోవాలి. ప్రాక్టీస్ ఏమంటే 8.30 నుంచి 1.30 వరకు అనుకున్నాము. ప్రజాసమస్యల మీద ఏదైతే టైమ్ ఇచ్చారో బిఏసిలో అన్నీ పార్టీలు దానికే ఒప్పుకొని నిబంధనల ప్రకారం సభ జరుపుకోవాలని మీరు చెబుతూనే ఉన్నారు. రోజు ఇక్కడకు వచ్చి చాలాసార్లు పదే పదే చర్చ జరగకుండా గొడవచేయడం ప్రధానంగా పెట్టుకొని టైమ్ అంతా వృధా చేసి 1.30 తరువాత కుడా సభ జరపండి వారు చెప్పడం, మీరు రూలింగ్ ఇవ్వండి అనడం జరుగుతోంది, సభ ఎన్నింటి దగ్గర నుంచి ఎన్నింటి వరకు సభ జరగాలి, మీరు బిఏసిలో అనుకొని వచ్చింది ఏమిటి? మమ్ములను ఎన్నింటి దాకా కూర్చొమంటారు? మళ్లీ మేము గవర్నమెంటును నడుపుకోవలసిన అవసరం వున్నది. మళ్లీ తెల్లవారి హౌస్‌కి రావలసిన అవసరం వున్నది. నేను మిమ్ములను రిక్వెస్టు చేసేది మంత్రిగారి రిప్లయి అయిన తరువాత సభ అభిప్రాయం తీసుకొని ఎన్నింటిదాకా ఈ సభలో కూర్చోవాలి అనేది నిర్ణయించాలి. వారు గొడవచేయడమే

ప్రధానంగా పెట్టుకొని గొడవ చేస్తూ, గొడవ చేయడానికే హౌస్‌లోకి వచ్చాము, మాకు చర్చలు అవసరం లేదు, టైము అవసరం లేదు. గొడవే మాకు కావాలి. మేము గొడవ చేస్తూ పోతాము.

(అంతరాయం)

మ.12.30

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మూడు రోజులనుండి రిప్లై ఇస్తారని ఎదురుచూస్తున్నాము. మొన్న ఇవ్వలేదు, నిన్న ఇవ్వలేదు. ఈరోజు రిప్లై ఇచ్చే టైమ్‌లో కన్నా లక్ష్మీనారాయణగారులేచి మరలా టైమ్‌గురించి చెబుతున్నారంటే 1.30 అవ్వగానే లేచి వెళ్లిపోదామనే ఆలోచనలో ఉన్నట్లు అన్పిస్తోంది.

MR. SPEAKER: There is enough time.

శ్రీ వై. రామకృష్ణుడు: రూల్స్‌లో 8.30 నుండి 1.30 వరకు ఉన్నది. కన్నా లక్ష్మీనారాయణగారు సీనియర్ మెంబర్. అనేక సందర్భాలలో 1.30 వరకు కాకాండా 2.30 వరకు, 3.30 వరకు, 4.30 వరకు సాయంత్రం వరకు పెట్టుకున్నాము. ఇస్యూనుబట్టి ఉంటుంది. ఈరోజు రైతాంగానికి సంబంధించిన ఇస్యూ. దీని ఇంపార్టెన్స్ వేరే ఉంది. ఇటువంటి ఇంపార్టెంట్ ఇస్యూ ఉన్నప్పుడు 1.30కు కరెక్ట్‌గా వెళ్లిపోదామంటే కరెక్ట్ కాదు. మంత్రిగారు సమాధానం చెప్పాలి, మేము క్లారిఫికేషన్స్ అడగాలి. క్లారిఫికేషన్స్‌పై మంత్రిగారి సమాధానం కరెక్ట్‌గా ఉండాలి. మనం కాదు శాటిస్‌ఫై అయ్యేది. అక్కడ రైతాంగం మంత్రిగారు ఇచ్చే సమాధానంతో శాటిస్‌ఫై అవ్వాలి. ఆవిధంగా శాటిస్‌ఫై అయ్యేంతవరకు మంత్రిగారు సమాధానం చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: ఆవేదన అవసరం లేదు. 12.30 మాత్రమే అయినది. ఇంకా ఒక గంట టైమ్ ఉన్నది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ సభలో ఉన్నటువంటి, మరీ ముఖ్యంగా ఎవరైతే 13, 14 రోజులు అనవసరమైన విషయాలమీద సమయాన్ని వృథాచేశారో ప్రత్యేకంగా వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

నేనెవ్వరినీ అనలేదు. భుజాలు ఎందుకు త డుముకుంటున్నారు? ఎవరైతే కారణం అయ్యారో వారందరికీ ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. కారణం ఏమంటె రైతులకు సంబంధించిన ప్రధానమైన సమస్యపై చర్చించేటువంటి అవకాశం, ప్రభుత్వం సమాధానం ఇచ్చే అవకాశం దొరికినందుకు ఆ రైతుల తరపున ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారిని ఇంత తొందరగా వదిలేది లేదు. ఒకటి, రెండు రోజుల్లో అగ్రికల్చర్ డిమాండ్స్ వస్తాయి.

SRI N. RAGHUVEERA REDDY: Sir, I am too glad. మిగిలిన రోజుల్లో అయినా రైతులకు సంబంధించిన ఇస్యూలు రోజూ తీసుకుని ఒకటి, రెండు గంటలపాటు సారవంతమైన చర్చ జరిగితే we will be too glad. రైతులు ఆందోళనలో ఉన్నారు. అంతా బ్రహ్మాండంగా ఉంది, రైతులకు ఇబ్బందులు ఏమీలేవు, మేము రైతులకు అంతా బ్రహ్మాండంగా చేశామని చెప్పుకోవటానికి మేము కూడా తయారుగాలేము. రైతు కష్టపడి పండించేది ఒక ఎత్తు అయితే సరుకు అమ్ముకోవటం మరొక ఎత్తు అవుతుంది. అవన్నీ ఈరోజే వచ్చాయని ఎవరైనా అంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. సమస్యలు ఉన్నాయి, ఈరోజుకు సమస్యలు ఉన్నాయి, లేవని కాదు. వీటికి సంబంధించి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందనే మాట ఈ సభద్వారా తెలియచేస్తున్నాను. చాలామంది సభ్యులు మంచి సూచనలు చేశారు. విమర్శలతో కూడి ఈ ప్రభుత్వం ఎటువంటి

చర్యలు తీసుకోవాలనే విషయాలు చెప్పటం జరిగింది. రైతులు కొంతమంది దళారులచేతిలో మోసపోతున్నారు. ప్రైవేటు వ్యాపారస్తులందరినీ ప్రక్కనపెట్టలేము. వారు లేకపోతే రైతుకు అమ్ముకోవటానికి సాధ్యం కాదు. ప్రభుత్వం అంతటినీ కొనలేదు. ఇంటర్‌వెన్షన్ వరకే ప్రభుత్వం చేయగలదు. మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయలేదు. మంచి వ్యాపారం చేసేవారు కూడా ఉన్నారు. నీతిగా, న్యాయంగా వ్యాపారం చేసేవారు ఉన్నారు. అయితే కొంతమంది దోపిడీ చేసేవారు కూడా ఉన్నారు. వారిని జాగ్రత్తగా గమనించండనే ఒక మాట చెప్పారు. రైతులలో అవగాహన పెంచటానికి ప్రయత్నించాలి. ఉదాహరణకు కాటన్ ఉన్నది. కాటన్‌లో మూడు, నాలుగు వెరైటీస్ ఉన్నాయి. కొంతమంది రైతులు అంతా కలిపి తీసుకువస్తున్నారు. మంచి ప్రత్తికి రావలసిన ధర రావటంలేదు. ఈరోజు రూ.1700 నుండి రూ.2010 వరకు సి.సి.ఐ. వారు ధర నిర్ణయించారు. దళారులు ఏవిధంగా చేస్తున్నారో దయాకరరావుగారు చెప్పారు. చాలా బాగా మాట్లాడారు. మేమేదో గొప్పగా చేశామని సర్టిఫికేట్ తీసుకోవటానికి తయారుగాలేమని ముందే చెప్పాను. రైతులను చైతన్యవంతులనుచేసి ఏవిధంగా సరుకు తీసుకురావాలి, అన్‌ఫెయిర్ ట్రేడర్స్ కబంధహస్తాలలో ఇరుక్కోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో వారిలో అవగాహన కల్పించేందుకై, చైతన్యవంతులను చేసేందుకై కార్యక్రమాలు నిర్వహించేందుకు ఒక్కొక్క జిల్లాకు రూ.5 లక్షలు చొప్పున 11 జిల్లాల కలెక్టర్లకు డబ్బు అందచేయటం జరిగింది. రూ.55 లక్షలు కేవలం వారిని చైతన్యవంతులను చేయటానికే కేటాయించటం జరిగింది.

మార్కెటింగ్ ఇన్‌టర్‌వెన్షన్ ఫండ్ కోసం రూ.500 కోట్లు పెడతామన్నారు కదా, దానిని ఏమి చేశారని అడిగారు. Yes, it is our commitment. రైతులకు సంబంధించి ఉన్న అనేకమైన విషయాలను ఒక మార్గంలోకి, ఒక గొడుగుక్రిందకు తీసుకురావాలనే ఆలోచన ఉన్నది. అగ్రికల్చర్ మరియు allied activities రైలుపట్టాల మాదిరిగా పార్లల్‌గా పోతున్నాయి. వీటన్నింటినీ ఒకే గొడుగుక్రిందకు తీసుకురావటానికి మైక్రో లెవల్లో, హైదరాబాద్ లెవెల్లో అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ తీసుకురావాలి. వ్యవసాయంలో ఏమిజరుగుతోందో ఇరిగేషన్‌వారికి తెలియదు, ఇరిగేషన్‌లో ఏమి జరుగుతోందో ఎలక్ట్రిసిటీవారికి తెలియదు, అక్కడ ఏమిజరుగుతోందో మార్కెటింగ్‌వారికి తెలియని పరిస్థితి నెలకొని ఉన్నది. వీటన్నింటినీ ఒక గొడుగుక్రిందకు తీసుకురావాలే ఉద్దేశ్యంతో, ప్రొడక్టివిటి పెంచాలి అదేవిధంగా మార్కెటింగ్‌లో ఎక్స్‌ప్లాయిటేషన్ తగ్గాలి, వేల్యూ ఎడిషన్ తీసుకురావాలనే ఉద్దేశ్యాలతో అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మీ అందరి సలహాలు తీసుకుంటారు. ఈ అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ ఫామ్‌చేసేప్పుడు మీ అందరి సలహాలు తీసుకుని ఆవిధంగా మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ ఫండ్, ఇంకొకటి, ఇంకొకటి చేసే అవకాశం ఉన్నది.

దయాకరరావుగారు మాట్లాడుతూ రూ.700 కోట్లు చిల్లీస్‌లో నష్టం వచ్చిందని అన్నారు. ఇప్పటివరకు మొత్తం మార్కెట్‌లో సేల్ అయిన సరుకు విలువే రూ.700 కోట్లు లేదు. అందుచేత రూ.700 కోట్లు నష్టం వచ్చిందనే మాట కరెక్ట్ కాదు. జలగం వెంకట్రావుగారు మాట్లాడుతూ ఇప్పటివరకు చిల్లీస్‌లో కేవలం 5% మాత్రమే సేల్ అయినదని అన్నారు.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా,............(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: నేను క్లారిఫికేషన్ చెబుతున్నాను. You will be losing your time.

మిష్టర్ స్పీకర్: దయాకరరావుగారూ, కూర్చోండి. మినిష్టర్‌గారూ, మీరు కంటిన్యూ చేయండి.

SRI N. RAGHUVEERA REDDY: I will go by your direction sir. ఈనాడు ఎమ్.ఎస్.పి.ని నిర్ణయించటంలో స్టేట్ పాత్ర ఏమిటని జలగం వెంకట్రావుగారు అడిగారు. ఇందులో స్టేట్‌పాత్ర ఏమిటి, రైతులపాత్ర ఏమిటి అనేవి చాలా ప్రధానమైన అంశాలు. ఇప్పటివరకు స్టేట్‌పాత్ర ఎంతవరకు ఉందంటే ఎమ్.ఎస్.పి. ఎంత ఉండాలనేది రికమండ్ చేయగలదు.

నిర్ణయించటంలో కీలకపాత్ర రాష్ట్రాలకు లేదనేది నిజమే. రైతులను కూడా ఇందులో భాగస్వాములను చేయాలని వెంకటనర్సయ్యగారు చెప్పారు. ఇవి మంచి సలహాలు. ఈ విషయాలను తప్పనిసరిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతుంది. ధరలు నిర్ణయించటం హేతుబద్దంగా లేదనేది మేము కూడా ఒప్పుకుంటాము. ఈనాడు రాష్ట్రానికి, రాష్ట్రానికి కల్టివేషన్ కాస్ట్స్ డిఫర్ అవుతున్నాయి. మనకంటే కొన్ని రాష్ట్రాల్లో తక్కువగా ఉంటుంది, ఎక్కువగా ఉంటుంది. అంతదాకా ఎందుకు, మన రాష్ట్రంలోనే ఒక జిల్లాకు మరొక జిల్లాకు మధ్యనే డిఫరెన్స్ వస్తోంది. ఇవన్నీ హేతబద్దం చేయాలంటే కేంద్రప్రభుత్వంతో మాట్లాడాలి. ఐటమ్‌వైజ్, కమోడిటీవైజ్ నేను మరలా చెబుతాను. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించమని అంటున్నారు. మార్క్‌ఫెడ్ ఇప్పటికే చాలావరకు ఇంటర్‌వీన్ అయినదనే విషయాన్ని మనవిచేస్తున్నాను.

మ.12.40

అధ్యక్షా, ప్రతాప్ రెడ్డి గారు ఎం ఎస్ పి ని సకాలంలో వెల్లడించడం లేదు, ఖరీఫ్ సీజన్ అయిపోయిన తరువాత కూడా ఎం ఎస్ పి డిక్లేర్ చేయలేని పరిస్థితి వుంది కాబట్టి దీనిని సకాలంలో వెల్లడించాలని ఒక ముఖ్యమైన అంశం గురించి చెప్పారు. ఇది కరెక్టే. అందుకే గౌ.ముఖ్యమంత్రి గారు ఇదివరకే ఎం ఎస్ పి ని ఖరీఫ్‌కు ముందే డిక్లేర్ చేయమని కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులతో మాట్లాడారు. దీని వల్ల రైతులకు దేనికి ధర వుంటే ఆ పంటను పండించుకోడానికి ఒక ఆప్షన్ వుంటుందని గమనించి దీనిపై కేంద్రంతో ఇంకొకసారి కూడా మాట్లాడవలసిన అవసరముంది. ఈ రోజు రైతు బంధు, బ్యాంకర్స్ పెడ్జ్ లోన్స్ గురించి కొమిరెడ్డి రాములుగారు మాట్లాడారు. దీని కోసం రు. 100 కోట్లను కేటాయించి మొదటి మూడు నెలలలో ఏ మాత్రం వడ్డీ లేకుండా, ఆ తరువాత నామ మాత్రం వడ్డీతో ఇవ్వడానికి చర్యలు తీసుకుంటాము. ఇక వెంకటరమణ గారు వేయింగ్ మెషీన్స్ వల్ల చాలా మోసాలు జరుగుతున్నాయన్నారు. అందుకే ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్స్‌ను ఉపయోగించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అదేవిధంగా కిషన్ రెడ్డి గారు వ్యవసాయం జూదమని మాట్లాడారన్నారు. Yes, I mean it. ప్రత్యేకించి మెట్ట ప్రాంతాల్లోని రైతుల పరిస్థితి ఈ రోజు చాలా అధ్వాన్నంగా వుంది.We need not shy away. It is a fact. ఆ విధంగా రైతులు ఎన్నో ఈతి బాధలను ఎదుర్కొంటున్నారు. వారిని ఆ బాధలనుండి బైటికి తీసుకురాడానికి ప్రయత్నాలు చేయవలసిన అవసరముంది. అదేవిధంగా వాల్యూ అడిషన్ తీసుకురావడం గురించి కొట్టు సత్యనారాయణ తదితరులు ప్రస్తావించారు. కొందరు సభ్యులు అసలు మార్కెట్ యార్డ్‌లలో మాయిశ్చర్ చేయడానికి అవసరమైన ఎక్విప్‌మెంట్స్ లేని విషయాన్ని ప్రస్తావించారు. మార్కెట్ యార్డ్‌లలో వాటిని ఏర్పాటు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాము. కరణం బలరామ కృష్ణమూర్తి గారు టొబాకో బ్యారన్లను కర్నాటక వాళ్లు రెగ్యులరైజ్ చేసుకున్నారు. మనం కూడా ఈ విధంగా నిర్లిప్తంగా వుండడానికి వీలు లేదన్నారు.Definitely, we will take it up. Appropriate levelsలో దాని కోసం ప్రయత్నం చేయడం జరుగుతుంది. Shifting of Tobacco Board గురించి అడిగారు. ఇప్పటికే గౌ.ముఖ్యమంత్రి గారు కేంద్రంతో మాట్లాడడం జరిగింది. అది షిఫ్ట్ కాకుండా వుండేదానికి మా ప్రయత్నం తప్పకుండా చేయడం జరుగుతుంది. అధ్యక్షా, ఒక్కొక్క కమోడిటీ గురించి చూసినట్లయితే చిల్లీస్‌కు సంబంధించి ఈ రోజు 5.42 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి కాగలదని అంచనా వేయడం జరిగింది. ఇప్పటికే దాదాపు ఐదు శాతం అంటే 30 వేల టన్నులు సేల్ కావడం జరిగింది. మిగిలిన 95 శాతం సేల్ కావలసి వుంది. మొదట రు.2600 ధరతో స్టార్ట్ అయింది. నేను యావరేజ్‌గా చెపుతున్నాను. రు. 2000 వరకు వుంది. ఎందుకంటే దీనికి కొన్ని ప్రధాన కారణాలున్నాయి. నేను ఇవి చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేయడం లేదు. దీనిపై ఒక అధ్యయనం చేసి చూసినట్లయితే 70 - 80% of our export is mostly Sri Lanka and Bangladesh. మన మిరపకాయలు 70 నుండి 80 శాతం శ్రీలంక, బాంగ్లాదేశ్‌లకు ఎక్స్‌పోర్ట్ అవుతాయి. ఈ మధ్య శ్రీలంకలో వచ్చిన సునామీ వల్లనూ మరియు బాంగ్లాదేశ్ వాళ్లు చైనా నుండి దిగుమతి చేసుకోవడం వల్లనూ ఈ రోజు అక్కడ ఒక గ్లట్ ఏర్పడింది. అంతేకాకుండా ప్రస్తుతం దాదాపు పది లక్షల బ్యాగ్స్ మిర్చి కోల్డ్ స్టోరేజీలలో వుండిపోయింది. ఈ రోజున 90 కోల్డ్‌స్టోరేజీలలో దాదాపు మూడున్నర లక్షల టన్నుల కెపాసిటీ వున్న ఈ స్టోరేజీలలోదాదాపు వన్ థర్డ్ పాత స్టాక్ క్యారీ అవుతున్నది. పైగా గత సంవత్సరంలో కేంద్రప్రభుత్వం సహకరించకపోవడం వల్ల నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు ఆలస్యం అయ్యింది. అందువల్ల మా ప్రభుత్వం వచ్చిన తరువాత ధరలు నిర్దారించి కొనుగోలు

చేయడం ప్రారంభించి రు. 90 కోట్ల విలువైన చిల్లీస్‌ను రు. 2700 ధరతో కొనుగోలు చేయడం జరిగింది. ఈ రోజు అది రు. 1500 లకు కూడా అమ్ముడుపోవడం లేదు. as on today, అది అమ్మాలంటే దానిపై రు. 55 నుండి 60 కోట్ల వరకు నికరంగా నష్టం వచ్చే పరిస్థితి వుంది. అయినా రైతుల కోసం ఆ నష్టం గురించి పెద్దగా బాదర్ కావలసిన అవసరం లేదు. అంతే కాకుండా ఈ రోజు దీనికి ఎం ఎస్ పి అనేది లేదు.It is only Market Intervention Scheme. కేవలం మార్కెట్ ఇంటర్వెన్షన్ మాత్రమే దీనిపై చేయాలి. కాబట్టి It is the responsibility of the State Government. అధ్యక్షా, గతంలో మీరు చూశారు. ఈ మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం అనేది స్వర్గీయ కోట్ల విజయభాస్కరరెడ్డి గారి టైంలో స్టార్ట్ అయ్యింది.

(తెలుగుదేశం సభ్యులచే అంతరాయం)

అయ్యా, నేనేం అన్నాను? మీరు చెయ్యలేదని అన్నానా? అధ్యక్షా, ఆ తరువాత కూడా గత ప్రభుత్వాలలో ఈ (MIS) మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కొనసాగుతూ వచ్చింది. గత ప్రభుత్వంలో కూడా చేశారు. అధ్యక్షా, రెండు ప్రధానమైన కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయాలి. ఒకటి గత సంవత్సరం కంటే టెన్ పర్సెంట్ పంట ఎక్కువ వుండాలి. కాని వాస్తవంగా చెప్పాలంటే గతం కంటే ప్రొడక్షన్ తగ్గింది. బికాజ్..... ఏరియా తగ్గింది. లాస్ట్‌టైం రెండు లక్షల 24 వేల హెక్టార్లలో పంట విస్తీర్ణం వుంటే ఈసంవత్సరం రెండు లక్షల 24 వేల హెక్టార్ల విస్తీర్ణం మాత్రమే వుంది. ప్రొడక్షన్ కూడా పోయిన సంవత్సరం 5 లక్షల 75 వేల మెట్రిక్ టన్నులుంటే ఈ సంవత్సరం 5 లక్షల 42 వేల మెట్రిక్ టన్నులుంది. కాని ప్రొడక్టివిటీ మాత్రం పెరిగింది. ఈ ప్రొడక్షన్ తగ్గడం వల్ల పది పర్సెంట్ ఎక్కువగా వుండాలి. కాని తగ్గింది. రెండవది..... రిడక్షన్ ఇన్ మార్కెట్ ప్రైస్ ప్రొడక్షన్ కూడా టెన్ పర్సెంట్ తగ్గాలి. ఎస్...... రెండో కండిషన్ పరిధి క్రిందికి మన ప్రొడక్షన్ రాదు. అయినా ఈ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించకపోతే, నాఫెడ్‌ను రంగంలోకి దించకపోతే మనం రైతులను పూర్తి స్థాయిలో ఆదుకోవడం కోసం ఈ రోజు తక్కువ వున్నప్పటికీ ఎక్కువ వున్నాయని మన ఫిగర్స్‌ను మానిపులేట్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపవలసి వచ్చింది.

(తెలుగు దేశం సభ్యులు డా. ఎన్.జనార్ధన రెడ్డి గారిచే అంతరాయం )

ఎస్....... రైతులకోసం ఆ విధంగా చేయవలసి వచ్చింది. మీరు చెప్పండి..... రైతుల కోసం ఆ విధంగా చేయనవసరం లేదని మీరు చెబుతారా? మేము మీ మాదిరి తేనె పూసిన కత్తులలాగా వుండలేము. మేము వాస్తవాలు వాస్తవాలుగానే చెబుతాము. ఈ రోజు నాఫెడ్ కూడా ఇంటర్‌వీన్ కావలసిన అవసరముంది. కాని కావడం లేదు. ఈ రోజు నాఫెడ్ కాని,భారత ప్రభుత్వం కాని పెట్టిన కండిషన్స్ బాగా లేవు. ఈ రోజు పంటలు పండించడంలో కాని, వాటికి తగిన ధరలు కల్పించడంలో కాని కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదు. అందువల్ల ఇదివరకే మన గౌ. ముఖ్యమంత్రి గారు కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ శరద్ పవార్ గారికి నాఫెడ్‌ను రంగంలోకి దించకపోతే రాష్ట్రంలోని రైతులు నష్టపోతారని, అందువల్ల నాఫెడ్‌ను ఖచ్చితంగా రంగంలోకి దించాలని కోరుతూ లెటర్ రాయడం జరిగింది. రెండు, మూడు సార్లు ఫోన్లో మాట్లాడడం కూడా జరిగింది. ఈ విషయంలో మాట్లాడడానికి గౌ.ముఖ్యమంత్రి గారు నన్ను కూడా ఢిల్లీ వెళ్లమని చెప్పడం జరిగింది. కాని ఇక్కడ అసెంబ్లీలో ఈ విషయం మీద డిస్కషన్ జరుగుతుండడం వల్ల వెళ్లలేకపోయాను. ఇక్కడ ఈ అంశం పై చర్చ పూర్తి అయిన తరువాత ఢిల్లీ వెళ్లి వారి సహకారాన్ని కోరడం జరుగుతుంది. నేను ఒకటే మనవి చేస్తున్నాను. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా It is the rsponsibility of the state government that డా. వై ఎస్ రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఖచ్చితంగా మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి చిల్లీస్‌ను కొనిపించే బాధ్యతను తీసుకుంటుందని చాలా స్పష్టంగా మనవి చేస్తున్నాను.

ఇదివరలో ఏమి చేసినప్పటికీ మేము ఈ విషయంలో ఇదివరకే కొంత నెగోషియేషన్స్ జరపడవం జరిగింది. అయితే ధరలు తక్కువగా వుండడం వల్లఅమ్మితే రైతులు నష్టపోతారని, అందువల్ల రైతులు తొందరపడి తక్కువ ధరలకు అమ్ముకోకుండా వాటిని మంచిధర వచ్చే వరకు.....not necessarily in Government storages....... ఎక్కడైనా సరే.... ఒకవేళ ప్రభుత్వ

కోల్డ్‌స్టోరేజీలు లభ్యం కాకపోతే ప్రైవేట్ కోల్డ్ స్టోరేజీలలనైనా మూడు నాలుగు నెలల పాటు వుంచుకోవాలని ఆ తరువాత పంటకు లాభసాటి ధరలు వచ్చే అవకాశం వుంటుంది కాబట్టి తమ సరుకు అమ్ముడు పోయిన తరువాత తీర్చే విధంగా రైతులకు రు. 75 వేల వరకు రుణ సౌకర్యం కల్పించడం జరుగుతుంది.

మ.12.50

ఇంట్రెస్ట్ ఫ్రీ లోనుగా రైతులకు ఇవ్వడం జరిగింది. ఆ ఫెసిలిటీ ఇప్పటికే ఇచ్చాం, ఇప్పటి వరకు మూడు, మూడున్నర కోట్ల రూపాయలు రైతులు దాని కోసం ఉపయోగించుకోవడం జరిగింది. దీనికి రూ. 100 కోట్లైనా ఈరోజు ఎక్సర్‌సైజ్ చేయడానికి తయారుగా వున్నాం . అటువంటి ఏర్పాటు కూడా చేశాం . ఇది వరకే చీఫ్ సెక్రటరీగారు స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కాన్ఫరెన్స్ పెట్టి, రాష్ట్రంలోని బ్యాంకర్స్‌తో మాట్లాడి లిబరల్‌గా తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వమని వారిని కోరడం జరిగింది. దానికి బ్యాంకర్స్ అందరూ కూడా ఒప్పుకున్నారు. చిల్లీస్‌కు సంబంధించి ఈరోజు మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కోసం వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించడం జరుగుతుంది. రేపు గుంటూరుకు కూడా వెళుతున్నాం, అక్కడ రీజినల్ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ కూడా వుంది . నేను, నాతోబాటు వున్న ఎంఎల్‌ఏ లు అందరమూ కలిసి మార్కెట్ యార్డుకు పోయి రైతులతో నేరుగా మాట్లాడి ఈ ప్రభుత్వం వీలైనంతవరకు వారికి సహకరిస్తుందని చెప్పే ప్రయత్నం చేస్తాం .

రాష్ట్రంలో ఈ సంవత్సరం కాటన్ 18.98 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయింది, చాలా ఎక్కువగా ఉత్పత్తి అయింది. అందులో ఇప్పటికే 16.68 లక్షల మెట్రిక్ టన్నులను రైతులు అమ్మారు . ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే ఉంది. ఇక్కడ మాత్రం ఒక విషయం చెప్పాలి. గత సంవత్సరం సిసిఐ కేవలం మన రాష్ట్రంలో ఒక లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారు సిసిఐ ఛైర్మన్ విశ్వనాథ్‌ను పిలిపించి పర్సనల్‌గా తన ఛేంబర్‌లో మాట్లాడారు. అంతేగాకుండా వఘేలా తో కూడా మాట్లాడడం జరిగింది. ముఖ్యమంత్రిగారి ఇంటర్‌వెన్షన్ వల్ల సిసిఐ అనూహ్యంగా రాష్ట్రంలో 6.13 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని పెద్ద ఎత్తున కొనుగోలు చేయడం జరిగింది. సిసిఐ దేశం మొత్తం మీద కేవలం 11.5 లక్షల మెట్రిక్ టన్నుల కాటన్ ను ప్రొక్యూర్ చేస్తే , అందులో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచే 6.13 లక్షల మెట్రిక్ టన్నులు ప్రొక్యూర్ చేశారు. It is more than 60% of the total procurement. దేశంలో కంటె మన రాష్ట్రం నుంచే ఎక్కువ కొన్నారనే విషయాన్ని సభాదృష్టికి తీసుకొస్తున్నాను. ఎఫ్ఏక్యు ఏదైతే వుందో ఆ క్వాలిటీకి లోబడే అందరు రైతులు అమ్మారు. ఇంకా రైతుల దగ్గర మహా వుంటే ఒక పది శాతం వుంటుంది. మొన్న ఫిబ్రవరి 28 చివరి తేదీ, ఆ తర్వాత కొనమన్నారు, అంతకు ముందు కూడా వన్ వీక్ మాత్రమే కొంటామన్నారు. 62 కొనుగోలు కేంద్రాలను పెట్టడం జరిగింది. ముఖ్యమంత్రిగారి చొరవ వల్ల తేదీని ఎక్స్‌టెండ్ చేశారు. నిన్న మళ్లీ వఘేలా గారు ఎస్యూరెన్స్ ఇచ్చారు, చివరి గ్రాము పత్తి వరకు ఈ రాష్ట్ర రైతుల నుంచి కొంటామనే ఎస్యూరెన్స్ ఇచ్చారు. మార్కెట్ యార్డు నుంచి జిన్నింగ్ మిల్లుకు గన్నీ బ్యాగ్స్‌లో తరలించే నిమిత్తం ఆ చార్జెస్ భారాన్ని కూడా గతంలో రైతుల మీద మోపారు. అయితే ఈ సంవత్సరం ముఖ్యమంత్రిగారి ఇంటర్‌వెన్షన్ వల్ల రైతులకు ఒక్కొక్క క్వింటాళుకు రూ. 60 ల లాభం చేకూరిందనే విషయాన్ని సభా దృష్టికి తీసుకొస్తున్నాను. ఈరోజు బి–క్వాలిటీ కాటన్ కొంత మార్కెటులో ఉండిపోయింది. దాన్ని కొనడానికి సిసిఐ వాళ్లు కొంచెం వెనకంజ వేస్తున్నారు. కొంచెం క్వాలిటీ స్టాండర్డ్స్‌ను తగ్గించి, అవసరమైతే ఒక పది రూపాయలు రేటు తగ్గించి కొనాలని, దాన్ని కొనకపోతే రైతులు ఇబ్బంది పడతారనే విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు కేంద్ర మంత్రితో మాట్లాడారు. వాళ్లు కూడా పాజిటివ్‌గా స్పందించారు. రేపో, ఎల్లుండో ఢిల్లీకి పోయి దాని విషయంలో కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు కోరుతామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ప్యాడీకి సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. లెవీకి సంబంధించిన పర్సంటేజీ 50 శాతం నుంచి 75 శాతానికి పెంచాలని గత ఐదారు సంవత్సరాల నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని ఈ సంవత్సరం ప్రభుత్వం ప్రత్యేకమైన చొరవ తీసుకొని దాన్ని 75 శాతానికి పెంచడం వల్ల గతంలో బి–గ్రేడుకు ఎంఎస్‌పి క్వింటా

ళుకు రూ. 560 లుంటే, ఈనాడు మార్కెటులో రూ. 600 లు మార్కెటులో వుంది. ఎ– గ్రేడుకు గతంలో ఎంఎస్పి రూ. 590లుంటే ఈరోజు రూ. 750లు మార్కెటులో వుంది. ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల ప్యాడీ వరకు ఎటువంటి ప్రాబ్లం లేదని మనవి చేస్తున్నాను .

అధ్యక్షా, ఈరోజు షుగర్‌కు సంబంధించి కొంత మాట్లాడారు. గతంలో కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌ను మూసేశారు, అమ్మారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీస్‌ను అమ్మేస్తున్నారు . అయితే డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చిన టువంటి మాట ప్రకారం ఈరోజు కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌ను మళ్లీ ఓపెన్ చేయడం జరిగింది including the Co-operative Sugar Factories in Chittoor District . చిత్తూరు జిల్లాలో వున్న రెండు కోఆపరేటివ్ షుగర్ మిల్స్‌ను ఆ జిల్లా నుంచే వచ్చిన ముఖ్యమంత్రిగారు గతంలో మూసేస్తే, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు వాటిని తిరిగి తెరిపించిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఈరోజు రైతులకు పేమెంటు కూడా కేవలం 14 రోజుల లోపటే అక్కడ ఫ్యాక్టరీల నుంచి ఇచ్చే విధంగా మేము చర్యలు తీసుకున్నాం . 8.5శాతం వుండే దానికి మెట్రిక్ టన్నుకు రూ. 745లు వాళ్లకు ఇవ్వడమే గాకుండా , ఒక్కొక్క మెట్రిక్ టన్నుకు పర్చేజ్ ట్యాక్స్ ఏదైతే వుందో దాని మీద కూడా ఈరోజు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని రైతులకు అనుకూలంగా వుండాలని చెప్పి, whatever is fixed by the Govt. of India,దానికి అదనంగా మెట్రిక్ టన్నుకు మరో రూ. 60 లు వాళ్లకు చెందేలా చేయడం జరిగింది.

చింతపండు విషయంలో ఈరోజు ప్రత్యేకించి గిరిజన ఏరియాలో వుండే వాళ్లు ఇబ్బందులో వున్నారనే విషయం మా దృష్టికి వచ్చింది . గౌరవ ముఖ్యమంత్రిగారు సంబధిత అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, వెలుగు ప్రోగ్రాం అమలు చేసే వాళ్ల ద్వారా దాన్ని ప్రొక్యూర్ చేయాలని చెప్పి వాళ్లకు రూ. 3కోట్లు ఇవ్వడం జరిగింది. విలేజ్ ఆర్గనైజేషన్స్ ద్వారా చింతపండును వెంటనే కొనమని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గిరిజన ఏరియాలో ఇబ్బంది లేకుండా చింతపండును పూర్తి స్థాయిలో కొనడం జరుగుతుందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ టొబాకోకు సంబంధించి చాలా ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు . ఈరోజు20 ప్లాట్‌ఫార్మ్స్ కు ఆక్షన్ ఓపెన్ చేయడం జరిగింది. కేవలం ఏడుగురు మాత్రమే ఆక్షన్‌లో వస్తున్నారు. ఇంతవరకు జరిగిన క్రయవిక్రయాల చాలా తక్కువగా వున్నాయనే విషయం మా నోటీసుకు వచ్చింది. దీనికి కారణం ఎవరో ప్రధాన ప్రతిపక్షం వాళ్లు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుంది. ఆరోజు పొగాకు కు సంబంధించి క్రాప్ హాలిడేను డిక్లేర్ చేసి పరోక్షంగా కర్ణాటకలో పెరగడానికి అవకాశం ఇచ్చినటువంటి వాళ్లెవరు? దయచేసి ఆ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. ఈరోజు పొగాకు రైతులను కాపాడాలి . అయ్యా, మీ ప్రభుత్వం ఉన్నపుడు రైతులు పొగాకును రోడ్లమీదకు తీసుకొచ్చి కాల్చివేస్తే, అప్పుడు మీరెవరిని కాల్చారు? నలుగురు రైతులను పోలీసులతో కాల్పించారు. ఆ విషయాన్ని మరచిపోవద్దు . ఈరోజు మళ్లీ ఈవిధంగా మాట్లాడం సరైనది కాదు. నేను ఒకటే ఎస్యూరెన్స్ ఇస్తున్నాను, తప్పకుండా టొబాకో బోర్డుతో మాట్లాడుతాం . ఈరోజు కమలనాథ్ గారితో మాట్లాడడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు ట్రై చేశారు, కాని ఆయన అబ్రాడ్‌లో వున్నారని తెలిసింది, బహుశా ఆయన సోమ, లేదా మంగళవారం వస్తారు, రాగానే వారితో మాట్లాడడం జరుగుతుంది. టొబాకో బోర్డు షిఫ్ట్ అయ్యే సమస్యే లేదు. దానికి సంబంధించి కూడా we will take all steps. ఈ పొగాకు ను కొనడానికి వాళ్లను ఇంటర్‌వీన్ చేయడం, ఎక్కువ మంది ట్రేడర్స్‌ను తీసుకరావడానికి పొగాకు బోర్డును అప్రమత్తం చేసి ఖచ్చితంగా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
మ.1.00

ఫ్రమ్ గవర్నమెంట్ సైడ్, వీళ్లందరిని ఎమ్ఎస్పి కాని రైతుల సరుకును అమ్మే విషయంలో ఎక్స్‌ప్లాయిటేషన్ విషయంలో all the things are seized.మాకు అన్ని విషయాలు తెలుసు. ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాము. ముఖ్యమంత్రిగారు,

సంబందిత అధికారులు సమీక్ష చేస్తున్నారు. We will take all such steps to protect the larger interests of the farmers.

శ్రీ ఇ.దయాకర రావుః అధ్యక్షా, సభ్యులందరూ చాలా ఇంట్రస్ట్‌గా విన్నారు. రఘువీరారెడ్డి గారిని గాలి మాటలు చెప్పకండి, కొంచెం వాస్తవాలు చెప్పమని అడిగాము. రైతులకు అక్కరకొచ్చే విషయాలు చెప్పమని మొదలే రెక్వెస్ట్ చేశాము. స్పెసిఫిక్‌గా ఏదైనా హామీ ఇచ్చారా, మీరే చెప్పండి. కాటన్‌కు, మిర్చికి, పసుపుకు సంబందించి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆ మూడే కాకుండా పొగాకుకు సంబంధించి కూడా రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. మిర్చిని మార్కెట్‌లో దించుతామంటున్నారు. ఇప్పటి వరకు 20 శాతం అయిపోయింది. రు.750 కోట్లు నష్టపోతారంటే తప్పు అర్థం చేసుకున్నారు. ఇంతవరకు అమ్మింది కాదు. మొత్తం ఇదే రేటుకు అమ్మితే రు.750 కోట్లు నష్టపోతారు. కాటన్ రు.1900కోట్లు నష్టపోయారు. ఇంకా 20 శాతం రైతుల వద్ద ఉంది. సుమారు రు.3 వేల కోట్లు నష్టపోతున్నారని చెప్పాము. అది వాస్తవమా, కాదా? చెప్పలేదు. మిర్చిని మార్కెట్ నుండి ఎప్పుడు దింపుతారు? ఏ రేటుకు కొంటారు? పోయినసారి మేము కొన్నామా, లేదా? అక్కడికి వెళితే చెబుతారు. మీరు వరంగల్‌కు వస్తే, రైతుల బాధ అర్థం చేసుకుంటారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఎన్ని క్వింటాల్స్ కొనిపించగలుగుతారు? ఎంత రేటు పెట్టగలరు. క్లారిటీ ఇప్పించండి. కాటన్ రు.1900 కోట్లు నష్టపోయారు. సిసిఐ ద్వారా ఎంత రేటుకు కొనిపించగలరు? సిసిఐ నుండి క్వింటాల్ రు.2010లకు రాష్ట్రంలో ఒక్క క్వింటాల్ అయినా కొన్నారా? సిసిఐ ద్వారా రాష్ట్రంలో , దేశంలో ఎవరైనా కొన్నారా? లక్ష్మీనారాయణగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు., రఘువీరా రెడ్డిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కొనలేదని అనడం లేదు. కాని రైతులకు లాభం జరిగిందా? మీరు ఏ రేటుకు కొన్నారు? క్వింటాల్ ధర రు.1600, రు.1700 లకు మధ్యదళారుల దగ్గర కొన్నారు. కొన్ని చోట్ల రు.1900లకు క్వింటాల్ కొన్నారు. రేపు కాటన్ ఎంతవరకు కొనిపించగలుగుతారు? 25 ఎమ్ఎమ్, 30 ఎమ్ఎమ్ కొనే పరిస్థితి లేదు. 25 ఎమ్ఎమ్ కొన్నామని ఆర్డర్సు తెచ్చాము. సిసిఐ ద్వారా కొంటామని చెప్పారు. దయచేసి 25 ఎమ్ఎమ్ కొన్నట్లుగా రేటు చూపించినా నేను అంగీకరిస్తాను. జిద్దుకు పోవడం లేదు. మార్కెట్‌లో ఇంటర్‌వెన్షన్ ఫండ్ పెడతామని అన్నారు. మహారాష్ట్రలో రు.500 కోట్లు పెట్టారు. మీరు కూడా కాంగ్రెసు పార్టీ ప్రణాళికలో పెట్టారు. అది ఎంత పెడతారు? మీరు ఎంత పెడతారో క్లియర్‌గా చెప్పాలి. ఇది అందరికి అవసరం . రు.490లు మహారాష్ట్రలో ప్రత్తికి మద్దతు ధర ఇచ్చి కొంటున్నారు. రు.2010లు ఉంటే రు.2500లకు కొంటున్నారు. ఆదిలాబాదు రైతులు అక్కడికి వెళ్లి అమ్ముతున్నారు. ఎంత ఫండ్ పెడతారు? క్వింటాల్‌కు ఎంత రేటు ఇస్తారు.

/అంతరాయం/

అధ్యక్షా, మీరు కూడా రైతు కుటుంబంలో పుట్టారు. మీకు కూడా రైతులంటే ప్రేమ, అభిమానం ఉంది. ఇంకొకటి అసత్యం చెప్పారు. కోల్డ్ స్టోరేజ్‌లో మీ సర్కిల్ పెడితే 75 శాతం ప్రయివేటు నుండి కల్పిస్తామని అన్నారు. ఇది 3,4 ఏళ్ల నుండి ఉంది. రైతులు కోల్డ్ స్టోరేజ్‌లలో పెట్టుకుంటున్నారు. మీరు ఆ అవకాశం ఇప్పటి వరకు ఇవ్వలేదు. గత సంవత్సరం వరంగల్ జిల్లాలో రు.3 కోట్ల వరకు ఇచ్చారు. మీరు రికార్డు చూడండి. అన్ని జిల్లాల్లో ఇచ్చారు. గుంటూరు జిల్లాలో ఇచ్చారు. రైతు బందు స్కీమ్ ఇచ్చారు. కోల్డ్ స్టోరేజ్‌లో 75 శాతం ఇంట్రస్టు మినహాయింపు ఇచ్చాము. 2,3 సంవత్సరాల నుండి ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. అది చెప్పలేకపోతున్నారు. మీరు కొత్తగా ఇస్తున్నామని చెబుతున్నారు. నాదగ్గర రికార్డు ఉంది. స్పీకర్‌గారి ద్వారా పంపిస్తాను చూడండి. జిల్లా మంత్రిగారు, కన్‌సర్డ్ ఎమ్ఎల్ఎ, జాయింట్ కలెక్టర్, ఆల్ పార్టీస్ నుండి ఒక్కొకరిని వేయడం , అక్కడ రేటు ఎంత ఉంటుందనే సమాచారం ప్రభుత్వానికి చెప్పే వారు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యాన అది పని చేస్తుంది. సిపిఐ, సిపిఎమ్ వారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. వారు రాష్ట్ర లెవెల్‌లో ఉద్యమం చేపట్ట బోతున్నారు. వారు అసెంబ్లీకి వస్తే నోరు మెదపలేకపోతున్నారు. నర్సింహయ్యగారు, వెంకట రెడ్డిగారు మీరు అర్థం చేసుకోండి. మార్క్‌ఫెడ్ ద్వారా ఎంతకు కొంటారో చెప్పమనండి. రు.1900 కోట్లు పత్తి రైతులు నష్టపోయారు. రేపు వారంతా ఆత్మహత్యలు చేసుకుంటారు. రు.1400 వరకు కాడా అమ్మారు. అమ్ముకున్న వాళ్లకు రు2000 పడేట్టు నష్ట పరిహారం ఇప్పించే ఏర్పాటు

చేయాలని కోరుతున్నాను. గతంలో దేశవాళి మిర్చి రు.3800 తీసుకున్నారు. టమాటా మిర్చి రు.5200కు అమ్మారు. అది చాలా తక్కువ మంది వేస్తారు. రు.5200 ఇప్పించమని అనడం లేదు. రైతులకు దేశవాళి మిర్చికి కనీసం రు.3000 పడేట్టు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు. మీరు రైతుల పేరు పెట్టుకొని వచ్చారు. ప్రిస్టేజ్ అనడం లేదు. దానిని నిలబెట్టుకోండి. యతేస్కం చేయడం లేదు. రైతులను కాపాడండి. అవసరమైతే వరంగల్‌కు వస్తే నేను స్వాగతిస్తాను. రైతులతో మాట్లాడిస్తాను. వారి బాధలు వినండి. బుధవారం నాడు ఏ నిర్ణయం తీసుకుంటారో............

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారిని ఒక విషయం స్పష్టంగా అడగదలచుకున్నాను. వ్యవసాయ ఉత్పత్తికి ఆన్సర్ ఎంతో గొప్పగా ఉంటుందని అనుకున్నాను. కూరగాయలు, పండ్ల తోటలు వ్యవసాయ ఉత్పత్తుల క్రిందికి వస్తాయా? పరిశ్రమల ఉత్పత్తులు అవుతాయా? ఈ రోజుఒక్కో మనిషి 200 గ్రాములు కూరగాయలు పర్ డే తినాలని ఎకానామిక్ సర్వే చెబుతుంది. ఇది మీ అధికారుల దృష్టికి రాలేదా? తోటలు జిఎస్‌డిపిలో 4.0 శాతం మన వ్యవసాయానికి సంబంధించిన ఆదాయంలో ఉంది. అది మీ దృష్టికి రాలేదా? 14 లక్షల హెక్టార్సు సేధ్యంలో ఉంది. రైతులు అల్లాడుతున్నారు. నిమ్మకు మార్కెట్ లేదు. బత్తాయికి మార్కెట్ ఉంది కాని అడ్డికి పావుశేరు తీసుకుంటున్నారు. ఇది రఘువీరా రెడ్డిగారి దృష్టి లోపం అనడం లేదు. అధికారులు ఏరకంగా ఉన్నారో గమనించండి. దీనికి సంబంధించి ఏదైనా వివరణ ఇస్తారా, చెప్పండి.
మ.1.10 .

అధ్యక్షా, ఇకపోతే మిర్చికి సంబంధించి ఒక్క విషయం ఏమిటంటే గత సంవత్సరం మూడువేల రూపాయల వరకు ధర వచ్చింది, ఈ సంవత్సరము 1300, 1700 రూపాయలు మాత్రమే వున్నది. ఇప్పటి వరకూ కూడా కనీస మద్దతు ధర ప్రకటించలేదు. అది ప్రకటిస్తారా, లేదా? ప్రత్తికి సంబంధించి ఎన్ని గొప్పలు చెప్పుకున్నా పోయినసారి 2800,2900 రూపాయల వరకూ అందింది. ప్రత్తి పంట ఒక లక్ష టన్నుల వరకూ వుంది. గతసారి సిసిఏ.,ని ఉపయోగించుకున్న వారు లేరు. వారు కొనే 2500 రూపాయల కంటే మాకు 200,300 రూపాయలు ఎక్కువ వచ్చేది. అందుకని సిసిఏ., ఇంటర్‌వెన్షన్ అవసరం లేకుండా పోయింది. ప్రభుత్వం యొక్క ఇంటర్‌వెన్షన్ అవసరం లేకుండా పోయింది. ఈ రోజున నేను అనేది ఏమిటంటే ప్రత్తికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం వారు ప్రత్యేకంగా 490 కోట్ల రూపాయల వరకూ ఇంటర్‌వెన్షన్ మార్కెట్ కోసం ఇచ్చి వున్నారు. అక్కడ కాటన్ పరిశ్రమలు ఎక్కువగా వున్నాయి. బట్టల పరిశ్రమలు ఎక్కువగా వున్నాయి. వారు అక్కడి కంపెనీల వారితో ముందే ఒక ఒప్పందాన్ని చేసుకున్నారు. ఏరియావైజ్‌గా విత్తనాలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకోసం మీరేమైనా ప్రయత్నం చేశారా? లేదు. ఈ విషయాలను గురించి ఒక్కసారి ఆలోచించండి. నిన్న అధికారులతో మాట్లాడినప్పుడు ఈ రకమైన ప్రయత్నం వున్నట్లు తెలుస్తుంది. దీని పైన ఎక్కువ శ్రమ పడవలసిన అవసరం వుంది. ప్రత్తికి సంబంధించి అసలు చేయలేదని నేను అనను. ప్రత్యేకంగా మా పార్టీ వైపు నుండి వెళ్లి ముఖ్యమంత్రిగారిని కలిశాము. బేల్‌కి ఇవ్వవలసిన 60 రూపాయల ధర గురించి ఎప్పటి నుండో చెబుతున్నా, గత సంవత్సరము నుండి చెబుతున్నా ఈసారి వచ్చింది. ప్రత్యేకంగా నకిరేకల్ మార్కెట్‌లో వారికి కావలసినది మొత్తం రాష్ట్రానికే వచ్చింది. అంతవరకూ ధన్యవాదాలు. కాని ప్రత్తికి సంబంధించి కొనడానికి సిసిఏ., ఇరవై ఆరు చిక్కులు పెడుతుంది. ఈరోజున ఉత్పత్తి ఎక్కువగా వుంది. ఈ సంవత్సరము ప్రత్తి ఉత్పత్తి చైనాలో వచ్చింది, జపాన్‌లో వచ్చింది, అమెరికాలో వచ్చింది. అంతటా వచ్చింది. దీనికి సంబంధించి మీయొక్క ఇంటర్‌వెన్షన్ వున్నట్లయితే అధిక లాభాలు వచ్చేవి. అధికారుల నిర్లక్ష్యం ఎక్కువగా వుంది. సిసిఏ.,కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి మీరు ఏమీ చేయలేదు. ఎప్పటికైనా మానిటర్ చేయవలసినదే. కాని ఇది చేయకపోవడం వలన అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వం వారిని కదిలిస్తుందా, లేదా? అనేది ఒక భాగం.

( డా.యన్. జనార్థన రెడ్డి నుండి అంతరాయం )

ఎందుకు తొందర పడతావు జనార్ధన రెడ్డి, ఈ ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలే అయింది. అధికారులకు నువ్వు చెప్పి పోయావులే. ఈ ప్రత్తికి సంబంధించి ప్రభుత్వం ఏమీ చేయకపోయినట్లయితే రైతులకు చాలా నష్టం వచ్చే పరిస్థితి వుంది. నకిరేకల్ మార్కెట్‌లోకి పదివేల క్వింటాళ్లు ప్రత్తి వచ్చింది. అక్కడ వున్న మార్కెట్ అధికారులు, జిల్లా అధికారుల వెంటబడితే కొంత మంది ప్రైవేటు ట్రేడర్స్‌ని తీసుకువచ్చినా, రిజెక్ట్ అయిన మెటీరియల్ అని చెప్పి 1200 రూపాయలకు తీసుకున్నారు. ఇప్పుడు 1750, 1800 రూపాయల వరకు తీసుకుంటున్నారు. మనం సిసిఏ., వెంట పడినట్లయితే కొంత ప్రయోజనం కలుగుతుంది. దీని కోసం ఆల్ పార్టీ డెలిగేషన్ వస్తారా? లేక మీరు ఒక్కరే చేస్తారా? కొంచెం గట్టిగా ప్రయత్నం చేయవలసిన అవసరమున్నది. ఈ రోజున ఐ.ఆర్. 64 రకం వడ్లు 560 రూపాయలని ప్రకటించారు. మిర్యాలగూడెంనకు సంబంధించి ఇక్కడకు వచ్చి కొంచెం ప్రయత్నించిన తరువాత మాత్రమే కొంత రేటు వచ్చింది. అధికారుల నిర్లక్ష్యం వలన ఈసారి పంట కూడా చాలా కొద్దిగా వచ్చింది. 73 లక్షల టన్నుల కంటే ఉత్పత్తి పెరగదని మనం అనుకున్నాము. పోయినసారి 134 లక్షల టన్నులు వుంది. వరి కోసం పెద్దగా ఇబ్బంది పడవలసిన పని లేదు, దాని కొరకు ప్రైవేటు ట్రేడర్స్ కొంత ప్రయత్నం చేస్తున్నారు. ఉత్పత్తి ఎక్కువగా వున్న ప్రత్తి, మిర్చి కొరకు ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించాలని నేను గట్టిగా అడుగుతున్నాను. ఇప్పుడు వున్న పద్ధతులలో మార్కెట్ దోపిడీని అరికట్టకుండా కనీస ధరలు మీరు ఎలా ఇస్తారు? మార్కెట్ దోపిడీ ప్రధానమైనది. మార్కెట్ సౌకర్యం ప్రధానమైనది. మీరు ఎట్లా చేస్తారో దీని పైన స్పష్టత రావాలి. బాబు గారి సర్కారులో మార్క్‌ఫెడ్ గాని, నాఫెడ్ గాని పోయినసారి 35 కోట్ల రూపాయలకు మిర్చిని ఖరీదు చేసి నష్టపోయింది. నేను ఎందుకు అంటున్నానంటే ఎలక్షన్ ఇయర్ అయినా ఆ సంవత్సరములో కొనుగోలు చేశారు. వారికి ప్రేమ వుందా, లేదా అనేది తరువాత వస్తాను. ఇప్పుడు వున్న పరిస్థితులలో మిర్చిని ఏ రకంగా అయినా ఖరీదు చేయడానికి మీరు ప్రయత్నం చేయవలసిన అవసరం వుంది. సివిల్ సప్లయిస్ వారికి వరికి సంబంధించి తగిన విధంగా ఆదేశాలు ఇవ్వండి. సిసిఏ.,గాని, యఫ్‌సిఏ., గాని మనం చెబితే వినడానికి సిద్ధముగా లేరు. దానికి ఏ రకమైన ఇంటర్‌వెన్షన్ వుంటుందో చూడవలసిన అవసరమున్నది. ఒక్క అంశాన్ని తమరి ద్వారా తెలియజేయదలచుకున్నాను. కనీస మద్దతు ధరకు సంబంధించి ఇంతగా మనం ఘోషిస్తున్నాము. ఈ రోజున అమెరికాలో వ్యవసాయంనకు సంబంధించి చూసినట్లయితే వంద రూపాయలు పెట్టుబడి పెడితే యాభై రూపాయల గ్యారంటీ వుంది. వారు సరళీకృత విధానాలకు ముందున్న వాళ్లు. యూరోపియన్ దేశాలలో వంద రూపాయలు వ్యవసాయం పైన పెట్టుబడి పెడితే ఖచ్చితంగా నూట యాభై రూపాయలు వస్తున్నాయి. భారతదేశంలో 80 రూపాయల నష్టం వస్తుంది, ఇది ఎవరి పుణ్యం సార్. ఒక దుర్మార్గమైన విషవృక్షం ఇది. ప్రపంచ వాణిజ్య సంస్థ దీనిని పేర్చింది. మొక్క పెట్టింది, బీజం కూడా వారిదే. దానిని పెట్టి పెద్ద చేసిన పెద్దలు బిజెపి., టిడిపి., పెద్దలు. అది ఈ రోజున ప్రజల పైన పడింది. దీని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. అందుకనే తప్ప ఇది మరొక రకమైన విషయం కాదు. ఇది ప్రజలు ఆలోచించాలి. జ్ఞానోదయం రాకుండానే, ఈ డబ్ల్యుటివో., గురించి ఆలోచించకుండానే ఇది అంతా వస్తుందనేది కాదు. ఈ విషయాలను గుర్తించవలసిన అవసరం వుంది. దీనికి సంబంధించి మంత్రి గారి ద్వారా స్పష్టమైన వివరణ రావాలని కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో చాలా విషయాలను గురించి వివరించి చెప్పారు. ప్రధానమైన మార్కెట్‌లలో ఇవాళే మధ్య దళారీలు వచ్చారని ఎవరూ చెప్పరు. ఈ విషయం అందరికీ తెలుసు. మధ్య దళారీల ఆగడాలను అరికట్టడానికి ఈ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది. అందులో వ్యవసాయ శాఖ వైపు నుండి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అప్పుడప్పుడూ మధ్య దళారీలు అందరూ ఒకటైపోయి ధరలను పడగొడుతున్నారు. రైతులను ముంచేస్తున్నారు, నిలువు దోపిడీ చేస్తున్నారు. అందువలన దానికి సంబంధించి మార్కెట్ కమిటీలలో వీటిని టేకప్ చేయడానికి ఒక విధానాన్ని పెట్టి అక్కడి అధికారులను మరియు అన్ని పార్టీల వారిని కూడా అందులో పొందుపరచి, ఈ విషయాలను టేకప్ చేసినందు వలన ధరలు నిలకడగా వుండే దానికి, ఫ్లెక్సిబిలిటీ లేకుండా వుండే దానికి అవకాశం వుంది. మార్కెట్‌లలో పెరుగుదల బాగా పెరిగి, లేదా తగ్గకుండా వుండేదానికి మధ్యదళారీలను, కొనుగోలుదారులను కట్టడి చేయడానికి ఒక కండిషన్ పెట్టడానికి ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈరోజున మార్కెట్‌లలో గోడౌన్‌లు పెట్టాము, నిల్వలు పెట్టుకోడానికి మీకు అవకాశం వుందని చెబుతున్నారు, కాని రైతులు ఆ గోడౌన్స్‌లో నిల్వ పెట్టుకోడానికి వెళితే వాటి చుట్టూ తిరిగి,

తిరిగి వారికి కాళ్లు అరిగిపోతున్నాయి. నిల్వలు పెట్టుకోడానికి డబ్బులు వున్నా సన్నకారు, చిన్నకారు రైతులు నిల్వలు పెట్టుకోలేని పరిస్థితులు వున్నాయి. మార్కెట్ ఇంట్రవెన్షన్ ఫండ్‌ను గతంలో 500 కోట్ల రూపాయలను కేటాయించారు. ఇప్పుడు ఎంత కేటాయిస్తున్నారు? ఎప్పటి వరకూ దీనిని అమలుపరచడానికి మీరు చేస్తున్న ప్రయత్నాల గురించి కూడా చెప్పవలసిన అవసరం వుంది. మిర్చికి సంబంధించి గుంటూరులో తగులబెడుతున్నారు. అలాగే వరంగల్‌లో కూడా రైతులు అనేక పద్ధతులలో మిర్చిని బజార్లలో పోసి నిప్పు పెడుతున్నారు. వీటన్నింటినీ మనం చూస్తూనే వున్నాము. ఇప్పుడిప్పుడే మిర్చి మార్కెట్‌లలోకి వస్తుంది, ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం వుంది. ప్రస్తుతం రైతులలో ఆందోళన నెలకొని వున్నది. కొత్త ప్రభుత్వం రైతుల సంక్షేమ ప్రభుత్వం అనే పద్ధతిలో వుంది కాబట్టి తక్షణమే ముఖ్యమంత్రితో మాట్లాడవలసిందిగా వారు అన్నారు. గతంలో కొన్నదే అక్కడే వుండి పోయింది. మార్క్‌ఫెడ్‌లో నిల్వ పెట్టుకున్నారు. ఇప్పుడే అమ్మితే నష్టమౌతుందని వారు చెప్పారు. అందువలన నష్టమౌతుందనే విషయం కాకుండా తక్షణమే నాఫెడ్‌ను భాగస్వామ్యం చేయడం ద్వారా లేక మార్క్‌ఫెడ్‌ను భాగస్వామ్యం చేయడం ద్వారా గాని ఈ మిర్చి రైతాంగాన్ని ఆదుకోవాలి. మిర్చిని పండించిన రైతుల బ్రతుకులు బజారుపాలు కాకుండా లేక అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలు చేసుకోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే పత్తికి సంబంధించి కూడా కొంత అమ్ముకున్నారు. 15,20 శాతం వుంది నిజమే. దీనిని కూడా సిసిఐ., వారు అనేక ఇబ్బందులు పెడుతున్నారనే మాట వాస్తవం. దీనికి సంబంధించి కూడా సరైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అధికారుల పైన కూడా నిఘా పెట్టి ప్రత్తిని కొనుగోలు చేయించదగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పొగాకుకు సంబంధించి ప్రకాశం జిల్లాకు ఆల్ పార్టీ డెలిగేషన్ వచ్చింది. మొన్న మంత్రి గారిని కలిసి, వెళ్లి చెప్పడం జరిగింది. గతంలో ఖరీదు చేసిన పొగాకు ఇంకా నిల్వ వుంది. అది ఇంకా అమ్ముడుపోలేదు. డబ్బును పొగాకు బోర్డు వారు ప్రభుత్వానికి వాపసు చేయలేదు, ఎలా చెయ్యాలని ముఖ్యమంత్రి గారు ఆవేదనను వ్యక్తం చేశారు. ఏదైనా కూడా, ఏ టెక్నికాలిటీస్ వున్నా కూడా దాదాపు ఇరవై సెంటర్స్‌లో ఇప్పుడు యాక్షన్ ప్లాట్‌ఫాంలు వచ్చాయని చెబుతున్నారు. వీటికి సంబంధించి కనీసం కిలోకు యాభై రూపాయలు తగ్గకుండా పొగాకును కొనుగోలు చేయడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. బుక్స్‌లో అడ్జస్ట్‌మెంట్స్ చేస్తే సరిపోదు, పొగాకు బోర్డు చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అందువలన దీనిని సీరియస్‌గా పరిగణించాలని కోరుతున్నాను.

మిస్టర్‌స్పీకర్ : వెంకట రెడ్డి గారూ, క్లారిఫికేషన్స్‌లో ఒకటి, రెండు,మూడు ప్రశ్నలు వేస్తే సరిపోతుంది. అదే విధంగా పండ్ల తోటలకు సంబంధించి మార్కెట్‌లో చాలా ఇబ్బందులు వున్నాయి. అందువలన వీటికి సంబంధించి కూడా ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ మధ్య దళారీలను ఆపివేయడానికి వీలైనంతవరకూ ప్రయత్నించాలని కోరుతున్నాను. నిమ్మను మార్కెట్‌లో అమ్ముకోడానికి ఇబ్బందికరముగా వుంది. బత్తాయి, మామిడికి సంబంధించి కూడా ఇప్పటి నుండి యాక్షన్ ప్లాన్‌కి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. హార్టికల్చర్‌కి సంబంధించి మార్కెటింగ్ చాలా ముఖ్యమైనది. అగ్రికల్చర్‌కి సంబంధించిన డిపార్టుమెంట్స్ అన్నిటినీ కూడా ఒకే వేదిక పైకి తెచ్చి రైతులందరినీ కూడా ఆదుకోవాలని, వీటన్నింటినీ పరిశీలన చేయవలసిందని చెప్పి తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

క్లారిఫికేషన్స్‌లో మూడు,నాలుగు ప్రశ్నలు అడిగితే సమాధానం చెప్పవచ్చు. మొత్తం అయిన తరువాత మరలా ఒక చర్చలాగా తీసుకువస్తే ఎలా? మీ సమయమే వృథా అవుతుంది. దీని పైన మీ నిరసనను వ్యక్తం చేయండి. మరలా డిబేట్‌లాగా చేస్తే ఎలా?

•శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి: అధ్యక్షా, నేను నాలుగైదు ప్రశ్నలు అడుగుతాను కాని ఉపన్యాసం ఇవ్వను. రైతు బంధు కార్డు వుందని రఘువీరారెడ్డి గారు చెప్పారు. ఈ వ్యవస్థను రైతులు ఉపయోగించుచవచ్చని అన్నారు. దయచేసి మీద్వారా

• An asterisk before the name indicates confirmation by the Member.

మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చేది ఏమిటంటే రైతుబంధు కార్డు సౌకర్యంలో 95 శాతంను వ్యాపారుస్తులే పొందుతున్నారు, వారే దాచుకుంటున్నారు. ఈవిషయం నాకు బాగా తెలుసు. నేను ప్రతియేటా 400-500 బస్తాల దాన్యం రైతుబందు కార్డు ద్వారా మార్కెట్ గోదాములో నిల్వచేసే వాణ్ణి, నాతో పాటు కొద్ది మంది రైతులే దాన్ని ఉపయోగించుకునేది. ఎక్కువ మంది వ్యాపారస్థులే రైతుల పేర సరకును ఈ గోదాముల్లో దాస్తారు.

ము.1.20

రైతుబంధు కార్డు పథకం కేవలం 5 నుండి 6 శాతం రైతులకు మాత్రమేఉపయోగపడుతుంది. దానిని అరికట్టాలని కోరుతున్నాను. ఈ శాసన సభలో బడ్జెట్ డిమాండ్స్ పైన , ధరల మీద చర్చ ఉంది కాబట్టి నేను ఢిల్లీకి వెళ్లే ప్రయాణం వాయిదా పడుతూ వస్తుంది, అక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చి రైతులను కాపాడడానికి ఒక వ్యవస్థ తెస్తామని అగ్రికల్చర్ మినిస్టర్ అన్నారు. ఇక్కడే బాధ్యత రఘువీరా రెడ్డి గారు ఇంకెవరికైనా అప్పజెప్పి వారు వెంటనే ఢిల్లీ వెళ్లాలని కోరుతున్నాను. ఇక్కడ చూస్తూ కూర్చుంటే ఇది తొందరగా తెగదు బల్లి కడుపులో దారంలా ఈ చర్చ ఒడిసేదికాదు. ఒకనాటికి తెగదు. రైతులు మునిగిపోతారు, వారు వెళ్లేదే ఆలస్యం అయితే వాళ్లు వచ్చేదెప్పుడు? మందుకు వెళ్లినోడు మాసికానికి వచ్చినట్లు అవుతుంది. తొందరగా వెళ్లి ఆ పని చేసుకురావాలని మీ ద్వారా వారిని కోరుతున్నాను. ఎందుకంటే, ఆ ప్రభుత్వ సంస్థలు తొందరగా కదలవు. ఈలోపల రైతులు మునిగిపోతారు. దీనిని తొందరగా చెయ్యాలి.

ఇక మూడవది, రాష్ట్రప్రభుత్వం చేతులో ఉన్న మార్క్‌ఫెడ్ కాని పౌర సరఫరా శాఖలు కాని మార్కెట్‌లో పోటీగా నిలబడాలి. పోటీ ప్రపంచంలో బ్రతుకుతున్నప్పుడు వ్యవసాయ మార్కెట్‌లలో కూడా ప్రభుత్వ సంస్థలు శాశ్వత ప్రాతిపదికన మిగతా ఖరీదుదారులు ఉన్నట్లు మార్కెట్లుతో శాశ్వతంగా ఎందుకు ఉండరు? జరుగుతున్నదేమిటంటే, సరుకులు విపరీతంగా వ్యాపారస్తులు గోడౌన్లలో దాచిపెట్టి ఆర్టిఫీషియల్ స్కేర్సిటీ కృత్రిమ కొరతను సృష్టించి. కన్స్యూమర్స్‌ని ముంచడానికి ధరలు పెంచుతారు అదే విధంగా, మార్కెట్‌కి ధాన్యం రాగానే వ్యాపారస్తులు కుమ్మక్కై ధరలు దించేస్తారు. రెండు తీర్లు ముంచుతున్నారు అటు కన్స్యూమర్లను, ఇటు రైతులను. ప్రభుత్వ సంస్థలు శాశ్వత ప్రాతిపదికన మార్కెట్‌లో ఎల్లకాలం పోటీగా ఎందుకు ఉండరు? ఆ వ్యవస్థ మీరు తేవాలని కోరుతున్నాను. ఇక, నర్సింహయ్య గారు అన్నట్లు అమెరికాలో పండించే రైతుకు గ్యారెంటీ ఉంది పి.ఎల్. 480 యాక్ట్ ఉన్నట్లే. మన దేశంలో కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి అలాంటి వ్యవస్థను రూపొందించడానికి ఈ ప్రభుత్వం, ఈ శాసన సభ ఎందుకు ఒత్తిడి చెయ్యదు? దానికోసం ముందుకు రావాలని దీని ద్వారా ఒక శాశ్వత పరిష్కారం కావాలని అడుగుతున్నాను.

•డా.జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈనాడు ముఖ్యంగా పత్తి పండించే రైతుకు, మిర్చి పంట పండించినటువంటి రైతుకు మార్కెట్‌లో ధర రావడం లేదు. రైతుకు కేంద్రప్రభుత్వం ప్రకటించినటువంటి కనీస మద్దతు ధర దొరకకపోవడానికి ప్రధాన కారణం .. మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ఈ ఉత్పాదన ఖర్చులు బాగా పెరగడం వల్ల మన దేశంలో నిర్ణయించినటువంటి కనీస మద్దతు ధర ఇతర దేశాలలో రైతులు పండించేటువంటి పంట తక్కువగా వాళ్లకు ఖరీదు పడడం వల్ల వాళ్లు మన దేశానికి ఎక్కువగా ఎగుమతి చేస్తుండడం ఈ డబ్ల్యు.టి.ఒ ఒప్పందం వచ్చిన తరువాత, గ్లోబలైజేషన్ వచ్చిన తరువాత వీటి పైన నియంత్రణ లేకపోవడం వల్ల మన రైతు పండించే పంటకు ధర లేకపోవడం వాస్తవం. ఈ సంవత్సరం పత్తి అధికంగా మన రాష్ట్రంలో పండించడం జరిగింది. ఇప్పుడు రైతుల దగ్గర ఉండేటువంటి స్టాక్ ఎంత? ఆ స్టాకు సి.సి.ఐ ద్వారా కొనిపించే ఆలోచన ఉందా? మీరు ఎట్లా ఢిల్లీ పోతాము అక్కడ కేంద్ర వ్యవసాయ శాఖామాత్యులతో మాట్లాడతామని చెప్పారు.

---

• An asterisk before the name indicates confirmation by the Member.

వారితో మాట్లాడి మన రాష్ట్రంలో ఉండేటువంటి సి.సి.ఐ ద్వారా కొనేటువంటి పత్తిని ఇతర దేశాలకు ఎగుమతి చేయడానికి భారత ప్రభుత్వంతో ఒప్పించే ప్రయత్నం ఏమైనా జరుగుతుందా? మిర్చి విషయంలో గుంటూరు, వరంగల్ జిల్లాలలో రైతులు చాలా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. తప్పకుండా నాఫెడ్ సంస్థను ....ఈ మధ్యనే కేంద్ర క్యాబినెట్ కూడా ఒప్పుకోవడం జరిగింది. మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మిర్చి రైతులను ఆదుకుంటామని చెప్పారు. ఆ ప్రకారం మన రాష్ట్రంలో ఎంత క్వాంటిటీ మిర్చి రైతు దగ్గర ఇంకా మార్కెట్‌కు రావలసి ఉందో, అది కొనిపించే ప్రయత్నమేమైనా ఉందా? ఒక వేళ నాఫెడ్ కాని సి.సి.ఐ కాని ముందుకు రాకపోతే మన రాష్ట్ర సంస్థ మార్క్‌ఫెడ్ ద్వారా కొనిపించే ప్రయత్నం చెయ్యాలి. ఈనాడు కరువు కాలంలో రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర అందించవలసిన బాధ్యత రైతు ప్రభుత్వంగా .. రాజశేఖర రెడ్డి గారి ముఖ్యమంత్రిగా ఉండేటువంటి ఈ ప్రభుత్వం రైతుకు అండగా ఉండాలని కోరుతున్నాను. చివరిగా అమెరికాలో ఉన్నటువంటి రైతుకు un-due high subsidy ఏదైతే ఇస్తుందో .. వాళ్ల ఉత్పత్తులు చాలా తక్కువ ధరకు ఉత్పత్తి అవుతున్నాయనే ఉద్దేశ్యంతో బ్రెజిల్ దేశం అమెరికా పైన కేసు వేయడం జరిగింది. బ్రెజిల్ దేశానికి అనుకూలంగా నిన్న ప్రపంచ కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ విధంగా మన భారత ప్రభుత్వాన్ని మనం అపీల్ చేసి అటువంటి వ్యవస్థ తెచ్చే ప్రయత్నమేమైనా ఆలోచిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, పత్తిని సి.సి.ఐ ఇప్పటి వరకు 5.57 మెట్రిక్ టన్నులు కొనిందని చెప్పారు. వ్యాపారస్తులు 9.21 మెట్రిక్ టన్నులు కొన్నారని అన్నారు. నాకు వచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం సి.సి.ఐ వ్యాపారస్తుల నుండి కొన్నది ఎక్కువ శాతం. మంత్రి గారు చెబుతూ రైతుల నుండి వేరే కొన్నారు, వ్యాపారస్తుల నుండి వేరే కొన్నాము అని అంటున్నారు. సత్యమేవ జయతే అన్నారు. అది చూసైనా సత్యం మాట్లాడాలని కోరుతున్నాను. ఈనాడు 25 శాతం మించి సి.సి.ఐ కాని వ్యాపారస్తులు కాని ఇంతవరకు కొనుగోలు చేయలేనటువంటి విషయం వాస్తవమేనా? ఇంకా 75 శాతం పత్తి రైతుల వద్ద ఉన్న విషయం వాస్తవమేనా? ఈనాడు మిర్చి కొనుగోలు చెయ్యాలంటె మార్క్‌ఫెడ్ ఎన్ని కోట్ల రూపాయలు అడిగింది? ఇంతవరకు ఎన్ని కోట్ల రూపాయలను అందుబాటులోకి తెచ్చారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం క్రింద నిబంధనలు ఏమైనా సడలిస్తారా? ఆ విషయాం కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, గిరిజన రైతుల నుండి చింతపండుని జి.సి.సి ద్వారా కొనుగోలు చేయడానికి ముఖ్యమంత్రి గారు మూడు కోట్ల రూపాయలను కేటాయించమని తెలియజేశారు. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు. కాని, చింతపండు ధర ప్రైవేట్ మార్కెట్‌లలో సుమారుగా యాభై, అరవై రూపాయలు ఉంటుంది.
మ 1.30

కానీ గిరిజన రైతుల నుంచి కొనుగోలు చేసేటప్పుడు దానికి ధర ఆరు రూపాయలు మాత్రమే ఉంది. చింతపండు ధర పెంచడానికి అవకాశం ఉందా, లేదా? చింతపండు ప్రైవేటు వర్తకులు కొనడానికి అవకాశం లేదు. ఈ చింతపండు కేవలం జిసిసి కొనాలి. మోనోపలి ఉంది. ప్రైవేటు వర్తకులు కొంటే 10, 15 రూపాయలు చెల్లిస్తున్నారు. గిట్టుబాటు ధర కల్పించడం కోసం జిసిసి ఉంది. ఆరు రూపాయలు మాత్రమే ప్రభుత్వం ధర నిర్ణయించింది. ఆరు రూపాయల నుంచి 15 లేదా కనీసం 10 రూపాయలు అయినా ధర చెల్లిస్తుందా, లేదా? మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట):- అధ్యక్షా, రైతుల దోపిడీ అని ఎంతసేపూ ఘోష. ఇక్కడ సమయం దోపిడీ అవుతోంది. మేము ఇక్కడ కూర్చుని మా ఘోష చెప్పుకుందాము అనుకున్నా మాకు సమయం రావడం లేదు. ఎంతసేపు చూసినా పత్తి, మిరప, పొగాకు లేక ఇంకోటో చెబుతున్నారు. పక్కనే హార్టికల్చర్ రైతులు కూడా ఉన్నారు. వారి గురించి

మాట్లాడరు. మంత్రిగారో, మరొకరో దాని మీద ఒక డిస్కషన్ పెట్టమనండి. మేము ఏమైనా చెప్పుకుంటాము. ఏమీ లేకుండా ఇట్లా చేస్తే చాలా అన్యాయం. మా వైపు అసలు చూడడం లేదు.

అధ్యక్షా, నేను హార్టికల్చర్ గురించి ఒకే ఒక్క మాట చెబుతాను. నేను అందరిలాగా ఉపన్యాసం చెప్పను. నాకు అలవాటు కూడా లేదు. గతంలో ముఖ్యమంత్రి గారు మా ఏరియా అంతా పర్యటించడం జరిగింది. హార్టికల్చర్ రైతులు ఏ పాట్లు పడ్డారో ఆయన కంటితో చూశారు. నిమ్మ రైతుల పరిస్థితి మరీ ఘోరం. చెట్లు ఎండిపోయాయి. మిగిలినవి కొట్టేశారు. 800 అడుగుల లోతున బోర్స్ వేస్తే నీరు దొరకడం లేదు. ఈ పరిస్థితిలో ఉన్న కాయలకు ధరలు లేక కోయకుండా చాలించిన వారు కొంతమంది ఉన్నారు. కోసి పారేసిన వారు కొంతమంది ఉన్నారు. కొన్ని లక్షల రూపాయలు నష్టం జరిగింది. ఆ రైతాంగానికి ఏమి చేద్దామో ఒక్క మాట చెప్పరు. అధ్యక్షా, మీరు ఆ స్థానంలో కూర్చున్నారు. మమ్ములను కూడా కాపాడండి. I come from that area. నాకు తెలుసు. నేను కూడా ఒక రైతునే. నాకు నిమ్మ చెట్లు ఉన్నాయి. నేను మానేశాను. చెట్లు కొట్టేశాను. అందరూ అదే మాదిరిగా చేసుకోలేరు. మీరు చెప్పండి. ఇంత ఘోరంగా నిమ్మ, నారింజ, అరటి, బొప్పాయి, మ్యాంగో ఈ నాలుగు పంటలు చాలా అనాథమైన క్రాప్స్. వాటి మీద ఏమి చేస్తారు? రైతాంగానికి ఏమైనా సిట్రస్ ప్లాంట్, అగ్రికల్చర్ బేస్డ్ ఇండస్ట్రీ స్టార్ట్ చేస్తే eastern taluqs of Cuddapah have to be taken care of. మీరు ఏ పద్ధతిలో తీసుకుంటారు? లేదా దీని మీద సపరేట్ డిస్కషన్ పెడతారా? రైతులను ఎలా ఆదుకుంటారో దయచేసి చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- మినిస్టర్ గారు జవాబు చెబుతారు. దీని తరువాత కూడా అగ్రికల్చర్ డిమాండ్స్ కొనసాగుతాయి. Horticulture is part of it. దానిలో కూడా పార్టిసిపేట్ చేయవచ్చు.

శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తి:- అధ్యక్షా, ఇప్పటికి టుబాకో ఎంత పర్చేజ్ అయిందో చెప్పలేదు. వారిదగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉన్నదో లేదో నాకు తెలియదు. 4 వేల మిలియన్ కేజీల వరకు పర్చేజ్ జరిగింది. ప్రొడక్షన్ మటుకు 148 మిలియన్ కేజీలు ఉన్నాయి. తొందరగా ఇంటర్‌వెన్షన్ కావాలని సూచన చేస్తున్నారు. అధ్యక్షా, ఇంతకు ముందు ప్రభుత్వమే ఎంకరేజ్ చేయలేదు. ఇంతకు ముందు అగ్రికల్చర్ మినిస్టర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంకరేజ్ చేసి కాపాడి పెట్టించింది అన్నట్లుగా మాట్లాడుకుంటూ వచ్చారు. ఇది కరక్టు కాదు. రైతులు self imposed. వారంతట వారే అనుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నది అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను. చిల్లీస్ రేటు క్వింటాలుకు ఎంత ఇస్తారో అది ఒకసారి చెబితే బాగుంటుంది. ఎందుకంటే రైతులు ఆందోళనగా ఎదురు చూస్తున్నారు. మీ దగ్గర డా.ఓజా రిపోర్టు ఉంది. 1987 సంవత్సరంలో ఆ రోజు ముఖ్యమంత్రిగా ఎన్.టి.రామారావు గారు, అగ్రికల్చర్ మినిస్టర్‌గా వసంత నాగేశ్వర రావు గారు ఉన్నారు. ఆ రోజు మొదటిసారిగా రైతుల ఆత్మహత్యలు వెలుగులోకి వచ్చాయి. దాని మీద సెంట్రల్ గవర్నమెంట్‌ను రిక్వెస్ట్ చేస్తే Reserve Bank Deputy Director గా డా. ఓజా ఉన్నారు. వారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వేశారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఆయన టూర్ చేయడంలో ప్రకాశం జిల్లా మొత్తం టూర్ చేసి దీనికి రెమిడీస్ కూడా చేసి ఇచ్చారు. నేను అప్పుడు మార్టూరు శాసన సభ్యుడిగా ఉన్నాను. ఆ రిపోర్టు బేస్ చేసుకుని కొన్ని సూచనలు చేశారు. రైతాంగానికి నష్టం జరిగింది కాబట్టి వాటిని పరిగణనలోకి తీసుకుంటారా?

(కొంతమంది శాసన సభ్యులు తమకు క్లారిఫికేషన్స్‌కు అవకాశం ఇవ్వాలని అడుగసాగారు)

మిస్టర్ స్పీకర్:- వ్యవసాయం పైన డిమాండ్స్ ఉన్నాయి. అప్పుడు మాట్లాడవచ్చు. మినిస్టర్ గారు సంతృప్తికరంగా సమాధానం చెబుతారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– అధ్యక్షా, ఇదివరకే నేను అన్ని విషయాలు చెప్పాను. మళ్లీ కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. రు.1900 కోట్లు, రు.700 కోట్లు, రు.3000 కోట్లు ఈ కాకుల లెక్కలు ఏవైతే ఉన్నాయో అవి ప్రభుత్వం దగ్గర ఉండవు. We cannot answer to this. పొంతన లేకుండా ఉన్నాయి.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, మావి కాకుల లెక్కలైతే వారి లెక్కలు ఏమిటో చెప్పమనండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– 5.50 లక్షల మెట్రిక్ టన్స్ ఉత్పత్తి వస్తుంది అనుకుంటే 5 శాతం కూడా మార్కెట్‌కు రాలేదు. ఈ 30 వేల టన్నులు కూడా రాలేదు. అప్పుడే రు.700 కోట్ల నష్టం ఎట్లా అవుతుంది? లాస్ట్ టైమ్ పత్తి ధర ఎక్కువగా ఉంది. ఇప్పుడు తగ్గింది. Who is responsible? You are responsible. We are responsible. ఈ రోజు ప్రపంచం మొత్తం కూడా ఉంది. ఉన్న దానిలో ఈరోజు ఎమ్.ఎస్.పి ను మెయిన్‌టెయిన్ చేయడంలో మేము బాధ్యత తీసుకున్నాము. 11.50 లక్షల టన్నులు దేశం మొత్తం మీద ప్రొక్యూర్ చేస్తే ఒక్క మన రాష్ట్రంలోనే 6.13 లక్షల మెట్రిక్ టన్నులు ఈ ఒక్క రాష్ట్రం నుంచే సిసిఐ కొనుగోలు చేసింది. మీరు దానిని అప్రీషియేట్ చేయలేరు. నాకు తెలుసు. మీకు ఉన్నటువంటి ఇబ్బందులు మాకు తెలుసు. అయ్యా చివరకు షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కూడా మీరు తయారుగా లేరు. అంటే మీరు ఏ పంథాలో ఉన్నారో మీకే అర్థం అవుతుంది.

(శ్రీ ఇ.దయాకర రావుగారు తమ స్థానం వదిలి ముందుకు వచ్చి –మేము ఒకటి అడుగుతుంటే వారు మరొకటి చెబుతున్నారు – అంటూ మాట్లాడసాగారు)

(అంతరాయం)

మీరు అప్రీషియేట్ చేస్తారని మేము ఎట్లా అనుకోవడం? నేను సమాధానం చెబుతాను వినండి. గుంటూరు వెళుతున్నారు, వరంగల్ కూడా రావాలి అన్నారు. రేపు గుంటూరు వెళుతున్నాము. 19 వ తేదీన వరంగల్ కూడా వస్తున్నాము.

శ్రీ ఇ. దయాకర రావు:– మేము రాజకీయాలు చేయదలచుకోలేదు. దయచేసి క్లారిఫికేషన్స్‌కు సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:– దయాకర రావు గారూ కూర్చోండి. మినిస్టర్ గారూ ఓన్లీ క్లారిఫికేషన్స్‌కు చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– సర్ మైకు ఉందని, ఏదో జనం చూస్తున్నారని, అసత్యమైన మాటలు, అనవసరమైన మాటలు లేనిపోని లెక్కలు చెబుతున్నారు. వారు ఎలాగూ కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు. జనాన్ని మాత్రం కన్‌ఫ్యూజన్‌లో పడేయవద్దు 1ని నా రిక్వెస్ట్. They are in confusion. ఏ విధంగా బయటకు రావాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. Anyway, let me not go into that issue. 19 వ తేదీన వరంగల్ వస్తున్నాము. మాకు తెలుసు. అప్పుడే ఈ రోజు గుంటూరుకు ఫోన్ చేసి మంత్రి గారు రేపు గుంటూరు వస్తున్నారు. ధర్నా చేయాలి. ఘెరావ్ చేయాలి అని చెప్పారు. రైట్. ఏ ఛాలెంజ్ అయినా ఫేస్ చేయడానికి ప్రిపేర్డ్‌గా ఉన్నాము. రైతుల కోసం మార్కెట్ యార్డులకు పోవడానికి మేము రెడీగా ఉన్నాము. మీరు మార్క్‌ఫెడ్‌ను దించుతారా లేదా, అంటే గత సంవత్సరం మార్చి 9 వ తేదీన మార్క్‌ఫెడ్ ఇంటర్‌వెన్షన్ వచ్చింది. We are also not late. బట్ వెంటనే దింపాలి అంటే నేను ఏమి చెబుతాను? గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కూడా మాట్లాడాలి ఎమ్.ఎస్.పి లేదు. దీనిని ఎమ్.ఐ.ఎస్ క్రింద సెంట్రల్ గవర్నమెంట్‌తో, స్టేట్ గవర్నమెంట్‌తో ధరల గురించి మాట్లాడి చేయాలి. ఎందుకంటే గత సంవత్సరం కంటే తక్కువ చేయాలన్నా, వారికి సహాయం చేయాలన్నా కేంద్ర ప్రభుత్వం యొక్క సహకారం కావాలి. ఈరోజు ఏదో ప్రకటించి చేసేది కాదు. ఒకటి, రెండు రోజులలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో మాట్లాడి డెఫినెట్‌గా వెంటనే మేము దిగడం జరుగుతుంది.

మ.1.40

రు. 500 కోట్లు మీరు పెడుతున్నారా, లేదా అని మీరు అడుగుతున్నారు. మీరు ఎలక్షన్ మేనిఫెస్టోలో 'రైతు సంక్షేమ నిధి' రు. 100 కోట్లు యిస్తామని పెట్టారు. ఒక్క రూపాయి, ఒక్క రూపాయి యిచ్చారా? యివ్వలేదు.

( శ్రీ ఇ. దయాకరరావు నుండి యింటరప్షన్స్)

నువ్వు మంత్రిగా చేయలేదు, కూర్చో. రు. 500 కోట్లు పెట్టాలనేది మా కమిట్‌మెంట్. వుయ్ ఆర్ నాట్ గోయింగ్ బ్యాక్. ఈ ప్రభుత్వం వచ్చాక రు. 90 కోట్లతో చేశాము. ఈ సంవత్సరం కూడా వుయ్ ఆర్ గోయింగ్ టు డు దట్. తప్పకుండా అందుకు కట్టుబడి వున్నాము. మహారాష్ట్రలో రు. 500 చొప్పున యిస్తున్నట్లుగా మీరన్నారు. మహారాష్ట్రలో అది వారి ఎలక్షన్ ప్రామిస్. మద్దతుధర కోసం క్వింటాల్‌కు రు.500 యిస్తామనేది వారి వాగ్దానం . ఇట్ ఈజ్ దెయిర్ కమిట్‌మెంట్. మేము ఫ్రీ పవర్‌కు సంబంధించి చేస్తున్న విధంగా ఆ ప్రభుత్వం కూడా చేస్తున్నది. దాన్ని దీనితో పోల్చరాదు. దయాకరరావుగారూ, మీకు లెక్కలు యిస్తున్నాను. కోల్డ్ స్టోరేజ్‌కుసంబంధించి రు. 3 కోట్లు యింతవరకు యివ్వడం జరిగింది. ఏ రైతు ద్వారా అయినా మేము కోల్డ్ స్టోరేజ్‌లో స్టోర్ చేస్తే అప్పు రాలేదు అని అనిపించండి. వుయ్ విల్ టేక్ రెస్పాన్సిబిలిటీ. మేము పూర్తి అప్రమత్తంగా వున్నాము.

శ్రీ కె. రోశయ్య: దయాకరరావు గారికి అభ్యంతరమల్లా గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న పథకాన్ని ' మా పథకం అంటున్నారు. అది మంచిది కాదు' అనేది. మొత్తం క్రెడిట్ మీరేతీసుకోండి . మొత్తం క్రెడిట్ ఆయనకే యివ్వండి.

శ్రీ యన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, రెండు నిముషాల్లో ముగిస్తాను. దళారుల బారి నుండి బయటపడడానికి అధికారులను పూర్తి అప్రమత్తం చేశాము. రైతుల్లో చైతన్యం తీసుకురావడానికి రు. 55 లక్షలు యిచ్చిన విషయం చెప్పాము. సిసిఐలో అవకతవకలు జరిగాయని చెబుతున్నారు. దాన్ని నోటీస్‌లోకి తీసుకున్నాము. తప్పకుండా వారితో మాట్లాడడం జరుగుతుంది. అదేవిధంగా వెజిటబుల్స్ అండ్ ఫ్రూట్స్ గురించి మాట్లాడలేదని అన్నారు. ఇమీడియేట్‌గా యంయస్‌పి క్రిందికి రాదని చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో సీరియస్‌గా వున్నారు. వీటికి కావలసిన యిండస్ట్రీస్, మార్కెట్ తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారు. వాటి గురించి కూడా చూస్తాము సర్. చిన్నారెడ్డి గారు డబ్ల్యుటివో గురించి అడిగారు. వెనుకంజ వేసే డెసిషన్, డబ్ల్యుటివో కు సంబంధించి కోర్టులో ప్రజలకు అనుకూలంగా వచ్చింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అవరోధం కలిగించే విధంగా అమెరికా వంటి దేశాలు అన్‌డ్యూ సబ్సిడీస్ యిస్తున్నాయి అన్నారు. చింతపండు గురించి అడిగారు. చింతపండును రు. 4.50 కి కొన్నారు. ఈరోజు రు. 3 కోట్లు విలేజ్ ఆర్గనైజేషన్స్‌కు యిచ్చి కొనే విధంగా చేస్తున్నాము. బలరాం అడిగిన దానికి 2670 బేల్స్ మార్కెట్‌లోకి పోతే 2350 బేల్స్ కొన్నామని మనవి చేస్తున్నాను. వారు ముందుగానే నిర్ణయం తీసుకొని నిరసన తెలియజేస్తామని, వాకౌట్ చేస్తామని అంటే నేను ఏమీ చేయలేను. నా అప్పీలు ఏమంటే స్వయంగా రైతులతో మాట్లాడతాము. ఢిల్లీకి వెళ్లి వస్తాము. వారి సహకారం తీసుకుంటాము. వారు సహకరించినా, సహకరించకపోయినా ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేకించి ఛిల్లీస్, పత్తికి సంబంధించి , మిగిలిన వాటికి సంబంధించి మార్కెట్ యింటర్‌వెన్షన్ , యంయస్‌పి మెయిన్‌టెనెన్స్ కోసం, అన్ని ప్రికాషన్స్ తీసుకుంటాము.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గిట్టుబాటు ధరలను గురించి మనం అసెంబ్లీ లో మూడు రోజుల నుండి మాట్లాడుతున్నాము. రైతాంగం కూడా ఈ అసెంబ్లీలో జరిగిన చర్చ తరువాత ఎంతో మేలు జరుగుతుందని ఆశిస్తున్నారు. మూడు రోజుల తరువాత మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే దీనివల్ల ఏమాత్రం లాభం లేకుండా వుండే పరిస్థితి వుంది. మంత్రిగారు మాట్లాడిన తరువాత మనందరం చూసినట్లయితే యింకా రేట్లు పడిపోయే ప్రమాదం వుంది. పత్తి, మిర్చి ధరలు పడిపోతున్నాయి. ప్రొడక్షన్ కాకుండా, వేరే దేశాల నుండి వస్తున్నాయి. దీనివల్ల సివియర్ ఎఫెక్ట్ వుంది. మిర్చి కోల్డ్ స్టోరేజ్

విషయం చెప్పారు. మీరు చెప్పిన దానిపైన రు. 2000 మెట్రిక్ టన్‌కి వుందంటున్నారు. కాని రు. 1300, రు. 1400 మెట్రిక్ టన్‌కు వుంది. ఇది చాలా దారుణం . రైతులు మిరపకాయలు తగలబెట్టే పరిస్థితికి వస్తున్నారు. కేంద్రానికి పోతాము, తెస్తాము అంటున్నందుకు సంతోషం . పోయిన సంవత్సరం రు. 2700 మెట్రిక్ టన్‌కు యిచ్చారు. నేటి ముఖ్యమంత్రిగారు ఆరోజు మిరపకాయకు క్వింటాల్‌కు రు. 3000 లేకపోతే చాలా నష్టం వస్తుందని అన్నారు. ఈ రోజు కాటన్ 19 లక్షల మెట్రిక్ టన్నులు రాష్ట్రంలో వచ్చింది. మహరాష్ట్రలో 33 లక్షల మెట్రిక్ టన్స్ వచ్చింది. అక్కడ మహరాష్ట్రలో రు. 2000 యిస్తున్నారు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇది ఏమయినా చర్చా లేక ప్రొటెస్ట్ చేసే కార్యక్రమమా? ఇప్పటికే మధ్యాహ్నం ఒంటిగంటన్నర అయింది. కావాలంటే రేపు పెట్టుకోండి. నాకు అభ్యంతరం లేదు. ఇది ఏమిటండీ? గవర్నమెంట్ రెస్పాండ్ అయింది. వారికి ఆ రెస్పాన్సిబిలిటీ యిష్టం లేదు. వారు వున్నప్పుడు చాలా చక్కటి పరిపాలన యిచ్చారు. మా పరిపాలన వారికి బాగాలేదు. ప్రొటెస్ట్ చెప్పమనండి. ప్రజాస్వామ్యంలోప్రొటెస్ట్‌కు, వాకౌట్‌కు అవకాశం వుంది. ఇంకా చర్చకు సమయం సరిపోదు. ఇంతకుమునుపు, స్పీకర్‌గారు వున్నప్పుడు చాలా వివరంగా, క్లియర్‌గా చెప్పాము. ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల దాకా కూర్చుంటున్నాము. తరువాత కూడా కూర్చోమంటే ఎలా? రేపు అసెంబ్లీకి ప్రిపేర్ కావలసిన అవసరం వుంటుందా, లేదా? అడ్మినిస్ట్రేషన్ చేయవలసిన అవసరం వుంటుందా, లేదా? ఎంతోమంది శాసనసభ్యులు వున్నారు. వారి వారి కాన్‌స్టిట్యుయెన్సీ నుండి ప్రజలు, కార్యకర్తలు ఎన్నో పనుల కోసం వస్తూవుంటారు. వారికి పనులు చేయించవలసిన అవసరం వుందా, లేదా? యంయస్‌పి పైన ఫస్ట్ రౌండ్ చర్చ , దానికి మంత్రిగారి సమాధానం అయిపోయింది. మరలా సెకండ్ రౌండ్ చర్చ, మంత్రిగారు ఆన్సర్ చేశారు. ఇప్పుడు థర్డ్ రౌండ్ ఆఫ్ చర్చ మొదలవుతోంది. మాకు అభ్యంతరం లేదు, రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

చైర్మన్: చంద్రబాబునాయుడు గారూ, క్లారిఫికేషన్స్ అడగండి. డిటెయిల్డ్ చర్చ అయిపోయింది.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నాలుగు రోజులు హాలిడేస్ వున్నాయి. ఒక్క గంట ఎక్కువ రైతుల కోసం కూర్చుంటే నష్టం లేదు. ముఖ్యమంత్రిగారు చాలా యింపేషెన్స్ గా వున్నారు. మూడు రోజులు చర్చించాము. మూడు రోజుల చర్చ తరువాత ఏమి ప్రయోజనం? వాస్తవాలు విని జీర్ణించుకునే పరిస్థితి లేకపోవడం బాధాకరం . ఈరోజు పక్క రాష్ట్రంలో కాటన్‌కు రు. 2500 వచ్చింది. మన రాష్ట్రంలో పోయిన సంవత్సరం రు. 2700రాగా, ఈ సంవత్సరం రు. 1600 వస్తూ వుంటే రైతులు ఏమనుకుంటారో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఒక్క కాటన్‌లో రైతాంగం రు. 1900 నష్టపోయారు. ఈనాడు 4 లక్షల టన్నుల మిరపకాయ వుంది. కాటన్ యంయస్‌పి రు. 2010 వుంది. రు. 1900 కూడా వారికి రావడం లేదు. కనీసం కాటన్‌కు రు.2010 యిచ్చే వుద్దేశం ఈ ప్రభుత్వానికి వుందా? గ్రామాలలోని అన్ని మార్కెట్ యార్డులలో మిర్చి పోసి తగులబెడుతున్నారు. కేంద్రానికి వెళ్లి రేట్లు ఎక్కువ యిప్పిస్తామని అంటున్నారు. పోయిన సంవత్సరం యిచ్చిన విధంగా రు. 2700 ఈ సంవత్సరం యివ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా వుందా?

మ.1.50

రైతుల సమస్యలు వచ్చినపుడల్లా ఏదో ఒక నెపంతో తప్పించుకుని పోవడం కరెక్టు కాదు. ఈ రోజు స్పష్టంగా ఏదయితే మేము రెండు, మూడు విషయాలు చెప్పామో .....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

వాటికి స్పష్టంగా సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. అదే విధంగా అధ్యక్షా, ఈ రోజు పసుపు, చెరుకు, మిర్చి వీటికి గిట్టుబాటు ధరలు లేక రైతులు తమ పంటలను రోడ్ల మీద వేసి తగలబెట్టుకుంటున్నారు. ఆ విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ మీరు చేయవలసిన అవసరం ఉంది. గిట్టుబాటు ధరలు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం గిట్టుబాటు ధరలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందా? మాటలు చెప్పడం కాదు, చర్యలు ఏమి తీసుకుంటున్నారో నిర్దిష్టంగా చెప్పవలసిందిగా మిమ్మల్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఎప్పుడైనా గౌరవ ప్రతిపక్షనాయకులు లేస్తే, మేము ఆశించిదేమిటంటే, అందరూ మాట్లాడిన తరువాత ఏవైనా కొత్తవి అడుగుతారామే, ప్రభుత్వాన్ని కార్నర్ చేస్తారేమో అనుకుంటాము. కాని కొత్తవి ఏవీ అడగకుండా వెనుకటికి చెప్పినవే మళ్లీ రిపీట్ చేశారు. రీప్లే తప్ప ఇంకొకటి లేదు. అధ్యక్షా, నేను ఒకటే మనవి చేసేది ఈ రోజు పత్తి రైతుల గురించి అడుగుతున్నారు. సార్, వాస్తవాలు మాట్లాడుకుందాము. సి.సి.ఐ. ఈ సారి 6.13 లక్షల మెట్రిక్ టన్నులను ప్రొక్యూర్ చేయడం జరిగింది. మీరు మహారాష్ట్రతో పోల్చి చెపుతున్నారు. ఎస్....అది మహారాష్ట్ర ఎలక్షన్ ప్రామిస్. It is not our election promise. Why you are mentioning about Maharashtra? Why you are not taking the name of Karnataka, why not other States? ఈ రోజున ఎం.ఎస్.పి. మేయిన్‌టేయిన్ చేయడంలో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల గురించి ఎందుకు చెప్పడం లేదు. ఆ రాష్ట్రాల్లో ఇక్కడ కంటే ఎక్కువగా లేదు. నేను ఒకటే చెపుతున్నాను, ఇటీవలనే మేము ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లి, అక్కడి రైతులతో నేరుగా మాట్లాడాము. ఆ రోజున మా ఎం.ఎల్.ఏ.లు అందరూ ఉన్నారు. They are so happy.........

డా.ఎన్. జనార్ధనరెడ్డి : ఏ రైతులు సంతోషంగా ఉన్నారో చెప్పండి......

(కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుండి అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు ప్రత్యేకమైన చొరవ తీసుకోవడం వల్ల ఎప్పుడూ లేని విధంగా సి.సి.ఐ. కొన్నారని రైతులు చెప్పారు. మీరు ఏదో పొలిటికల్ మైలేజ్ తీసుకోవాలని ప్రయత్నం చేస్తే మాత్రం నేను చేయగల్గింది ఏమీ లేదు. ...........

(తెలుగుదేశం నుండి అంతరాయం )

ఛైర్మన్ : మినిస్టర్‌గారిని చెప్పనీయండి.

డా.ఎన్.జనార్ధన రెడ్డి : సార్, రోశయ్యగారిని చెప్పమనండి ఏ రైతు సంతోషంగా ఉన్నాడో. అందుకే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారా?

శ్రీ కె. రోశయ్య : జనార్ధనరెడ్డిగారూ, చంద్రబాబు నిన్న నాకు ఒక సలహా చెప్పాడు కొంచెం కోపం తగ్గించుకోండి అని. నేను అట్లాగే ఉందామనుకుంటున్నాను వారి సలహా ప్రకారం. కాబట్టి నువ్వు కూడా కేకలు వేయడం తగ్గించుకో.

అధ్యక్షా, ఈ సమస్య ప్రాధాన్యత దృష్ట్యా, మంత్రిగారు వివరంగానే సమాధానం చెప్పారు. అయితే ఎన్నిసార్లు మాట్లాడినా మీకు తృప్తికరమైన సమాధానం రావాలంటే, ఒక్కటే మార్గం మీరు రాసిస్తే అతను చదవాలి. అంతకంటే మార్గం లేదు. మీరు ఎప్పుడైనా ఆ పని చేశారా? గవర్నమెంట్ తీసుకోవలసిన సకల చర్యలు తీసుకుంటున్నది. కేంద్రప్రభుత్వంతో కూడా మాట్లాడి , రైతులను ఆదుకొనేందుకు మేము ప్రయత్నం చేస్తున్నాము అనే మాట మేము చెప్పితే, దయచేసి మీరు అంగీకరించాలి. అయితే అందుకు అంగీకరించకపోతే, మీ పద్ధతిలో మీరు వెళ్లవచ్చు. అయితే మంత్రిగారి సమాధానం వినే ఓపిక లేకపోయినట్లయితే

కష్టం.  మీరందరు మాట్లాడిన తరువాత, ఫస్ట్ రౌండ్ అయిపోయింది, సెకండ్ రౌండ్ అయిపోయింది, థర్డ్ రౌండ్ అయిపోయింది, ఫోర్త్ రౌండు కూడా అయిపోయిన తరువాత, ఇంకా మినిస్టర్‌గారిని చెప్పమనడం న్యాయం కాదు.  కొంచెం కేకలు తగ్గించుకుని వినండి.  వినే ఓపిక లేకపోతే, మీ కోర్సు ఏమిటో మీరు తీసుకోండి.

ఛైర్మన్ : ఎస్....మినిస్టర్‌గారూ చెప్పండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా,  2001-02 సంవత్సరంలో ఎవరి ప్రభుత్వం ఉందో అర్థం చేసుకోవాలి.  ఆ రోజున సిసిఐ కేవలం 1650 రూ.లకు కొన్నారు.  అది ఎక్కువునా, తక్కువునా?  అందువల్ల మేము ఈ రోజున ఎం.ఎస్.పి. మేయిన్‌టేయిన్ చేస్తున్నామా లేదా అనేది గుర్తుపెట్టుకోవాలి.  కాటన్‌కు రూ. 1500 నుండి 2100 రూ.ల వరకు ఇస్తున్నారు. దానిని మేయిన్‌టేయిన్ చేయడం జరుగుతుంది.  కాని ఒక్కటి మాత్రం వాస్తవం. ఈ వాస్తవాన్ని కూడా జీర్ణించుకోలేకుండా పోతున్నారు.  18 లక్షలు ఉంటే 16 లక్షలను రైతులు అమ్మారు.  ఇంకా రెండు లక్షలు మాత్రమే ఉంది. దానిని కూడా కొనుగోలు చేయించడానికి గౌ.ముఖ్యమంత్రిగారు మాట్లాడారు.  వారు సహకరిస్తేనే మేము ఏమైనా చేయగల్గుతాము. మిర్చి పంటను కాల్చేస్తున్నారని అన్నారు. ఆనాడు పొగాకు రైతులు తమ పంటను కాలుస్తుంటే, పోలీసులతో రైతుల మీద కాల్పులు జరిపి, రైతుల్ని చంపారే, మీరు ఈ రోజు మాట్లాడుతున్నారు.  ఎవరికి చెపుతున్నారు మీరు?  We have seized of the matter. ఈ ఇష్యూ యొక్క సీరియస్‌నెస్ మాకూ తెలుసు.  మాకు తెలియంది కాదు.  మీరు ఎలక్షన్స్ కోసం 2700 రూ.లు అని ప్రకటించారు.  కాని ఎంతకి కొన్నారు అని అడుగుతున్నాను.  డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ప్రొక్యూర్ చేశాము. కాని మీరు ప్రొక్యూర్ చేసింది ఎంత?  గతంలో కూడా తప్పు జరిగింది.  రూ.2700 అన్నారు.  కాటన్‌లో అనేక రకాలు ఉన్నాయి. ఫస్ట్ వైరేటీ, మీడియం వైరిటీ ...ఇలా చాలా రకాలున్నాయి.  ఈరోజు ఏదో మసిపూసి మారేడుకాయ చేసినట్లుగా రైతులను మభ్యపెట్టడం మంచిది కాదు.  మేము అన్నీ అధ్యయనం చేసున్నాము.  ఇందాకే గౌ.సభ్యులు అనేక సలహాలిచ్చారు.  వివిధ రకాల పంటకు ఒక్కొక్క రేటు ఇవ్వవలసిన అవసరం ఉంది.  రైతులు కూడా అడుగుతున్నారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని  రైతులకు అనుగుణంగా ఈ ప్రభుత్వం నడుచుకుంటుందనే విషయాన్ని మీ ద్వారా .సభకు తెలియచేస్తున్నాను.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : సార్, సిసిఐ ఆరు లక్షలు కొనుగోలు చేసిందన్నారు.  అది సత్యదూరము.  రైతులంతా సంతోషంగా ఉన్నారని చెపుతున్నారు.  అటువంటప్పుడు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో చెప్పాలి.  ఇప్పుడే ఏ మార్కెట్‌కు అయినా వెళ్లి చూద్దాము.  మిర్చి ఎందుకు తగలపెడుతున్నారో తెలుసుకుందాము.  మేమేదో రైతుల మీద కాల్పులు జరిపామని మంత్రిగారన్నారు.  రైతులను తీసుకొనిపోయి, సంకెళ్లు వేసి, జైళ్లకు మీరు పంపారు. ........

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

మీరు ఇప్పుడు రైతులకు గరిష్ట స్థాయి ధరలు ఇప్పించకపోతే, రైతులు అధోగతి పాలవుతారు.  మిమ్మల్ని బజారులో తరిమి తరిమి పంపుతారు.  ఆ పరిస్థితిని రానీయవద్దని  మీకు సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారి సమాధానం అయితే సంతృప్తికరంగా లేదు అనడానికి వీల్లేదు. ......

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఫస్ట్ రౌండ్ అయింది. క్లారిఫికేషన్స్ పూర్తయ్యాయి. క్లారిఫికేషన్ తరువాత ప్రొటెస్టు రౌండ్ అయింది. నాల్గవ రౌండ్ కూడా ఏదో అయింది. ఇక అయిదవ రౌండ్‌ను ఏమంటారో చెప్పి , ఆ తరువాత కార్యక్రమాన్ని కొనసాగించండి.

ఛైర్మన్ : నర్సింహయ్యగారూ ఒక నిమిషంలో ముగించండి..

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మంత్రిగారు చర్యలు తీసుకొంటున్నాము అన్నారు. నేను కోరేది ఏమిటంటే, కాటన్ పంటను, మిర్చి పంటను రక్షించడానికి, ఇతర ధాన్యాలను రక్షించడానికి చర్యలు తీసుకొంటామంటున్నారు. ఇప్పటి వరకు వచ్చిన పంటను రక్షించడానికి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? మళ్లీ మనం మంగళవారం అసెంబ్లీకి వస్తాము. అప్పటివరకు ఆల్ పార్టీస్ ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగ్ పెట్టి ఏమి చర్యలు తీసుకోబోతున్నారో మీరు చెప్పండి. అది ఒకటి.
మ.2.00

రెండవది, పెద్దలు ముఖ్యమంత్రి గారికి మనవి చేసేది, మీరిచ్చిన జి.సి.సి. రూ.3 కోట్లు ఇప్పటికీ గ్రామాలకు చేరలేదు. అందువల్ల మళ్లీ గొడవ చేసి, అరెస్టు అయ్యారు. ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకుని గ్రామాలకు రూ.3 కోట్లు ఖరీదు కోసం జి.సి.సి. డబ్బుల కోసం ధర్నాలు అరెస్టులు అవుతున్నాయి. జి.సి.సి. నిర్ణయించిన రూ.10 కేజి కూడా కొనడం లేదు. అందువల్ల తగు చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతూ, ఎప్పటి లోగా తీసుకుంటారో చెప్పాలని కోరుతున్నాను. మంగళ వారం చెబుతారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : గౌరవ సభకు తెలియజేసేది, the Government is very serious and sincere. దానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాము. జి.సి.సి. గురించి అడిగేరు. రూ.3 కోట్లు చేరలేదంటున్నారు. We will check it up and see that the money reaches to them. ప్రొక్యూర్‌మెంటు జరిగే విధంగా చూస్తాము. మిగిలినవి ఎప్పుడు చేస్తారని అడిగేరు. ఎంఎస్‌పి మెయిన్‌టెయిన్ చేయడానికి అక్కడకు పోనవసరం లేదు . We are taking steps.

రెండవది, కాటన్ క్వాలిటీలో కాంప్రమైజ్ కావాలి. కండిషన్సు తగ్గించాలి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకోవాలి. మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ స్కీము ఏదైతే ఉందో నాఫెడ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఒప్పించి, వారితో మాట్లాడి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఈ మార్క్‌ఫెడ్‌ను మార్కెట్‌కు తీసుకురావడం జరుగుతుంది.

( ఈ దశలో తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సర్వశ్రీ ఇ. దయాకర రావు, దేవినేని ఉమామహేశ్వర రావు, జి. సాయన్న, కరణం బలరామ కృష్ణమూర్తి, కొత్తపల్లి సుబ్బారాయుడు తదితర గౌరవ సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్లి తమకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతూ నినాదాలు చేశారు.)

CHAIRMAN: Now, statement by the Minister for Revenue.

## వివరణ

## గ్రామసేవికల వేతన పెంపుదలపై రెవిన్యూ మంత్రిగారి వివరణ

SRI DHARMANA PRASADA RAO: Sir, this Government is deeply sympathetic to the problems of the Village Servants. Therefore, as a measure of immediate relief, **I hereby announce an enhancement of Rs.300/- per month in their emoluments.** Thus raising their total emoluments from

Rs.1200/- to Rs.1500/- per month. This will entail an additional expenditure of **Rs.18.00 crores per annum.** This will be given effect to from 01.04.2005.

The Government has already constituted **a Group of Ministers** to recommend measures to revitalize the revenue machinery up to the Mandal Level to make revenue administration more **people friendly.** The Group of Ministers will also go deeply into the other problems faced by the Village Servants and necessary steps will be taken to protect their interests.

CHAIRMAN: The House is adjourned to meet at 8.30 a.m., on Wednesday, the 9th March, 2005.

**{Then the House adjourned at 2.03 p.m., to meet again at 8.30 a.m., on Wednesday, the 9th March, 2005.}**